


జనవరి-8
రూ.5/-
బాంబినో
వెర్మిసెల్లిని
తీపైనా ఖారా అయినా
రుచే రుచి!
VERMICELLINI


new you PANTIES
KIDSWEAR
BRIEFS
CASUALS
VESTS
Imageads M 1944 Tel


ఆధునికమైన
గాస్కెట్ విడుదల పద్ధతి ద్వారా
మెజెస్టిక్
భారత దేశపు
100% సురక్షిత
ప్రెషర్ కుక్కర్
అది మీ వంటచెఱుకును, డబ్బును మరియు సమయాన్ని ఆదా చేస్తుంది. ఆహారముయొక్క విటమిన్లు, రుచి మరియు సువాసనలనుకూడా ఉండేలా చేస్తుంది.
చుట్టు ఉంచిన వైర్‌స్టాండ్ మరియు సపరేటర్లతో అల్యూమినియం మరియు స్టేన్‌లెస్‌స్టీల్ కుక్కర్ మూడు లీటర్లనుండి 12.5 లీటర్లు గల ఎనిమిది సైజులలో లభిస్తుంది.
MAJESTIC
PRESSURE COOKER
G.R. System
మా ఇతర పేరెన్నికగల ఈలవేసే వంటింటి పరికరాలు
IS 1660
IS 19000
MAJESTIC
MAJESTIC
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
మహావీర్ ఎంటర్‌ప్రైజెస్, కాంచనజంగ కాంప్లెక్స్
కింగ్ కోఠీ రోడ్, హైద్రాబాద్ - 1
PH : 221198, 34861

స్థాపకుడు వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్-
లీలావతి రాఘవయ్య

86 జనవరి.

సంపుటి -22

సంచిక 12

పాపంచెయ్ పుణ్యమొస్తుంది
—వసుంధర

అంతా! ఖుదావరసు.

కథలు :

సీరియల్స్ :

ఫీచర్స్ :


ముఖచిత్రం : జయసుధ

స్వాతి: పి. బి. నెం 1824 హైదరాబాదు-20 ఫోన్: 61180

డిశంబరు 85 జ్యోతి సంచిక చదివిన తరువాత నాకీ ఉత్తరం వ్రాయాలని పించింది. మిగతా మాసపత్రికలన్నిటి లోకి మీరే మిన్న అని నిరూపిస్తున్నారు. ప్లీజ్ కీప్ ఇట్ అప్. యండమూరి వారి "రాక్షసుడు" శాయిగారి 'హ్యూమరాలజీ' మన జ్యోతి మాసపత్రికలో మకుటాయమానమైన శీర్షికలు.

బి. రామకోటేశ్వరరావు
గుంటూరు.

ఆంధ్రదేశంలో ముళ్ళపూడి, ఆదివిష్ణు, యర్రంశెట్టి శాయి తప్ప హాస్య రచయిత (త్రు) లే లేరనుకున్నాను. కాని ఈ నెల నవలానుబంధం "శంకర్రావు



పెళ్ళి" చదివిన తర్వాత నా అభిప్రాయం తప్పని తెలిసింది. నవల ఆద్యంతమూ చక్కని హాస్యంతో నవ్వించారు రచయిత్రి పొత్తూరి విజయలక్ష్మిగారు.

కె. కిరణ్ కుమార్
హైద్రాబాద్-37

కార్టూన్సు చాలాబాగున్నాయి. పొత్తూరి విజయలక్ష్మిగారి "శంకర్రావు పెళ్ళి" చాలబావుంది ఈ నెల ముఖచిత్రం అయిన రాధ చాలబావుంది.

లంక వాసుదేవరావు
బొబ్బిలి.

విజయశాంతి ముఖచిత్రంతో వెలువడ్డ డిశంబరు నెల జ్యోతి చాలాబావుంది. తల్లి కోసం వేలునే త్యాగంచేసి ప్రాణాలు సైతం అర్పించటానికి సిద్ధపడుతున్న అతడు ఏమౌతాడోనన్న భయం మమ్మల్ని ఆవరించింది. మన్నెం శారదగారి నెవర్‌మీట్ ఏ స్ట్రేంజర్ సుపర్బ్‌గా సాగుతోంది. ఈ నెల నవలానుబంధం శంకర్రావు పెళ్ళి మమ్మల్ని కడుపుబ్బ నవ్వించింది.

యస్. బడేజాని, పిడుగురాళ్ళ.

నవంబర్ సంచికతో బాటు మీరు అందించిన "మినీ కథానూల చాలా బావుంది. అయితే ఇందులోని "అనుమానం ఆలోచనలు" అన్న బుస్సాబాల శంకర్‌గారి కథ అక్టోబర్ 78 'స్వాతి' మాసపత్రికలో ప్రచురింపబడిన వేదగిరి రాంబాబు గారి 'వయసు' అనే కథకు మక్కీకి మక్కీ కాపీ అని తెల్పడానికి విచారిస్తున్నాను.

మీ పరిశీలన నిమిత్తం 'వయసు' కథ కాపీని దీనితో పంపుతున్నాను. 'జ్యోతి' లో ఇకముందు ఇటువంటి కాపీ కథలు రాకుండా వుండడానికి (సంపాదకులు అనేక కథలలో కాపీ కథలేవో, ఒరిజినల్ కథలేవో తెలుసుకోవడంకష్టం కనుక, కాపీ కథలు పంపకపోవడం రచయిత (త్రు) ల కనీస బాధ్యత) తగు చర్య తీసుకుంటారని ఆశిస్తాను.

ధన్యవాదములతో,
రమ, ఘనపూర్

"జ్యోతి నవంబరు సంచికలో ప్రచురింపబడిని శ్రీమధు విజయశ్రీ, రామనారాయణ్, విశాఖపట్నం గారి లేఖను చూడటం తటస్థించింది.

తెలుగుదేశంలో వందల్లో రచయితలు

రచయిత్రులు వున్నారు. వేలల్లో కథలూ వస్తున్నాయి. వస్తున్న ఇన్ని వేలకథల్లో నేను ఆంధ్రప్రభలో ఈమధ్యన వ్రాసిన కథ ఎప్పుడో 1970 డిశంబరులో జ్యోతిలో ప్రచురింపబడిన మిత్రులు శ్రీ శాయి రాంబాబు గార్ల కథను పోలి వున్నదనటం హాస్యాస్పదంగా వున్నది. నాకయితే ఆ కథను చదివిన గుర్తు కూడాలేదు. ఇప్పుడు చదువుదామన్నా ఆ కాపీని ఎలా సంపాదించాలో అర్థం కావడంలేదు.

నేను ఇంతవరకూ రెండువందలకు పైగా కథలు వ్రాశాను. ప్రచురించిన కథావస్తువునే, తెలిసే, తీసుకొని శ్రమ పడవలసిన అవసరం నాకులేదు.

ఇంతమంది రచయితల్లో ఇన్ని కథల్లో అక్కడక్కడా అప్పుడప్పుడూ కథావస్తువులు యాదృచ్ఛికంగా కలిసే అవకాశం వున్నది. అటువంటప్పుడు క్రెడిట్లకు డెబిట్లకు తావులేదనిపిస్తోంది.

ప్రతి ప్రేమకథకు ఓ హీరో... హీరోయిన్.... విలన్ వుంటారు. ఈ ముగ్గురూ వున్న ప్రతికథా అలాంటి మరో కథకు కాపీయే అన్నట్లున్నది పాఠకుని ఉత్తరం. అదే నిజమయితే. ఈ తెలుగు భాషలో ఏ రచయితా ఇక కథలు వ్రాసే అవసరంలేదు.

పత్రికా సంపాదకులు పాఠకుల లేఖను ప్రచురించే ముందు నా అభిప్రాయాన్ని కూడా తెప్పించి రెండూ ఒకే సారి ప్రచురించి వున్నట్లయితే నేను ఎంతో సంతోషించి వుండేవాడిని.

పి. యస్. నారాయణ

హైద్రాబాద్

జ్యోతి దీపావళి సంచిక ముఖచిత్రం నుండీ ఆఖరు పేజీ వరకూ శోభాయమానంగా ఉంది. కథలన్నీ చాలా బాగున్నాయి.

శాయిగారి సలహాలు, అరణ్య ఘోష్ ఉత్తరాలు అద్భుతంగా ఉన్నాయి. నవలా చక్రవర్తి యండమూరి కవిత్వం కూడా బాగానే రాశారు.

సి. హెచ్. నళిని

మద్రాసు

దీపావళి సంచిక చాలా బావుంది. కార్టూన్లు ఎక్కువ వేయలేదు. పద్మరాజు గారి అముద్రిత కథ "సుబ్బి" శ్రీ గుటాల కృష్ణమూర్తి గారితో ఇంటర్వ్యూ ప్రత్యేక సంచిక హైలైట్స్.

సంక్రాంతికి కూడా జ్యోతి ప్రత్యేక సంచిక ప్రచురించమని కోరుతున్నాం.

చక్కలం అమృత

సియాన్

బొంబాయి

డిశంబర్ సంచికలో గమనంకథలో రచయిత ఒకేవీర్యం వల్ల పుట్టినవాళ్ళు తమకు తెలియకుండా ప్రేమించుకుని పెళ్ళిళ్ళు చేసుకుంటే మన సాంఘిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతుందని విచార పడ్డారు. 20. 11. 85 తేది ఆంధ్రప్రభ వారపత్రికలో సమస్యాతోరణం శీర్షికలో ఒక ఇంజనీరుగారు తన చెల్లెలితో కామ సల్లాపాలు సాగించినట్లు రాసుకున్నారు. తెలిసిఉండి కామకలాపాలు జరుపుకునే స్థితికి మనం అప్పుడే ఎదిగిపోయాం. ఇక తెలియక చేస్తే వచ్చే ప్రమాదం ఏమీలేదు.

కె. రామారావ్, హైదరాబాద్.

జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక ప్రత్యేక సంచికలలోనే ప్రత్యేకంగా ఉంది. పాలగుమ్మి పద్మరాజు గారి "సుబ్బి" ఈ సంవత్సరం మాకందిన మహత్తరకానుక మీకు మా కృతజ్ఞతలు.

వి. వి. రావు
తెనాలి

డిశంబర్ సంచిక అద్భుతంగా ఉంది. యండమూరి మరో మెట్టు పైకి ఎక్కుతున్నారు. హ్యూమరాలజీ జ్యోతి పాఠకులకు నెలకోసారి శాయిగారు ఇస్తున్న టానిక్.

చందు శారద
బళ్ళారి



Parrot Coconut Oil

Available in 100/200/500/1000 Gms.

నాణ్యత, స్వచ్ఛత కలగలపుల, ప్యారట్ కోకోనట్ ఆయిల్ మీరు నమ్మినది– మీరు కోరేది– మీరు మెచ్చినది. అసలైన అందానికి అనువైన ఆభరణం. చిన్నారి, పొన్నారి చిట్టి చిలుక అదే ప్యారట్ మార్కు కొబ్బరి నూనె. మీ శిరోజాలను. మరింత అందంగా సింగారించుతుంది. చక్కని, కమ్మని సువాసన మేళవింపు. అదే ప్యారట్ మార్కు కొబ్బరి నూనె కొనండి– మీ కేశ సంపదను మరింతగా ఆదరించండి. మీకు అనువైన ప్యాక్‌లలో అన్ని షాపులలో దొరుకుతుంది. అడగండి– ప్యారట్ కోకోనట్ ఆయిల్ కావాలని.


Parvatam

PROMOTERS:-

M/s. PARVATAM TRADING COMPANY PRIVATE LIMITED.

1-8-103, PARVATAM MANSION
CHIKKADPALLY - 500 020
Phone : 61643





చిరునామా:-

ఆధారాలు

అడ్డం:

1. నరం లేనిది; అయినా తాటి పట్టెకాదు. **8.** గ్రాంధికకాంత కాదు; పల్లెపట్టు ఆడది. 6. శునకాన్ని కూర్చుండబెట్టిన గద్దె. 7. పుట్టిల్లేగాని తండ్రిది. 8. ధుమ ధుమలాడే పొగవన్నెకన్ను. 11. అసలు సిసలు కావ్యాలు కావు; చిన్న చిన్న నాణెములతో చేసేవి కాటోలు. 12. ఙామంలో చేసేకర్మ. **18.**


ఘోరహత్య పాలైన ఒకప్పటి కాంగ్రెస్ ప్రధాని.

నిలువు:

1. నాట్యకలా పిపాసలో కనబడుతుంది నర్తనమయూరి. 2. ప్రసిద్ధ రంగస్థల నటుడు బందాకు పెట్టిన పేరు. 3. పల్లెటూరి మృగరాజు. 4. విదేశాలలో విశాల రాజ్యాలు ప్రారంభించినదొరలు. 5. యధాతథంగా యదార్థమైనది. 9. గజ్జెలు గుర్రం లేక అందెలు స్వాములారు. 10. ఆంధ్రకవితామహుని ముందు సదరు భోగపు పడుచు. 11. ఇది పడితే సొగసు వస్తుంది.

ఆరుద్ర గళ్ళనుడికట్టు 19 విజేతలు

1. ఏ. రమణి, మద్రాసు. 2. డి వి.జె. లక్ష్మినారాయణ టి.పి.గూడెం. 3. టి.వి.శివప్రసాద్. గుంటూరు. 4. కె.రాఘవరాణి, మోపర్రు. 5. సి.పతంజలిశర్మ. బొంబాయి. 6. బి. రామకోటేశ్వరరావు, గుంటూరు. 7. కె. సాంబశివరావు, అత్తలూరు. 8. కె.ఏ, సింగరాచార్యులు, హైదరాబాద్. 9. బి. ఎల్.యశోదర: విజయవాడ. 10. ఏ. ఎన్. ఎన్. ప్రసాద్, విజయవాడ. 11. నేమాని ప్రసాద్, బొంబాయి. 12. ఎమ్. సరోజనారాయన్, కోలార్ గోల్డ్‌ఫీల్డ్స్.



నిబంధనలు

1. ప్రతినెలా పూరించిన గళ్ళనుడికట్టు మా కార్యాలయానికి 20వ తేదీకి చేరాలి.
2. సంచికలో గడినే వాడాలి. విడికాయితాలపై గళ్ళుగీసి నింపరాదు.
3. గళ్ళనుడిపై మీ చిరునామా రాయడం మరవకండి.
4. నుడికట్టు పంపే కవరుపై "ఆరుద్ర గళ్ళ నుడి కట్టు" అని విడిగా రాయాలి.



రజతోత్సవ నాయకుడు

నవంబరు 17, ఆదివారం, ఉదయం పదిగంటలు.... హైదరాబాద్‌లో చిక్కడపల్లి.... శ్రీత్యాగరాయగానసభలో సాహిత్య రంగానికి చెందిన వారు, నాటకరంగానికి చెందిన వారు, సాంస్కృతిక రంగానికి చెందినవారు...

అంతా హడావుడి

ఆరోజు అక్కడ తెలుగు కథకి సన్మానం జరిగింది.

తెలుగు నాటకానికి సన్మానం జరిగింది.

తెలుగు నవలకి, తెలుగు హాస్యానికి సన్మానం జరిగింది.

—మంచి తెలుగు కథలు, మంచి తెలుగు నవలలు, మంచి తెలుగు నాటకాలు వ్రాసి తనదైన ముద్ర ప్రతిరచనలోను చూపించిన మంచిరచయిత శ్రీ ఆదివిష్ణుకి సన్మానం జరిగింది.

ఆడిటోరియంనిండా ఆదివిష్ణు మిత్రకోటి, శిష్యకోటి, అభిమానకోటి....

దీవెన, తెరలాంటి కథలు, నగటుమనిషి, రాజసే నీ పేరు రాజకీయమా, లాంటి నవలలు, సిద్ధార్థ, మంచుతెర లాంటి నాటకనాటికలు ఆదివిష్ణు ఒక్కడే వ్రాయగలడు.

రచయితగా ఆదివిష్ణుకి ఇది రజతోత్సవవత్సరం.

సన్మానం అద్భుతంగా జరిగింది. అక్కినేని, ఆర్. ప్రభాకరరావు, సి.నా.రె., ఆనందారామం. జీడిగుంట, యర్రంశెట్టి సాయి, డి. ప్రభాకర్. గోపి శ్రీనివాసరావు, శ్రీధర్, పద్మ-, అతిరథ మహారథులు చాలామంది ఆదివిష్ణు గురించి మాట్లాడారు.

రజతోత్సవ పెళ్ళికొడుకు ఆదివిష్ణుకి జేజేలు!!

అర్ధరాత్రి స్వాతంత్ర్యం

చీకటి రాజకీయాలు

ఆ చీకట్లో

రాబందుల రెక్కల చప్పుడు

చీకటి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై

యర్రంశెట్టి శాయి

ఫోకస్

ప్రక్కపేజీ నుండి ప్రారంభం.



రాబందుల రెక్కల చప్పుడ

యర్రంశెట్టి సాయి

నాంది

అది 1911వ సంవత్సరం.

గుంటూరు సబ్ జడ్జ్‌గా కుంభకోణం నుంచి ఓ తమిళఅయ్యర్ రావటం జరిగింది. ఆయన కార్యాలయంలో ఓ అటెండర్ పోస్ట్ ఖాళీ అయింది. ఆ పోస్ట్‌కోసం గుంటూరుకి చెందిన చాలామంది నిరుద్యోగులు దరఖాస్తు పెట్టుకున్నారు. కానీ ఆ జడ్జిగారు అవన్నీ అవతల పారేసి కుంభకోణం నుంచి ఓ తమిళుడిని తీసుకొచ్చి ఉద్యోగమిచ్చాడు. ఆనాటి ప్రముఖ న్యాయవాది న్యాయపతి నారాయణరావ్ ఆ దారుణాన్ని సహించ లేక పోయాడు. ఆయనే స్వయంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం ప్రారంభించాడు. ప్రజల్లో ప్రత్యేక



ఆంధ్రరాష్ట్రం బీజాలు నాటిన ఉద్యమాల్లో ఇదే అతి ముఖ్యమైనది.

ఆతరువాత 1917లో ఆంధ్రరాష్ట్ర నినాదం కలకత్తా కాంగ్రెస్ సమావేశంలో పట్టాభి లేవదీశారు. అందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అసిడెంట్ "ఆంధ్రులకు అంత ప్రాముఖ్యత ఏముంది" అంటూ చిరాకుపడ్డారు. వెంటనే పట్టాభి కోపంగా తన జేబులోనుంచి ఓ రూపాయి నాణెంతీసి టేబుల్ మీదకు విసిరేశారు.

"ఓ సారి ఈ నాణెం చూడండి! దీనిమీద ఇంగ్లీష్, బెంగాలీ, ఉర్దూ భాషలతో పాటు తెలుగులో కూడారాశారు. ఇంగ్లీష్ వాళ్ళే తెలుగుకి అంత ప్రాముఖ్యత ఇస్తుంటే మీ కింకా తెలుగు వారి ప్రాధాన్యత అర్థం కావటం లేదా?" అని ప్రశ్నించారాయన.

రాజకీయంగా ఆంధ్రరాష్ట్రానికి జాతీయస్థాయిలో అంకురార్పణ జరిగిన సంఘటన ఇది. ఆ తరువాత ఎవరూ ఆంధ్రరాష్ట్ర వాదాన్ని ఎదుర్కోటానికి ధైర్యం చేయలేదు.

ప్రస్తావన అది 1945వ సంవత్సరం.

భారతదేశ స్వాతంత్ర్యానికి అంకురార్పణ జరిగిన సమయం. ఆ సమయంలోనే ఆంధ్రదేశంలో అతి ముఖ్యమయిన జననాలు నాలుగు జరిగాయ్.

సిమ్లాలో లార్డ్ వావెల్ ఏర్పాటుచేసిన కాన్ఫరెన్స్‌కి కాంగ్రెస్ తరపున ప్రతినిధిగా వచ్చాడు ప్రకాశరావ్. షుమారు నెలరోజులపాటు సమావేశాలు జరిగాయి.

లార్డ్ వావెల్ చేసిన ప్రతిపాదనలు కాంగ్రెస్‌పార్టీ ఆమోదించింది. అయితే ముస్లిమ్‌లీగ్ మొండితనంవల్ల లార్డ్ వావెల్ చేయగలిగిందేమీ లేకపోయింది.

ఆ కాన్ఫరెన్స్ విఫలమయిందని అధికార పూర్వకంగా ఇంకా ప్రకటన వెలువడలేదు, అప్పుడు వచ్చింది టెలిగ్రామ్ ప్రకాశరావ్‌కి.

"మగపిల్లాడు పుట్టాడు- తల్లికి సీరియస్‌గా ఉంది- వెంటనే బయల్దేరాలి- మోహనరావ్."

ప్రకాశరావ్ వెంటనే బయలుదేరాడు.

రెండోరోజు సాయంత్రానికి గానీ బందరు చేరుకోవటం సాధ్యం కాలేదు. మాసి, నలిగిపోయిన ఖద్దరుబట్టలతో, ఆకుచెప్పులు వేసుకుని భుజానికి సంచితో బస్‌స్టాండ్‌నుంచి ఇంటివేపు నడుస్తున్నాడతను. అప్పటికే చీకటి పడుతోంది.

ఇల్లు అంతదూరంఉండగానే ఏడుపులు వినిపించాయ్ అతనికి. పొగమంచులో

దీపం వెలుగు గుడ్డిగా కనబడుతోంది.

ప్రకాశరావ్‌కి అర్థమైపోయింది.

కామేశ్వరి చనిపోయి ఉంటుంది. అంతవరకూ వడివడిగా నడిచినవాడల్లా నెమ్మదిగా నడవటం ప్రారంభించాడు. అంతవరకూ రాజకీయాలు ఆలోచిస్తున్న వాడల్లా మనసులోని ఆలోచనలన్నీ కామేశ్వరిమీదకు మళ్ళినయ్.

నుదుట రూపాయి నాణెమంత కుంకుమబొట్టుతో, చిరునవ్వుతో- తనకోసం గడపదగ్గరే పడిగాపులుకాచే ఆమె రూపం కళ్ళముందు మెదిలింది.

ఇంటిముందు చుట్టుపక్కలవాళ్ళు కొంతమంది నిలబడి ఉన్నారు.

అందరూ ప్రకాశరావ్‌ని చూడగానే పక్కకు తొలిగి దారి ఇచ్చారు.

"అదృష్టవంతుడు! ఆఖరిచూపుకి అందుకున్నాడు!" అటుందొకావిడ,

బాగా కిందకు వంగి పాకలోకి నడిచాడతను. కామేశ్వరి గదిమధ్యలో చాప మీద పడుకుని ఉంది. మొఖంలో అదే నైర్మల్యం! అదే ప్రశాంతత! నిద్రపోతు న్నట్లుంది. ఎన్నోసార్లు ఇదేభంగిమలో ఆమె నిద్రపోతున్నప్పుడు ఆ అందమయిన విశాలమయిన కనురెప్పలమీద తను ముద్దుపెట్టుకున్నాడు.

ఆమెచుట్టూ కూర్చున్న కొంతమంది స్త్రీలు లేచి నిలబడ్డారు. కొద్దిక్షణాలు కామేశ్వరి కాళ్ళదగ్గరే నిలబడి ఆమెవంకే చూస్తూండిపోయాడతను. మనసంతా ఖాళీ అయిపోయినట్లూ, మొద్దుబారినట్లూ అనిపిస్తోంది. ఆమెతలదగ్గర ఉంచినప్రమిద లోని దీపం నిశ్చలంగా వెలుగుతోంది.

పదిహేడేళ్ళ సహవాసం! పేరుకే పదిహేడేళ్ళ సహవాసం అది! ఆ పది హేడేళ్ళల్లో ఎంతకాలం తామిద్దరూ కలసి ఉన్నారు? ఎన్నిరోజులు పూర్తి అర్థంతో సంసారం చేశారు? ఎన్నివేల ఏకాంత క్షణాలు అనుభవించారు?

విజ్ఞప్తి

ఆంధ్రదేశానికి సంబంధించిన యథార్థసంఘటనలను కథాసౌలభ్యం కోసం ఉపయోగించుకోవటం జరిగింది. అంత మాత్రాన ఈ కథ, కథలోని పాత్రలూ, సంఘటనలూ, ఎవరినీ వేటినీ అనుకరించిగానీ, ఉద్దేశించిగానీ రాయలేదనీ అన్నీ కల్పి తాలేననీ మనవి చేస్తున్నాను. ఒకవేళ ఇందులోని పాత్రలుగానీ సంఘటనలుగానీ ఎవరికయినా దగ్గరగా పోలి ఉన్నట్లయితే అది కేవలం కాకతాళీయమేనని భావించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

—రచయిత

అన్నీ బహుకొద్ది మాత్రమె.

భార్యాభర్తలుగా సిసలైన జీవితం గడిపింది వివాహమయిన మొదటి రెండు ంవత్సరాలే, ఆ తరువాత అంతా గందరగోళమే!

1930 లో బందరు నల్లజెండాల కేసులో మొదటిసారిగా తను అరెస్టయిన ుడు కామేశ్వరి ఎంత తల్లడిల్లిపోయింది? జైలుకి వచ్చిన తనతో కొద్దిసేపు మాట్లా ాకగానీ ఆమెమనసు కుదుటపడలేదు. తమతోపాటు జైల్లోఉన్న ముట్నూరి కృష్ణా ావు, తత్వానందస్వామిలాంటి ప్రముఖులను కూడా చూశాక ఆమెకు ధైర్యం చ్చింది- ఈ స్వాతంత్ర్యోద్యమం ప్రజాఉద్యమమని ఎంతోమంది మహనీయులు నతోపాటు ఉన్నారనీ! ఆ తరువాత ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు, 932లో శాసనోల్లంఘనకు జైలు-

గుడివాడలో విచారణ జరిపి 2 సంవత్సరాలు శిక్ష, 1100 రూ॥ జరిమానా ధించారు. జైలులో 'సి' క్లాస్ ఇవ్వటంతో అతి కఠినమయిన జీవితం రుచిచూడ ం జరిగింది. తన పరిస్థితి చూచిన రోజున కామేశ్వరి ఏడుస్తూ ఇంటికి వెళ్ళింది. ా రోజునుంచీ ఆమె ఒక్కపూటే భోజనం చేస్తోందని తన తమ్ముడు మోహన్రావ్ ెప్పాడు. తనెంత నచ్చజెప్పినా ఉపయోగం లేకపోయింది.

ఆ తరువాత పట్టాభిగారితో దేశమంతా తిరగటం- 1941 లో వ్యక్తి ుత్యాగ్రహం.

1942 క్విట్ ఇండియా ఉద్యమం-

జైలు, లాఠీదెబ్బలు, హాస్పిటలు-

ఈ జీవితంలో సంసారానికి చోటేది? కామేశ్వరి ఒక్కర్తే ఒంటరిగా, తన ాసం ఎదురుచూస్తూ, తను జైల్లో ఉన్నప్పుడు రోజూ తనకోసం వస్తూ, తను ాస్పిటల్లో ఉన్నప్పుడు తనకు శుశ్రూషలు చేస్తూ-

"అన్నయ్యా! వదిన ఇంక లేదన్నయ్యా...." అప్పుడే బయటనుంచివచ్చిన మోహన్రావ్ ప్రకాశరావ్‌ని కౌగిలించుకుని చిన్నపిల్లాడిలా బావురుమన్నాడు.

అంతవరకూ ఎలాగోలా దుఃఖం బిగపట్టుకోగలిగిన ప్రకాశరావుకి కన్నీళ్ళ ఆనకట్ట తెగిపోయింది. అక్కడే కూలబడి మౌనంగా రోదించసాగాడు.

కొద్దిసేపటి తర్వాత దహన కార్యక్రమం మొదలయింది. రాత్రి పదయింది ఇంటికి తిరిగి వచ్చేసరికి. అప్పుడు చూశాడు పసికందుని.

అచ్చం కామేశ్వరి పోలికే! ఆ కళ్ళు, ముక్కు, నోరూ- అన్నీ కామేశ్వరే! అదే ఆడపిల్ల అయినట్లయితే మరో కామేశ్వరిలాగుండేది!

ఆ పాపాయిని పెంచేభారం తనమీద వేసుకుంది- కామేశ్వరి అక్క కాంతా దేవి. ఆమె వితంతువు.

ఆ తర్వాత పాపాయిని తిరిగి ఇరవై ఒకటోరోజునే చూశాడు ప్రకాశరావ్.

మరింత అందంగా బొద్దుగా ఉన్నాడిప్పుడు. పేరుకూడా బంధువులే పెట్టారు

సిద్ధార్థ.

• ० ० ०

బ్రిటన్‌లో లేబర్‌పార్టీ అధికారంలోకొచ్చింది. రాష్ట్రాలలో ప్రజాప్రభుత్వాలు ఏర్పాటు చేయబోతున్నామని లార్డ్‌వేవెల్ ప్రకటించాడు. అప్పటికే ప్రజలలో పూర్తిగా మద్దతు పోగొట్టుకున్న జస్టిస్ పార్టీసభ్యులు- తిరిగి కాంగ్రెస్‌లోచేరి పదవులు సంపాదించాలని తాపత్రయ పడసాగారు ఆ ప్రయత్నంలోనే మద్రాసు చేరుకున్నాడు మానేపల్లి జమీందార్ మహేశ్వర్‌రాజా. ప్రకాశం పంతులుగారినీ, పట్టాభి గారినీ కలుసుకుని ప్రయత్నాలు ప్రారంభించాడు. ఆ రాత్రి తన బసకు తిరిగి వచ్చే సరికి ఫోన్ మెసేజ్ వచ్చింది- తనభార్య రాజేశ్వరీదేవి మగపిల్లవాడిని కన్నదని! ఆ రాత్రికి రాత్రే కార్లో మానేపల్లికి బయలుదేరాడతను.

తెల్లారేసరికల్లా కారు ఇంటికి చేరుకుంది. తిన్నగా రాజేశ్వరి పడగ్గదిలోకి వెళ్ళాడు.

రాజ రాజేశ్వరీదేవి అతనిని చూచి గర్వంగా నవ్వింది.

"పాపాయిని చూడండి." అంది పక్కనే ఉన్న ఉయ్యాలతొట్టి చూపుతూ. మహేశ్వర రాజా నిద్రపోతోన్న వంశాంకురాన్ని చూశాడు.

అన్నివిధాలా తనపోలికే! విశాలమయిన నుదురు. గుబురుగా ఉన్న జుట్టూ, పొడుగాటి ముక్కూ--

"నీ మాట నిలుపుకున్నావ్!" అన్నాడతను రాజరాజరాజేశ్వరీదేవితో మెచ్చుకోలుగా.

ఆమె ముఖంలో ఆనందం వెల్లివిరుస్తోంది.

"వాడికి పేరుకూడా ఆలోచించాను." అందామె.

"ఏం పేరు?"

"మీ తాతగారి పేరే! గజపతిరాజా-"

మహేశ్వరరాజా సంతృప్తిగా తల పంకించాడు.

"బాగుంది! ఆ పేరే పెడదాం!

"మీరు వెళ్ళిన పనేమయింది?"

"చాలావరకూ అనుకూలంగానే జరుగుతోంది...."

ఆమెకు మరింత ఆనందం కలిగింది. భర్త తలపెట్టిన కార్యం దిగ్విజయంగా జరగాలని వేయి దేముళ్ళకు మొక్కుకుంటాదామె. అలా జరగకపోతే అతను మానసికంగా కృంగి కృశించిపోగలడని ఆమెకు అర్థమయిపోయింది. ఆతను చల్లపల్లిరాజా, బొబ్బిలిరాజా, పానుగల్లురాజా, రెడ్డినాయుడు, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ మొ॥ వారితో పాటు జస్టిస్‌పార్టీలో చేరి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా, బ్రిటీషు వారికి అనుకూలంగా పనిచేశాడు. అందువలన చాలా లాభాలు పొందాడు. జస్టిస్‌పార్టీ అధికారంలో ఉన్నంతకాలం అతను ఒక వెలుగు వెలిగాడు. ఆ తరువాత ఇటు ప్రజలూ, అటు కాంగ్రెస్‌వారూ కూడా తనను వెలివేసినట్లు చూడటం ప్రారంభించేసరికి అతను తట్టుకోలేకపోయాడు. ముఖ్యంగా తన జమీలో తన కనుసన్నలలో మెలిగే ప్రజలే తనను తిరస్కారభావంతో చూడడం మానసికంగా చాలా క్షోభ కలిగించింది. అప్పటినుంచీ అతను అజ్ఞాతవాసం ప్రారంభించాడు. తన భవనం వదిలి బయటకు రావడం మానేశాడు.

ఇన్నేళ్ళకు ఇప్పుడు మళ్ళీ అతనిలో చలనం కలిగింది. అతని పరిస్థితి చూసి తల్లడిల్లిపోయిన రాజరాజేశ్వరిదేవికి మళ్ళీ అతను మునపటిలా మారతాడన్న ఆశలు చిగురించినయ్.

గజపతిరాజా నామకరణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఆ రోజే మహేశ్వరరాజాకు ఫోన్‌లో శుభవార్త వచ్చింది.

రాబోయే ఎన్నికలలో తను కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు పార్టీ నాయకులు అంగీకరించారని-

"ఇదంతా వీడివల్ల జరిగిన శుభమే!" అంది రాజరాజేశ్వరిదేవి పాపాయిని ఎత్తుకొచ్చి.

"అవును!" అంటూ పాపాయి బుగ్గలమీద సున్నితంగా ముద్దు పెట్టుకున్నాడు మహేశ్వరరాజా.

o o o o

'ఆంధ్రదేశం' పత్రికాఫీస్ అంతా నిస్తబ్దతచోటుచేసుకుంది. ప్రెస్ కార్మికుల ఆఫీస్ ఆవరణలో కూర్చుని త్వరలో రాబోయే భారతదేశ పరిణామాలగురించి మాట్లాడుకుంటున్నారు. ఎడిటరు 'ఆంధ్రదేశం' యజమాని అయిన సీతారామ్ తనాఫీసులో ఖిన్నుడయి కూర్చుని ఉన్నాడు. అది రెండవరోజు తన దినపత్రిక వెలువడకపోవటం!

8 కోట్లకుపైగా టి.వి.సెట్లు అమ్ముడుపోయాయి ప్రపంచమంతటా


.... ఏ మహోన్నతమైన జర్మనీదేశం నుండి గ్రండిగ్ టెక్నాలజీతో 8 కోట్ల టి.వి.లను ప్రపంచ వ్యాప్తంగా అందించిందో అదే టెక్నాలజి నుండి సింక్రోమా కలర్ టి.వి.లభ్యమవుతుంది.



వినండి. గమనించండి.
పరీక్షించండి. పోల్చిచూడండి.
మాకు తెలుసు మీ అంతరంగ
రహస్యం మీరు దేన్ని ఎతి. కొ
ఎన్నుకొని స్వంతం చేసుకోవా
కోరుకుంటారో .....
బ్లాక్ అండ్ వైటా లేక కలరా?
నేడే మీ సమీపంలో ఉన్న
సింక్లెయిర్ డీలర్‌ను కలవండి.
అతను మీకోసం ఓ శుభవార్త
సిద్ధంగా ఎదురుచూస్తూ
ఉండవచ్చు. తక్షణమే కలవం

Sinclaire
TV

PRESTIGE PLUS PERFORMANCE



స్వాతంత్ర్యోద్యమ ప్రచారంకోసం ప్రారంభించిన కొద్దిరోజుల్లోనే విశేషాదరణ పొందిందిగానీ- బ్రిటిష్ ప్రభుత్వ కఠిన చర్యలవల్ల అనేక కష్టాలకు నష్టాలకు గురిఅయింది. అతను రాసిన కొన్ని సంపాదకీయాలు ప్రజలను రెచ్చగొట్టేవిగా ఉన్నాయన్న ఆరోపణమీద అనేకసార్లు జైలుకు పంపించారు. అతను జైల్లో ఉన్నపుడు అతని భార్య సావిత్రి పత్రికను ప్రచురించే బాధ్యత తీసుకొనేది. ఆమెకు అంతగా రాజకీయ పరిజ్ఞానం లేదు. అంచేత ఆ కొద్దిరోజులూ పత్రికలో సంపాదకీయం ఉండేదికాదు. పత్రిక నడిపేతీరులో సరయిన అవగాహన లేకపోవటంవల్ల ఎన్నో నష్టాలు వస్తూండేవి.

రానురాను పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. పత్రిక మధ్య మధ్యలో ఆగిపోవటం తిరిగి ప్రచురింపబడటం జరుగుతోంది.

ఆ పత్రిక జస్టిస్‌పార్టీకి ప్రచారంచేసేట్లయితే కావలసినంత ధనసహాయం చేస్తానని ఆ ప్రాంతపు జమిందారు సీతారామ్‌కి కబురుచేశాడు. కానీ సీతారామ్‌కది నచ్చలేదు. స్వాతంత్ర్యోద్యమ ధ్యేయంలో చీలికలుండకూడదని అతని అభిప్రాయం. పత్రికలు వ్యక్తులకు, పార్టీలకు అమ్ముడుపోకూడదనేది ఆయన సిద్ధాంతం. ముఖ్యంగా ఆ సిద్ధాంతమే ఆ పత్రిక ప్రస్తుత దుస్థితికి కారణమయింది.

సీతారామ్ తన కుర్చీలోనుంచి లేచి ఆఫీస్‌రూమ్ బయటికొచ్చి, దూరంగా ఆవరణలో కూర్చున్న వర్కర్స్ దగ్గరకు నడిచాడు. అందరూ అతనిని చూడగానే వినయంగా లేచి నిలబడ్డారు.

"ఇంక ఇవాళ్టికిలాభంలేదు. రేపు రండి! ఈలోగా ఇంకోచోటెక్కడయినా డబ్బుకోసం ప్రయత్నం చేస్తాను-" అన్నాడతను.

మరోమాట మాట్లాడకుండా అందరూ గేటుతీసుకుని బయటికెళ్ళిపోయారు. ఆఫీసుకి తాళాలు వేసుకుని తను సైకిల్‌మీద కేశవరావ్ గుప్తా ఇంటికి చేరుకున్నాడతను. ఇంటిబయట అరుగుమీదే కూర్చుని కనిపించాడు కేశవరావ్.

సీతారామ్‌ని చూసి ముఖం చిట్లించుకున్నాడు.

"నా వల్ల కాదయ్యా బాబూ! చేనింక అప్పు ఇవ్వలేను! నన్ను వేధించకు-" అన్నాడు ఆందోళనగా.

సీతారామ్ అతనిని చూచి నవ్వుతూ అతనిపక్కనే తానూ కూర్చుని జేబులో నుంచి రెండు బంగారుగాజులు తీశాడు.

"నువ్వు ఇవ్వలేను అన్నప్పుడు నిన్ను బలవంత పెట్టనులే గుప్తా! ఈ గాజులు తీసుకుని వీటికి ఎంతడబ్బు వస్తే అంత ఇవ్వు-" అన్నాడు గాజులు అతనికందిస్తూ.

"ఎందుకొచ్చిన తిప్పలివి? ఆ పేపరు మూసివేయకూడదూ? సుఖంగా బ్రతకాల్సినవాడివి ఆ పేపరుమూలాన ఎన్ని అవస్థలు పడుతున్నావో చూడు-"

మనకు జబ్బు వచ్చిందని ప్రాణాలు తీసేసుకుంటామా?"

గుప్తా మాట్లాడలేదు. లోపలికెళ్ళి ఆ గాజులు తూచి, లెఖ్ఖలుకట్టి, డబ్బుతెచ్చి సీతారామ్ చేతికిచ్చాడు.

సీతారామ్ ఇంటికి చేరుకునేసరికి పక్కింటావిడ లోపలగదిలో మరో ఇద్దరు ముగ్గురు స్త్రీలతోపాటు హడావుడిగా మాట్లాడుతూ కనిపించింది.

"సావిత్రికి నొప్పులొచ్చాయయ్యా! వెళ్ళి మంత్రసానిని పిలుచుకురా!" సీతారామ్ దగ్గరకొచ్చి చెప్పిందామె.

సీతారామ్ మళ్ళీ సైకిల్ మీద బయలుదేరాడు.

ఆ తరువాత కొద్దిసేపటికి సావిత్రి మగపిల్లవాడిని కన్నది. ఆ రోజునుంచీ 'ఆంధ్రదేశం' పత్రిక స్థితి మెరుగవటం ప్రారంభించింది.

"రామవర్మ" అన్న నామకరణం జరిగిపోయిందాపాపాయికి.

o o o o

అదే సంవత్సరంలో నిజాంపాలననుండి విముక్తికోసం హైదరాబాద్‌రాష్ట్రంలో ప్రజోద్యమాలు ప్రారంభమయ్యాయ్.

తెలంగాణా గ్రామసీమల్లో రైతుల వీరోచిత పోరాటాలకు ఆంధ్రమహాసభ

నాయకత్వం వహించింది. కృష్ణారెడ్డికి ఆ ఉద్యమం నడిపిన నాయకుల్లో చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రప్రథమంగా అతనే నిజాం ప్రభుత్వానికి చెందిన ఇద్దరు అధికారుల వారి దురంతాలకు ప్రతీకారంగా ఎదుర్కొని దేహశుద్ధి చేయటం జరిగింది. అతనికి ఆస్తిపాస్తులు కూడా తక్కువేమీ కాదు.

ఆరోజు అతనిల్లంతా చాలాహడావుడిగా ఉంది. లేక లేక చాలా కాలానికి కూతురు పుట్టడంవల్ల బంధుమిత్రులతో ఇల్లంతా కలకలలాడిపోయింది. ఆ రోజే పాపకు ఏం పేరు పెట్టాల్సిందీ నిర్ణయించుకోవటం కూడా జరిగిపోయింది. ఆ రోజే నిజాంకు వ్యతిరేకంగా ప్రారంభించిన పోరాటంలో సాధించిన ప్రథమ విజయానికి చిహ్నంగా 'జయలక్ష్మి' అని పెట్టారు.

ఆ సాయంత్రమే నిజాం పోలీసులు ఆ గ్రామం మీద దాడిచేశారు. మగవారినందరినీ చిత్రహింసలు పెట్టారు. స్త్రీలను మానభంగం చేశారు. ఆస్తులను దోచుకున్నారు. కృష్ణారెడ్డి చాలా గాయాలతో బ్రతికి బయటపడ్డాడు.

○ ○ ○ ○

ఈ నాలుగు జననాలూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ఎన్నో అనూహ్యమయిన మలుపులు తిప్పాయ్.

○ ○ ○ ○

నవలాప్రారంభం :

సిద్ధార్థ హాస్పిటల్ ఆవరణలో ఓ చీకట్లో నిలబడ్డాడు. ఎదురుగ్గా స్పెషల్ వార్డు తాలూకూ ఎ. సి. రూమ్ లోపల కదులుతోన్న పీడలు దీపం వెలుగులో కిటికీ అద్దాల్లోనుంచి కనబడుతున్నయ్.

సిగరెట్ వెలిగించి టైమ్ చూసుకున్నాడు సిద్ధార్థ.

పన్నెండుగంటలవుతోంది.

డాక్టర్లు ఇచ్చిన గడువు ముగియటానికి మరో అరగంట సమయం మిగిలి ఉంది! అంతే! ఈ అరగంటే తన తండ్రి ఆయుష్షని నిర్ణయిస్తుంది.

అంతవరకూ తను ఇక్కడే గడపదల్చుకున్నాడు. లోపలికెళ్ళటానికి మనస్కరించటం లేదు. తండ్రి తన కళ్ళెదురుగ్గా చనిపోవడం తనుచూడలేడు. ఆయన దగ్గర తనకంతగా చనువు లేకపోయినా, మిగతా అందరిపిల్లల్లా తండ్రిని గాఢంగా ప్రేమించకపోయినా, ఆయనంటే తనకు అభిమానం! గౌరవం!


సిగరెట్ పూర్తిగా కాలిపోయింది.

మరో సిగరెట్ వెలిగించి టైమ్ చూచుకున్నాడు.

పన్నెండూ ఇరవై.

నెమ్మదిగా ఏదో అశాంతి ప్రారంభమయింది మనసులో! క్షణ క్షణానికీ పెరిగిపోతోందది!

ఎ. సి. రూమ్ అద్దాలవంకే చూడసాగాడు.



ఇప్పుడు నీడలు మరింత వేగంగా కదులుతున్నయ్. కిందనుంచి ఉండుండి వార్డ్‌బాయ్‌లు నర్సులు హడావుడిగా స్పెషల్ వార్డ్‌వేపు పరుగెడుతున్నారు.

సిద్ధార్థ గుండె వేగంగా కొట్టుకుంటోంది. బహుశా అంతిమక్షణాలంటే ఇలాగే ఉంటాయేమో!

సిగరెట్లు ఒకదానివెనుక ఒకటి వేగంగా కాలిపోతున్నయ్. హఠాత్తుగా గదిలో నీడల కదలిక స్తంభించిపోయింది.

సిద్ధార్థ ఊపిరి బిగపట్టి చూడసాగాడు.

ఇంకొద్దిక్షణాలు మాత్రమే మిగిలిఉంది- పన్నెండున్నర అవటానికి.

ఒకవేళ... ఒకవేళ . గడువుకిముందే

నీడలు నెమ్మదిగా కదులుతున్నాయి ఇప్పుడు. ఇద్దరు వ్యక్తులు స్పెషల్‌వార్డు నుంచి వచ్చి తనకు కొద్దిదూరంలో ఉన్న కారు దగ్గర నిలబడ్డారు.

"అదృష్టవంతుడులెండి! ఆర్టెబాధలు పడకుండా పోయాడు."

"అవును!"

"తన్నగంతా ఊచ్చిపెట్టుకునిపోయినా ఆఖరిపరకూ ప్రిన్సిపుల్స్ వదల్లేదు మహానుభావుడు-"

"ఫలితంకూడా అనుభవించాడు కదా ఇప్పుడు-"


"ఈ రోజుల్లో ఇలాంటివాళ్ళ వల్ల నష్టమేగానీ లాభం లేదు సొసైటీకి!"

"పద- త్వరగా వెళ్ళి మనవాళ్ళందరికి చెప్పివద్దాం!"

కారు స్టార్టయింది.

సిద్ధార్థ మొఖం వివర్ణమైపోయింది. పరుగుతోవెళ్ళి తండ్రిని కౌగలించుకుని ఏడవాలని ఉంది. తనివితీరా "నాన్నా" అంటూ పిలవాలని ఉంది. కానీ.... ఏదో శక్తి తనను కదలనీయటంలేదు. కళ్ళవెంబడి నీరు రాకుండా కూడా అదేశక్తి అడ్డుపడుతోంది.

మహూడు నెలరోజులవుతుందేమో- అయన ఆఖరుసారిగా తనతో మాట్లాడి!



ఆ తరువాత మళ్ళీ మాట్లాడే తీరికలేదు.

తను సెకండ్‌షో సినిమాకి వెళ్ళి ఇంటికి చేరుకునేసరికి రాత్రి పన్నెండున్నర అయింది. ఇంట్లో ఇంకా లైట్లు వెలుగుతూండటం గమనించి తనకు ఆశ్చర్యం కలిగింది.

హాల్లో ఎదురుగ్గా సోఫాలో విచారంగా కూర్చుని ఉన్నారాయన.

"ఇంకా పడుకోలేదా నాన్నగారూ" అని అడగాలని నోటివరకూ వచ్చింది. కానీ తామిద్దరిమధ్యా ఎంచేతో అంత చనువులేదు. ఆయన పక్కనుంచి నెమ్మదిగా తన గదిలోకి నడువబోయాడు.

"ఆగండి!" అన్నారాయన హఠాత్తుగా. ఎవరినయినా సరే మర్యాదపూర్వకంగా పిలవడం, చిన్నపిల్లలనయినా సరే 'ఏమండీ' అని పలుకరించటం ఆయనకు అలవాటు.

తను ఆగిపోయి ఆశ్చర్యంగా ఆయనవంక చూశాడు.

"ఇలా రండి!" పిలిచారాయన.

తను ఆయనకు సమీపంగా వెళ్ళి నిలబడ్డాడు.

"డిగ్రీ అయిపోయాక ఏంచేద్దామనుకుంటున్నారు మీరు?"

"ఇంకేమీ ఆలోచించలేదండీ!"

"ఆలోచించనక్కర్లేదు! ఏమయినా చేయండి- మీకిష్టమొచ్చినదేదయినా సరే! పోస్ట్‌గ్రాడ్యుయేషనో, ఇంజనీరింగో, మెడికల్- ఏదయినాసరే ఫర్లేదు. కానీ ఇవేమీ సాధ్యంకాకపోతే దోపిడీలు. దొంగతనాలూ- ఏదయినా సరే చేయండి! కానీ రాజకీయాల్లోకి మాత్రం రాకండి!"

తను నివ్వెరపోయాడు.

ఆయన మొఖం గంభీరంగా ఉంది.

"నిజంగానే చెప్తున్నానండీ! డూ ఎనీ థింగ్— కానీ రాజకీయాలవేపు తొంగి చూడటంకూడా చేయకండి."

తనేమీ మాట్లాడలేదు.

ఆయన లేచి దగ్గరకొచ్చి భుజంమీద ఆప్యాయంగా తట్టారు.

"వెళ్ళండి! వెళ్ళి నిద్రపోండి! కానీ నేను చెప్పిన మాటలు మాత్రం మరచి పోకండి!"

తను తల ఊపాడు.

ఆ రాత్రి తనకు నిద్ర పట్టలేదు.

ఆయనెందుకలా చెప్పారో అర్థం కావటంలేదు. రాజకీయాలంటే తనకు చిన్నప్పటినుంచీ అమితమయిన ఆసక్తి. అందుకే తన లైబ్రరీ అంతా హిస్టరీ పుస్తకాలతో నిండిపోయింది. రాజకీయనాయకులందరి ఫొటోలు, వారికి సంబంధించిన కొన్ని సెన్సేషనల్ పేపర్ కటింగ్స్‌తో ఓ ఆల్బమ్ తయారు చేసుకున్నాడు.

అంతేకాదు


తను ఏనాడో నిర్ణయించుకున్నాడు. రాజకీయాలే తన ఊపిరి అని! అంటే తండ్రిలా కేవలం రాజకీయాలలో పాల్గొనటం తన అభిమతం కాదు! అత్యున్నతమయిన రాజకీయ శిఖరారోహణే తన జీవిత ధ్యేయం. ఇందులో రాజీప్రసక్తేలేదు.

సశేషం

సిసలైన ప్రత్యేక కానుక



మధ్యతరగతి జీవన రహదార్లో మనకు కనపడే రామజోగినుంచీ నాగమణి వరకూ అలుముకున్న ఆదర్శాన్ని, వ్యధనీ పలికించిన మధుర కథకుడు శ్రీ మధురాంతకం రాజారాంగారితో జ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూ సంక్రాంతి సంచిక జ్యోతిలో మీకందిస్తున్న ప్రత్యేక కానుక.



కంప్యూటర్ జోకింగ్!

బహుమతి పొందిన ప్రశ్న:

ఎస్. ఎస్. శ్రీ[illegible], [illegible]వాడ

ప్ర. [illegible] పుత్ర[illegible]. మరి [illegible]పుత్రత?

* జ. రాజకీయ నాయకుడు.



కె. కిరణ్ కుమార్, హైదరాబాద్.

ప్ర. రాష్ట్ర[illegible] "అన్న" [illegible] లేదే?

* జ. అజ్ఞాన పశుల సంఖ్య పెంచటమే రాజకీయ నాయకుల లక్ష్యం.

ఎస్. కె. నూర్జహాన్,
కంఠంనేని కొండూరు.

ప్ర. [illegible] [illegible] [illegible]కున్నాను ఎలాగైనా ఫస్ట్‌క్లాసు వచ్చేట్టు చేస్తావా?

* జ. ఎందులో?

డి. నీలవేణి, చంద్రాపూర్.

ప్ర. ఎన్. టి. ఆర్ ప్రధాని. ఎమ్జీఆర్ రాష్ట్రపతి అయితే?

* జ. మంత్రులంతా ఎక్స్‌ట్రాలవుతారు.

బాడిగ వెంకట్, కురెళ్ళగూడెం.

ప్ర. [illegible]కమ్యూనిజం గురించి మాట్లాడుతూ, తమ పేర్లచివర ఉండే కులం తోకలను తొలగించరేమిటి?

* జ. మనసుకి తోక ఉండటంవలన.

కె. రమ, విజయవాడ.

ప్ర. [illegible] అనుమానం ఉన్న భర్తని ఎలా [illegible]?

* జ. ఆ అనుమానం నిజంచేయడం ద్వారా.

కె. [illegible]లింగప్ప, ఆలూరు.

ప్ర. [illegible] [illegible] కండో లేదో చెప్పగలవా?

* జ. కలంబ్ అనే పేరు గ్రీస్ దేశంలో యుండెడిది. దీని అసలుపేరు తెలదు. కాలక్రమేణా నామాంతరం

చెంది కలండ్ అయింది. జనాభా 54 వేలు. ఇందులో ఒకేఒక్క స్త్రీ ఉంది. దీని విస్తీర్ణము 26 చ॥ కి॥ మీ లు. ప్రజలు శాంతస్వభావులు. అత్యధిక వర్షపాతము, రక్తపాతము ఇప్పటి జరుగను....

ప్యారసాని మంజూప్రియ, మేడ్చల్.
ప్ర. మగాడు ఎదురుపడితే ఆడది పైట సరిచేసుకుంటుంది. మరి ఆడది ఎదురుపడితే మగాడు ...!
* జ. పైట సరిచేసుకోక ముందే చూడటం.

ఎస్. శ్రీనాథ్, ధర్మవరం.
ప్ర. మనదేశం ఇంత దరిద్రమైన పరిస్థితిలో ఉండటానికి కారణం కేవలం ప్రజలే అని నేననుకుంటాను....
* జ. అవును ప్రజా.

మొహమ్మద్ సిరాజ్, సోమల.
ప్ర. ప్రపంచములో డబ్బును ఎవరు ఎప్పుడు చలామణిలోకి తెచ్చారు?
* జ. డబ్బుని ప్రప్రథమంగా 'ఎంజిలో' అను రోమనువనిత మొట్ట మొదటిసారిగా వాడుకలోకి తెచ్చింది. తన ప్రియుడిని సొంతం చేసుకోడానికీ, తాగుబోతు భర్తను వదిలించుకోవడానికి ఆమె డబ్బుని క్రీ॥ పూ॥ 567లో ఉపయోగించింది. అయితే ఆమె ప్రియుడికి "పపాస్" అనే జబ్బు ఉండటంచేత వివాహమయిన రెండేళ్ళలోనే 14మందిని పెళ్ళిచేసుకున్నాడు. వారిలో 'కార్లా' అనే స్త్రీ నేటికీ ఆరాధించబడుతోంది.

ఎస్. కె. హుస్సేన్, తెనాలి.
ప్ర. మన దేశాన్ని పట్టిపీడిస్తున్నది దరిద్రమా, స్వార్థమా?
* జ. వ్యర్థ ప్రశ్నలు.


జాలాది పూర్ణచంద్రరావు, ఒంగోలు
ప్ర. మొదటిరాత్రి ఆడవారికి అపురూపం మరి మగవారికి...?
* జ మొదటి అమ్మాయి.


పి. యస్ కృష్ణప్రసాద్, రాయచూరు
ప్ర. మనదేశంనుంచి బ్రిటిషువాళ్ళు వెళ్ళకుండా ఉంటే ఏమయ్యేది?
* జ. వెనుకబడిన దేశాల్లో బ్రిటన్ మొట్టమొదటిదిగా ఉండేది.


ఎన్నికైన ఉత్తమ ప్రశ్నకు బహుమతిగా ఈ క్రింది పుస్తకాలలో మీరు కోరుకున్నది ఇవ్వబడుతుంది. మీకు కావలసిన పుస్తకం పేరు కార్డువెనుక రాయడం మర్చిపోకండి.


—ఎడిటర్


1. డబ్బు-డబ్బు— యండమూరి వీరేంద్రనాథ్.
2. యుగాంతం— ,, ,,
3. హ్యూమరాలజీ— యర్రంశెట్టి శాయి.
4. నవ్వో నవ్వించు— ,, ,,
(3 భాగాల్లో ఏదైనా)
5. రైల్వే జంక్షన్— ,, ,,


3.D
3-D సినిమా కొచ్చి ముందు సీట్లో కూర్చో వడం బుద్ధితక్కువ ఐంది!


SHHH..
Dr. కైలాసం
ఆః! చెప్పండి గుర్నాథం గారూ! మీ జబ్బెలా ఉంది?


మీకు టీవీ వుందా- ఐతే సారీ సార్ మా గది మీకు అద్దెకివ్వం...
TO LET


... ఎండ్ ఇటీజ్ 'సిక్స్'..
MONTE KRISTO




ప్రెసిడెంట్ ఎలక్షన్స్ ఇంకో నాల్రోజులు వున్నాయనగా దేశమంతా ఆ వార్త గుప్పుమంది!

అప్పటికి గత ముప్ఫై రోజులుగా చిన్నపత్రికల్లో ఈవార్త పడటం, దాన్ని ఖండిస్తూ కొందరు వ్యాసాలు వ్రాయటం... అలా జరుగుతూ వచ్చింది కానీ, ఇంత సంచలనం మాత్రంలేదు. ఈసారి మాత్రం ఈ వార్తని హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లాటి ప్రముఖ దినపత్రికలేకాక, దేశపు వివిధ భాషల్లో వున్న అన్ని పత్రికలూ ప్రముఖంగా ప్రకటించాయి.

జానకీ రాముడిని దేశాధినేతగా అశరీరవాణి ఆకాశాన్నించి ఆశీర్వదిస్తుంది.

-అన్న వార్త అది!

మొదట్లో గుజరాత్‌లో ఒక కోటీశ్వరుడైన సేఠ్ హరిచరణ్‌లాల్‌కి ఈ



విషయం కలలో సంతోషిమా కనపడి చెప్పింది. అతడు దీన్ని వెంటనే "ఇండియా టుడే" ఆఫీసుకి ఫోన్ చేసి చెప్పాడు. అక్కడ ఎవరూ దానికి అంత ప్రాముఖ్యత ఇవ్వలేదు. హరిచరణ్‌లాల్ స్వయంగా వచ్చి జానకిరాముణ్ని కలుసుకుని తన విశ్వాసాన్ని ప్రకటించాడు. ఈ వార్త ఒక తెలుగు దినపత్రికలో బాక్స్ ఐటమ్‌గా వచ్చింది.

ఆశ్చర్యం కొలిపేలా- ఆ మరుసటి రోజు రాత్రి రకరకాల దేవతలు ఆంధ్ర ప్రదేశ్‌లో కొన్ని వందల మందికి కలలో కనపడి ఇదే విషయాన్ని చెప్పారు. పత్రికలకి ఉత్తరాల వర్షం ప్రారంభమైంది.

రెండ్రోజులు గడిచేసరికి అన్నవరం పక్కన జరిగే జాతరలో ఒకడికి కంకాళమ్మ పూని, "ఒరేయ్- మీ నాయకుడు జానకిరాముడేరా" అని చెప్పింది. ఆ ఊళ్ళో అప్పటికప్పుడే జానకీ యువ సమాఖ్య అన్న పేరు మీద యువకులు నడుం కట్టి జానకిరాముడికి తమ మద్దతు తెలియజేసారు. ఈ వార్తని లోహియా పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

ఎలక్షన్స్ ఇంకో పదిహేను రోజులున్నాయనగా ప్రెసిడెంట్ పదవికి పోటీ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రికి తిరుపతి దగ్గిర కారు యాక్సిడెంట్ జరిగింది. పెద్ద ప్రమాదమేమీ జరగలేదు గానీ- ఒక పత్రిక ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, వెంకటేశ్వర స్వామి శివబాలయోగి రూపంలో ముఖ్యమంత్రి కలలో కనబడి, జానకిరాముడికి వ్యతిరేకంగా పోటీ నుంచి విరమించుకొమ్మని కోరాడనీ, ఆయన నిద్రలోనే దానికి ఒప్పుకోలేదనీ, ఫలితమే ఈ ఆక్సిడెంట్ అనీ వివరించింది. మాజీ ముఖ్యమంత్రి దాన్ని తీవ్రంగా ఖండిస్తూ మరో ప్రకటన ఇచ్చాడు.

అదే ఆయన చేసిన తప్పు!

మాజీ ముఖ్యమంత్రి ప్రకటనని ప్రచురిస్తూ లోహియా గ్రూపు పత్రికలు- ఆయనకి దేముడంటే విశ్వాసం లేనివాడుగా చిత్రీకరించాయి.

దాంతో ఆయన మరింత ఇరిటేట్ అయి, పత్రికల అనౌచిత ధోరణిని తీవ్రంగా విమర్శించాడు.

అది ఆయన చేసిన రెండో తప్పు!

పత్రికలు విరుచుక పడ్డాయి.

ఏ ప్రధాన మంత్రి అయినా- పార్టీ అయినా కొన్ని స్లోగన్స్ ద్వారా ప్రజల్ని ఆకట్టుకుంటారు. అది పేదతనం (గరీబీ) కావొచ్చు, మానసికం (ఆత్మ గౌరవం)

కావొచ్చు. జానకీరాముడు "దేముడి"ని తన ఆయుధంగా ఉపయోగించబోతున్నాడనీ, అదే వాళ్ళ ఆయుధం అనీ, వంకచెక్కా రామ్మూర్తీ, జీ.కే.లకు కాస్త ఆలస్యంగా తట్టింది. వాళ్ళు ఆ విషయమై ముఖ్యమంత్రిని హెచ్చరించే సమయానికే పరిస్థితి చేయిదాటి పోయింది.

సరిగ్గా అదే సమయానికి జానకీరాముడు ఒక పత్రికా ప్రకటన ఇచ్చాడు.

'దేముడు నన్ను పిలుస్తున్నాడు'

అన్న హెడ్డింగ్ క్రింద ఆ వార్త దాదాపు అన్ని పత్రికల్లో ప్రచురితమైంది.

తనకి దైవదర్శనం అయిందనీ, తనని వింధ్య పర్వతాలకు రమ్మనమని దేముడు పిలిచాడనీ అక్కడ తనని ఆశీర్వదించి తనుదేశం కోసం ఏం చెయ్యాలో తన నాలుక మీద స్వయంగా బీజాక్షరాలు వ్రాస్తాడనీ- దీనికి కార్తీక పౌర్ణమిని ముహూర్తంగా దేముడే నిర్ణయించాడనీ ఆ ప్రకటన సారాంశం. వింధ్య పర్వతాల్లో ఎత్తైనదైన రాశీ శిఖరం మీదవున్న వెంకటేశ్వరుని పాడుపడిన గుడి దగ్గిరకి ఆరాత్రి తను చేరుకుంటున్నాననీ, అక్కడ దేముడికోసం వేచి వుంటాననీ అతడు ప్రకటించాడు. రాశీ శిఖరం మీద నిజంగా విగ్రహం, గుడీ వున్నాయో లేవో తనకి తెలీదని కూడా అతడన్నాడు. (అలాంటి విగ్రహం, గుడి వున్నాయని మానివిలేఖరి మధ్యప్రదేశ్ నుంచి తెలియచేస్తున్నారు. అని ఒక పత్రిక మరింత న్యూస్ అందించింది).

ఒకవేళ దేముడేగానీ రాకపోతే మీరేంచేస్తారు అన్న ప్రశ్నకి- "పోటీనుంచి విరమించుకుంటాను" అని జానకీరాముడు సమాధానం చెప్పాడు. దేశాన్ని పాలించాలనే కోరిక తనకు లేదనీ, కేవలం దేవుడి ఆదేశం మీదే తను ఈ పోటీలో నిలబడుతున్నాననీ అతడు సవినయంగా పేర్కొన్నాడు.

నాస్తికులు విరుచుకుపడ్డాడు. జానకీరాముడి ఇంటిముందు ప్రదర్శనలు జరిగాయి. పోలీసులు లాఠీ ఛార్జి జరిపారు. అందులో జానకీరాముడి కుడి అరచెయ్యి కాస్త గీసుకుపోయింది.

అంతే !

'ప్రజా ప్రతినిధి మీద ప్రస్తుత ప్రభుత్వ జులుం' అంటూ మళ్ళీ వార్తలు వెలువడ్డాయి.

ఇప్పుడిక ఆస్తికులు తిరగబడ్డారు. వారిది పెద్ద సంఖ్య.

న్యూట్రల్ లిస్టులు చోద్యం చూస్తూ ప్రేక్షకుల్లా మిగిలారు. వీళ్ళలో చాలా మందికి ఓటు మీద ఇంటరెస్టు ఎలానూ లేదు.

మొత్తం ఈ ఎలక్షన్ ప్రోపగాండానంతా "అతడు" ఎటునుంచి నరుక్కుంటూ వస్తున్నాడో గమనిస్తూవస్తున్న ప్రత్యర్థులు- ముఖ్యంగా- వంకచెక్క రామూర్తికి మొదటిసారి భయం కలిగింది.

బీసతనాన్ని తొలగించటం- ఆత్మగౌరవాన్ని పెంపొందించటం- వీటికన్నా- "దేముడు నిర్ణయించటం" అన్నది మంచి పాయింటు !

దీన్నెలా ఎదుర్కోవటం !

ఏ మాత్రం విమర్శించినా ప్రజలు విరుచుకుపడతారు.

ఇంకొక రెండు రోజులు ఆగుతేగాని తెలీదు...

దేముడు ఎలా జానకీ రాముణ్ణి ఆశీర్వదిస్తాడో-

o o o

చివరికి ఆరోజు వచ్చింది.

ఆరోజు పత్రికలన్నిటిలోనూ ప్రముఖంగా ఆవార్తే !

మిగతా గ్రూపు పత్రికలన్నీ తిట్టినయ్ ! ఎలక్షన్ స్టంటుగా పేర్కొన్నాయి! దేముడు లేదు దెయ్యంలేదు అని కొట్టిపారేసాయి.

జానకీ రాముడు కూడా భయపడ్డాడు.

ఆరోజు రాత్రిగానీ ఏమీ జరక్కపోతే దేశం మొత్తం మీద ఒక్క ఓటు కూడా పడదని అతనికి తెలుసు. ఆ విషయమే వాణితో అన్నాడు.

వాణి నవ్వి "నిన్నరాత్రి నాకు కూడా దేముడు కనపడ్డాడు. ఈ రాత్రి తనవిశ్వ స్వరూపం చూపిస్తానన్నాడు" అన్నది.

సింహం కూడా అన్నాడు "అవును. నాకూ కనపడ్డాడు-" అని "నాకేకాదు ఈ దేశంలో కనీసం యాభై కోట్లమంది దేముడిని నమ్మేవాళ్ళకి ఈ పాటికే కనపడి వుండి వుంటాడు"

"ఎలా ?"

"అండర్ కరెంట్ హిప్నాటిక్ సజెషన్...."

"అర్థం కావటంలేదు"

"అవక్షర్లేమ" వెనక నుంచి వచ్చి అతడన్నాడు. "నువ్వు మనసూ ప్త్రిగా

దేముడిని నమ్ము. ఒకవేళ దేముడెగాని వచ్చి నిన్ను దేశాధినేతవి కమ్మని ఆశీర్వదించకపోతే, ఇంతవరకూ చేసిన ఎలక్షన్ ప్రాపగాండాని మానుకుని పోటీ నుంచి విరమించుకుందాం."

"నిజమా!"

"అవున్నిజం."

సాయంత్రం అయిదింటికి వాళ్ళుఎక్కిన హెలికాప్టరు ఉత్తర దిశగా బయల్దేరింది.

దాదాపు గంట ప్రయాణం చేసి పర్వత శిఖరాల మధ్యకు చేరుకుంది.

జనం!

నేల ఈనినట్టు జనం!!


అక్కడంతా తిరుణాల లాగావుంది. యోగులు ..భక్తితో నాట్యం చేసే ప్రజలు- షాపులు- చిన్న చిన్న గుడారాలు- మొత్తం చిన్న ప్రపంచమే కదిలివచ్చినట్టు వుంది అక్కడికి.

హెలికాప్టరు దిగుతూవుంటే జనంలో హర్షధ్వానాలు....

జానకి రాముడి వెన్నులో చలి ప్రారంభమయింది.

ఈ రాత్రికేగానీ ఏమీ జరక్కపోతే ఈ జనమే తన నిఖండఖండాలుగా చీలుస్తారు.

అతడు కళ్ళు మూసుకుని దేముడిని ప్రార్థించాడు- "దేముడా! నన్ను



రక్షించు" అని.

అదే సమయానికి అతడూ ప్రార్థిస్తున్నాడు- దేముడినో కాదో తెలీదు కానీ-

నిశ్చయంగా భారత ప్రజకోసమే ఆ ప్రార్థన.

ప్రజాస్వామిక వ్యవస్థలో ఒకవ్యక్తి గతంలో చేసిన మంచిపనులు కానీ, ఆ వ్యక్తియొక్క నాయక లక్షణం గానీ, వ్యక్తిత్వంగానీ, భవిష్యద్దర్శనం గానీ, విదేశీ నాయకులతో వున్న పరిచయాలు గానీ, దేశపు పరిస్థితులపట్ల అవగాహనగానీ, కామర్సు ఆర్ట్సు మొదలైన విద్యల్లో ప్రవేశంగానీ- అవేమీ అతడికిపడే ఓట్లని నిర్దేశించటంలేదు.

మెస్మరిజం— ఛరిస్మా నిర్దేశిస్తున్నాయి ఈదేశ అధినేతని.

ఎంత దౌర్భాగ్యం...

క్రమక్రమంగా చీకటి పడింది. ఆకాశంలో మేఘాలుకమ్ముకున్నాయి.

అర్థరాత్రి గడిచేసరికి అక్కడ చేరిన ప్రజల్లో నిశ్శబ్దంచోటు చేసుకుంది. అప్పటి వరకూ గొడవగావున్న కొండలు నిశ్శబ్దంగా జరగబోయే దాన్ని చూడటానికా అన్నట్టు వేచివున్నాయి. అంతాజనమే ! కొండల్లో- లోయల్లో- గుట్టలమీద, గాళ్ళల్లో-

అందరూ ఆకాశం వేపు చూస్తున్నారు.

జానకీ రాముడు కొల్లాయి గుడ్డ కట్టుకున్నాడు. చేతిలో కర్రపట్టుకుని శిఖరం పైకి ఎక్కటం ప్రారంభిస్తున్నాడు.

అంతటా టెన్షన్.


ఇంకా వుంది

దర్శకుడు జార్జిస్ ఓ వెస్టర్న్ సినిమా అవుట్ డోర్ షూటింగ్‌లో ఒకే దృశ్యాన్ని ఏడుసార్లు తియాల్సి వచ్చింది. కుక్కలు అరవడం, జెట్ విమానాల రొదవల్ల అన్నిసార్లు తియక తప్పలేదు. అయితే ఈ విషయం తెలీని ఒకావిడ తన కారులోంచి దిగి వచ్చి "అదే దృశ్యం అన్నిసార్లు ఎందుకు తీశారు?" అనడిగింది దర్శకుడిని.

"ఈ దేశమంతా కలిపి సినిమాహాళ్ళు ఎన్ని ఉన్నాయనుకొన్నారు మరి?" అని దర్శకుడు సరదాగా అనేసరికి ఆవిడ సంతృప్తిగా కారులో కూచుని డ్రైవ్ చేసుకెళ్ళిపోయింది.

ఇదిగో ! మీ వంటగదికి
శోభను చేకూర్చే విలువైన కానుక.
అత్యంత నాణ్యమైనది, మరింత మన్నికైనది.


మౌలిమెక్స్®
కెన్‌మోర్
మిక్సర్-కమ్-గ్రైండర్



మౌలిమెక్స్ కెన్‌మోర్ మిక్సర్ - కం - గ్రైండర్ – మీ వంటగదికి ఒక నాణ్యమైన కానుక. మౌలిమెక్స్ ప్రత్యేకమైన పర్యవేక్షణలో ఖచ్చితమైన నాణ్యత సంతరించేలా తయారు చేయబడుతుంది గనుక మీకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.


మౌలిమెక్స్ ధృఢమైన కవచం గలది. అంటే లోపలి భాగాలకు పూర్తి రక్షణ. క్షణాల్లో రుబ్బడానికి, చిలకడానికి, ముక్కలు తరగడానికి, పొడిచేయడానికి సామర్థ్యంగల నాలుగు బ్లేడ్లు. ఇవి మార్చుకొనేటందుకు అనుకూలమైనవి. అంతేకాదు పండ్లరసాల కోసం ప్రత్యేకమైన అదనపు అమరిక విడిగా లభిస్తుంది.

18 నెలల గ్యారంటీతో పాటు దీని జీవితకాలమంతా ఉచిత రిపేరు సదుపాయం.



పండ్లరసాలకు
అదనపు అమరిక

మీరు చేయవలసిందల్లా దీని పనితనం చూసి ఆశ్చర్యపోవడమే !



మార్కెట్‌చేయువారు :
బొలాకి ట్రేడింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.,
నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాదు - 500 001
ఫోన్ : 222048, 223206

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య గృహోపకరణముల డీలర్లందరివద్దలభించును.

TARA/BTC/56/85



ప్రియమిత్ర

ప్రియమైన రాధకు,

నువ్వురాసిన ఉత్తరం అందింది. నువ్వు రాలేకపోయినందుకు చింతిస్తూ ఉత్తరంలోనే నామీద సానుభూతి వర్షం కురిపించావు థాంక్స్, నిజం చెప్పాలంటే ఈ నెలరోజుల నుంచీ నాకు ఇలాంటి సానుభూతి ఉత్తరాలు కుప్పలు తిప్పలుగా వచ్చిపడుతున్నాయి. తెలియనివాళ్ళు, తెలిసినవాళ్ళు అందరూ నామీద సానుభూతి చూపేవారే. నా దుఃఖంలో పాలు పంచుకునేవారే కానీ నీ ఉత్తరం ఇచ్చినంత ఊరటను నాకు ఇంకే ఉత్తరమూ ఇవ్వలేదంటే నమ్ము. అయినా నువ్వు ఇదివరకు రాసినంత విరివిగా ఉత్తరాలు రాయడం లేదు. ఎందుకని ? నీకూ నాలాగే అడ్డంకులున్నాయా ? మనం ఒకరినొకరు కలుసుకుని ఎన్నో ఏళ్ళయిపోయాయి. కలుసుకోకపోతే మానె కనీసం ఉత్తరాలద్వారా నన్నా- ఒకరినొకరు పలకరించుకోకపోతే ఎలా చెప్పు ? నేను క్రితంసారి రాసినట్టు కేవలం ఒక్కగంటసేపటికైనా మీ ఊరు రావాలని నా మనసు ఒక్కోసారి మరీ ఉబలాటపడిపోతుంది. మనసువిప్పి మాట్లాడుకోడానికి ఓ గంట సరిపోదంటావా ? సరే ఆ మాట ఇప్పుడెందుకు

జె. సుబ్బలక్ష్మి

గానీ- ఈ ఉత్తరంలోనైనా ఇప్పుడు నామనసు కాస్తవిప్పుకోనీ....


మావారు పోయి నెలదాటినా ఇంకా నన్ను పరామర్శించ డానికి వచ్చేవాళ్ళ సంఖ్య తగ్గలేదు. అవునుమరి ! ఆయన అంత పెద్దరచయితకదా ! ఓవైపు కాలేజీలో లెక్చరర్ ఉద్యోగంచేస్తూ మరోవైపు సాహిత్యసేవ కూడా చేస్తున్నవారయ్యె ! కాలేజీ స్టూడెంట్సు, సాహితీప్రియులు, పబ్లిషర్లు, ఆయన అభిమానులు- ఇలా ఎవరో ఒకరురోజూ వస్తూనేవున్నారు. వచ్చిన ప్రతీవారూ ఆయన్ని పొగిడేవారే. ఆయన మంచితనం, ఆయనలో దాగి ఉన్న విజ్ఞాన సంపద, దానగుణం, ఉన్నత సంస్కారం, రచనాశక్తి- వీటన్నటి గురించీ ఏకరువు పెట్టి అంతటి మహానుభావుణ్ని పోగొట్టుకున్నం దుకు విచారించేవారే. ఆయన ఆత్మకుశాంతి కోరుతూ, ఆయన మరణంతో దేశం ఒకగొప్ప రచయితని పోగొట్టుకున్నట్టయిందని వాపోయేవారే. మా మీద బోలెడంత సానుభూతి చూపి ఇంతటి దుఃఖాన్ని తట్టుకునేశక్తిని మాకు ప్రసాదించమని కనపడని ఆ దేవుణ్ని ప్రార్థించేవారే !

నిజం చెప్పనా రాధా....ప్రతీరోజూ తెల్లారి లేచిన దగ్గరి నుంచీ ఇవే మాటలు వినీవినీ విసుగెత్తిపోయిందనుకో. ఒక్కోసారి వాళ్ళందర్నీ మాట్లాడ నీయకుండా ఆపిగట్టిగా అరిచి అడగాల నిపిస్తుంది. ఏమని ! "నిజంగా మీకంటికీ ఆయనంటే అంత ఇష్ట మయితే మరి ఆయన బతికుండగా ఎప్పుడూ మా ఇంటికి రాలేదేం ?" అని కానీ దానివల్ల నాకు 'సంస్కారం తెలీనిమనిషి' అన్న పేరు రావడం తప్పమరే ప్రయోజనమూ ఉండదని తెలుసు. కాబట్టి వాళ్ళు చెప్పేమాటలన్నీ వింటూ- వాళ్ళముందు దుఃఖం నటిస్తూ మౌనంగా కూర్చుంటున్నాను. వాళ్ళు చూపే గౌరవం, సానుభూతి అంతా ఒట్టి బూటకం అని తెలుసు. అసలు వాళ్ళకు అంతటి అవసరం ఇప్పుడేమొచ్చిందని ? ఇల్లు వెదుక్కుంటూ వచ్చి నాముందు తమ విచారమంతా వెళ్ళబోసుకోవాలని రూలేమైనా ఉందేమిటి ? మనుషులు ఇలా అబద్ధపు ముసుగులో ఎందుకు బతుకుతారో నా కర్థంకాదు.... అరె ! నేనూ ఓ అబద్ధపు ముసుగు చాటునే ఇన్నాళ్లూ బతికానుకదూ? ఆ సంగతి మరిచిపోయి అందర్నీ విమర్శించాను చూశావా ? బహుశా మనుషుల తత్వమే ఇంత కాబోలు !

"ఇంతకీ అబద్ధపు ముసుగు తొడుక్కోవలసిన అవసరం నీకేమిటి ?" అని నువ్వు ప్రశ్నిస్తావు అవునా ? చెబుతాను విను. పైకి చూడ్డానికి నా అంత అదృష్టవంతురాలు ఇంకెవరూ లేరేమో. నన్నంత సుఖంగా కనిపిస్తుంది మా సంసారం. జీవితంలో పొంద వలసినవన్నీ పొంది. తృప్తిగా, ఆనందంగా కాలం గడుపుతున్న గృహిణిలా కనిపిస్తాను నేను అందరికీ అవునుమరి.... పెద్దపేరున్న రచయిత భార్యని కదా ! "ఇద్దరు పిల్లలు, అత్తామామ, మరుదులు ఆడబడుచులు- అందరూ ఉన్న నిండుకుటుంబం ఈవిడికింకేం తక్కువ ?" అని అందరూ అనుకోవడంలో తప్పేముంది చెప్పు ? అలా అనుకునే నాకులేని విలువలన్నీ అంటగడుతున్నారు పత్రికల వాళ్ళిప్పుడు. క్రితంవారం ఒక పత్రికారచయిత మా ఇంటికి వచ్చి, మావారి ఫోటోలూ. మా కుటుంబసభ్యుల ఫోటోలూ. మా జీవిత

విశేషాలూ కావాలని అడిగాడు, మావారి గురించీ, మావారి సాహిత్య సేవ గురించీ ఫోటోలతో సహా ఒ వ్యాసం ప్రచురించాలట. ఆయన నాగురించి ఎంతగొప్పగా అంచనా వేసుకున్నాడనుకున్నావు? "నిజం చెప్పాలంటే ఆయన అంత గొప్పరచయిత కావడానికి మీరే కారణం. మీ సహకారం లభించకపోయినట్టయితే ఆయన అంత మంచిరచనలు చేయగలిగేవారు కాదు. ఇంటి బాధ్యతలన్నీ మీరు నెత్తిన వేసుకుని ఆయనకు కావలసినంత తీరికనూ, ప్రశాంతతనూ అయనకు అన్ని విధాలూ తోడ్పడ్డారు. అసలు నన్నడిగితే ఆయన కొచ్చిన పేరు, లభించిన బిరుదుల్లో సగం భాగం మీకూ చెందాలి. కాబట్టి మీ గురించి కూడా కొన్ని వివరాలు చెప్పండి రాసుకుంటాను..." అని ఇంకా ఏమేమో అన్నాడనుకో !

అంతావిని నాలోనేను పేలవంగా నవ్వుకున్నానంతే! అసలు నన్ను అలా పొగడొద్దనీ, నేను ఒకనాటకంలోని పాత్రధారిగా ఒక బాధ్యతగల గృహిణి, వాత్సల్యంగల తల్లి పాత్రలను నిర్వహించానే గానీ మనస్ఫూర్తిగా ఇందులో నేను చేసిందేమీలేదు. ఇప్పుడు ఆ నాటకానికి తెరపడిపోయింది కాబట్టి ఇకనుంచైనా నటించడం మానేసి మిగిలిన శేషజీవితాన్ని నా కోసం నేను గడపాలనివుంది. "అని చెప్పేయాలన్నంత ఆవేశం వచ్చింది ఆ సమయంలో, కానీ ఎలాగో తమాయించుకున్నాను. ఎందుకంటే అసలే అతను పత్రికా రచయిత. ఏకొస్త నోరు జారినా అదంతా పత్రికలకెక్కి కూర్చుంటుంది మరి.



అసలు పైకి కనిపించే నేను- నేనుకాదనీ, నా పెదాలమీద కనిపించే నవ్వు నిజమైన నవ్వుకాదనీ- ఇంతవరకూ నేను ఎవరికీ చెప్పలేదు. ఇప్పుడు కూడా ప్రాణస్నేహితురాలివిగనుక నీకొక్క దానికి తప్ప మరెవరికీ నా విషయాలు తెలియటం నాకిష్టం లేదు.

రాధా....ఓ విషయం చెప్పనా ?

నాలో ఇన్నాళ్ళుగా ఉన్న ఓర్పు ఇప్పుడు లేదు. నా మనసు ఏ విషయాన్నీ వినిసహించి వూరుకోవడంలేదిప్పుడు. కళ్ళుండీ చూడలేని నోరుండీ మాట్లాడలేని ఆపరిస్థితి ఇప్పుడు మారిపోయింది ఇప్పుడు నేను సర్వస్వతంత్రురాలిని. ఎవరికీ అణిగిమణిగి పడివుండ వలసిన అవసరం నాకు లేదు. నా మాటలు నీకు ఆశ్చర్యం కలిగి


స్తున్నాయి కదూ ? నిజమే వేరే ఎవరిముందైనా నేనిలా మాట్లాడితే నన్ను తప్పకుండా పిచ్చిదాన్నిగా జమకడతారు. కానీ ఎవరే మనుకున్నా నాకేం ఫరవాలేదు. నేనా మాటల్ని లెక్క-చేయను. నాకు ఆత్మంగురించి ఎలాంటి నమ్మకంలేదు. మనిషి ఒకసారి చనిపోయాడంటే ఇక అంతే- అతని కథ ముగిసిపోయినట్టే లెక్క-నా దృష్టిలో. అందులోనూ మావారి విషయంలో మరీనూ. ఎందుకంటే ఆయనకు తన జీవితం, తన సాహిత్యప్రపంచం తప్పమరోటి అక్క-ర్లేకపోయింది. పొరపాటున ఎవరైనా ఆయన లోకంలోకి ప్రవేశించినా నిర్దాక్షిణ్యంగా వాళ్ళను అవతలికి వెళ్ళ గొట్టి తనదారిలోతాను సాగిపోయేవారు. కన్నవాళ్ళకానీ, కట్టుకున్న పెళ్ళాంకానీ, తన పిల్లలుకానీ- ఎవరూ ఆయన జోలికి వెళ్ళ కూడదు. ఆయనదే ఓ ప్రత్యేకమైన ప్రపంచం !

అలా అని ఇంట్లోవాళ్ళకు స్వతంత్రం అంటే అదీలేదు. ఆయన మాట జవదాటకూడదు. ఒట్టికోపిష్టి. ఏక్షణంలో ఏం ముంచుకొస్తుందో అన్నట్టు అందరూ ఎప్పుడూ ప్రాణాలుగుప్పిట్లో పెట్టుకుని బతికేవాళ్ళం. తన కథల్లోనూ, నవలల్లోనూ స్త్రీని కుసుమ కోమలిగానూ, ఉన్నత వ్యక్తిత్వంగలసబలగానూ, సున్నితమనస్కు-రాలిగానూ చిత్రించే మనిషి తన భార్యవిషయంలో మాత్రం ఎందుకంత కఠినంగా ప్రవర్తించేవారో నాకిప్పటికీ అర్థంకాదు. ఆయన ఊహల్లోని కథానాయకులకు భార్య దేవతలాంటిదైతే స్వయంగా ఆయనకుమాత్రం భార్య ఒక బానిస ఆయన కోరినట్టు నడుచుకునే ఒక యంత్రం. ఈ విచిత్రాన్ని ఎక్క-డైనా చూశావా నువ్వు ?

నా జీవితం ఇలా కావడానికి కారణం ఎవరనుకొవు ? నేనే ! నేనే ఏరి కోరి ఎంచుకున్న జీవితం ఇది, స్వయంకృతాపరాధం. కనుకనే ఇన్నాళ్లూ నోరుమూసుకుని భరించాను. పెద్దవాళ్ళు కుదిర్చిన సంబంధమైతే బహుశా నా ఉక్రోషమంతా వాళ్ళమీద చూపివుండే దాన్నేమో కానీ వాళ్ళు వద్దంటున్నా వినకుండా నేనే నా భర్తని ఎన్నుకున్నాను కాబట్టి ఈ తప్పును ఎవరి మీదానెట్టే అవకాశం నాకసలే లేదు.

"అవునూ....అసలు ఆయన నీకెలా తారసపడ్డాడు ?" అని నువ్వు ప్రశ్నిస్తావు నాకు తెలుసు. చెబుతాను విను. "త్రిమూర్తి"





అన్న కలంపేరుతో రాజారావుగారు రాసే కథలూ, నవలలూ తెగ చదివేదాన్ని నేను. ఆయన రచనలంటే నాకు మహాపిచ్చి. అలా ఆరంభమైన నా పఠనాసక్తి ఆ తరువాత అభిమానంగా మారింది. ప్రతి రచన చదివినప్పుడూ విధిగా ఉత్తరాలు రాయడం అలవాటు చేసుకున్నాను. ముందుముందు కేవలం ఆయన రచనల గురించే ఉత్తరాలు రాసేదాన్ని. కానీ ఆ తరువాత నాకే తెలియకుండా నా మనసులోని భావాలన్నీ ఆ ఉత్తరంలో వ్యక్తం కాసాగాయి. ఆయన్నుంచి నాకు ప్రేమ సందేశం ఏదీ రాకపోయినా నా మనసు మాత్రం పిచ్చి ఆరాధనలో పడిపోయింది. చివరికి పెళ్ళిచేసుకుంటే ఆయన్నే చేసుకోవాలి అన్న నిర్ణయానికి వచ్చేశాను. అందుకే ఇంట్లోవాళ్ళు నా కోసం సంబంధాలు చూస్తున్నారని తెలియగానే ధైర్యంచేసి నా మనసులో మాట వాళ్ళకు చెప్పాను. మొదట్లో వాళ్ళు విరోధించారు. తొందరపడి నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని హిత బోధచేశారు. అప్పటికీ వినకపోతే బతిమాలారు. అయినా నేను నాపట్టు విడవలేదు. "అంతటి గొప్ప రచయితని పెళ్ళాడటంకంటే ఈ జన్మకు ఇంకేం అదృష్టం ఉంటుంది ? అని వాళ్ళనోళ్ళు మూయించాను.


ఇక లాభంలేదని తెలుసుకున్న మా నాన్న రాజారావుగారి ఇంటికి వెళ్ళి వాళ్ళ పెద్దవాళ్ళతో సంప్రదింపులు మొదలెట్టారు. మా వంశం, సంప్రదాయం అన్నీవాళ్ళకూ నచ్చడంతో పెళ్ళికి వాళ్ళు సులభంగానే అంగీకరించారు. పెళ్ళి జరిగిపోయింది. ఇక ఆరోజు నా సంతోషానికి అంతే లేకపోయింది. మంచి సంస్కారం గల ఈ ఇంటికి కోడలిగా వస్తున్నందుకు ఎంతో గర్వించాను. మంచిమంచి పుస్తకాలు చదవొచ్చనీ, ఎంతో జ్ఞానం సంపాదించు కోవచ్చనీ ఆశపడ్డాను.

కానీ ఈ ఇంట్లోకి అడుగుపెట్టిన మర్నాడే నా ఆశలన్నీ అడియాసలైపోయాయి. నేను ఊహించుకున్న సుందర స్వప్న మంతా కరిగిపోయింది. కట్టుకున్న గాలిమేడలన్నీ కూలిపోయాయి. ఎందుకంటావా ? ఆడవాళ్ళు పుస్తకాలు పట్టుకుని మగవాళ్ళతో సమానంగా ముందుగదిలో కూర్చోవడం ఆ ఇంటి సంప్రదాయానికే విరుద్ధమట ! పెళ్ళయిన ఆడది గుట్టుగా వంటింట్లో పడివుండడమే

వాళ్ళ ఆచారమట !

తన రచనల్లో స్త్రీలను ఎంతో అభ్యుదయ భావాలు కలవారుగానూ, ఆదర్శమహిళలుగానూ చిత్రించే రచయిత ఇంట్లోని స్త్రీల గతి ఇది. దీనివల్ల నా మనసుకు కలిగిన ఆఘాతాన్ని తట్టుకోడానికి కొన్ని నెలలే పట్టాయి నాకు. నేనూ నలుగురున్న ఇంట్లో పుట్టి పెరిగినదాన్నే కాబట్టి ఇంటిపనులు చేయడం నాకేమీ కొత్తకాదు. ఎటొచ్చీ ఆడది పూర్తిగా ఇంటిపనులకే అంకితమైపోవాలి అన్న వాళ్ళ అభిప్రాయమే నాకు సుతరామూ నచ్చలేదు. మా అత్తగారి సంగతి వదిలెయ్...ఆవిడ పాతకాలపు మనిషి అని మనసు సరిపెట్టుకోవచ్చు. కానీ మా ఆయన సంగతేమిటి ? ఒక కాలేజీ లెక్చరర్, అభ్యుదయ భావాలుగల రచయిత- అంత సంకుచితంగా ఆలోచించడం అనేది మరీ ఘోరంకాదూ ? రోజంతా ఇంటి చాకరీ, ఇంట్లోవాళ్ళ బాగోగులు చూడడం, ఆయనకు ఎప్పుడేది కావాలంటే అది అందించడం- వీటితోనే కాలం గడిచిపోయేది.


పొద్దున్న పొయ్యి మీదికెక్కిన కాఫీ తప్పాళాను మళ్ళీ కిందికిదించడం రాత్రి పడుకోబోయేముందే. బయటనుంచి ఎప్పుడు ఆర్డరు వస్తే అప్పుడు అన్నికిప్పులూ వెంటనే అందించాల్సిందే. అందులో ఏ కాస్త ఆలస్యం జరిగినా ఆయన సహించేవారుకాదు. చేతిలో ఏదుంటే అదే నా మీదికి విసిరికొట్టి వచ్చినవాళ్ళకు కూడా వినిపించేటంత గట్టిగా కేకలేసి నానా రభసా చేసేవారు. ఆయన స్నానానికి వస్తున్నారంటే పెద్ద గంగాళంనిండా వేణ్ణీళ్ళు సిద్ధంగా ఉండాలి. ఆ ఇత్తడి గంగాళంమీద ఏదైనా చిన్న మరక కనపడిందో ఇక ఆరోజు నాకు మూడిందన్నమాటే ! తళతళా తోమి అద్దంలా ఉండాలి. ఇక భోజనం సంగతి. ఆయన ఒక్కరూ ఎప్పుడూ భోజనం చేసి ఎరుగరు. తనకు అటూ ఇటూ ఎవరైనా కూర్చుంటేగానీ ఆయన డైనింగ్ టేబుల్ దగ్గరికి వచ్చేవారుకాదు. అసలు ఆ పూట భోజనానికి ఎంతమంది ఉంటారో తీరా వడ్డించే సమయందాకా ఎవరికీ తెలీదు. అప్పుడు కూడా ప్లేటునిండా పదార్థాలు వడ్డించాలి. ఇంతయినా ఆ ఇంటి ఇల్లాలు మొహం ముడుచుకో కూడదు. నవ్వుతూ కనిపించాలి. చూశావా ఎలా



ఉందో ? పోనీ ఇంతచేసినా ఓ చల్లని మాటైనా ఉందా ! ఊహుఁ... అది మాత్రం అడక్కు.

"మరి అలాంటి మనిషితో దాంపత్య జీవితం ఎలా వెంగ బెట్టావ్ ?" అని నువ్వు అడుగుతావని నాకు తెలుసు. అదీచెబుతాను విను. మా దాంపత్య జీవితం ఓ యాంత్రికమైన దినచర్యగా సాగి పోయింది అంతే. అందులో ప్రేమానురాగాలుగానీ, మధురాను భూతులుగానీ ఎప్పుడూ చోటు చేసుకోలేదు. ఆయన ఏ అర్థరాత్రో, అపరాత్రో తనరాతపని ముగించి పడకగదిలోకి వచ్చేవారు. అప్పటికి పనిపాటలతో అలిసిసొలిసిన నేను మంచినిద్రలో ఉండే దాన్ని. ఆకలిగొన్న మనిషి అన్నంమీదికి ఎగబడేలా ఆయన నా మీదికి ఎగబడేవారు. పోనీ అప్పుడైనా సున్నితంగా స్పృశించి, ప్రేమతో పలకరించి నన్ను నిద్రలేపితే నాకెంత సంతోషంగా ఉండేదో ! కానీ ఆయన అలా ఎప్పుడూ చేయలేదు. మొరటుదనం లోనే ఆనందం అనుభవించేవారు. ఆకాస్త శారీరకమైన ఆకలి తీరగానే తృప్తిగా పడుకుని నిద్రపోయేవారు. అలా నిద్రమత్తులో బలవంతాన భర్తకు ఒళ్ళప్పగించడంలో ఏ భార్యకైనా ఏం సుఖం ఉంటుంది చెప్పు ? అందుకే నాకసలు దాంపత్య సుఖం అంటేనే వెగటు పుట్టుకొచ్చింది. అయితే మనసుకు ఆనందం కలగనంత మాత్రాన శరీరం ప్రకృతి సహజమైన ధర్మాన్ని వీడదుగా ? కాబట్టి నాకు ఇద్దరు పిల్లలు పుట్టారు.

నేను కన్న అందమైన కలలన్నీ కరిగిపోగా- మనసు




చంపుకుని జీవచ్ఛవంలా నేనెందుకు బతికాననుకున్నావ్ ? ఇంటి పరువు ప్రతిష్ఠలు కాపాడడంకోసం. ఆయన గౌరవాన్ని నిలబెట్టడం కోసం. అటు కన్నవారికి నావల్ల అప్రతిష్ఠ రాకుండా చూసుకోవటం కోసం. బాగుందికదూ ? మన జీవితం మనకోసంకాదు: మన చుట్టూ ఉన్నవారికోసం.

ఓ సారి ఇలాగే ఎందుకో మనసుబాగా లేదు. ఈ బతుకు మీద రోతపుట్టింది. ఈ సంసారం అంటే విరక్తి కలిగింది. ఓ నాలుగురోజులు పుట్టింటికి వెళ్లొస్తానని చెప్పి అమ్మ దగ్గరికి పరుగెత్తాను. అమ్మతో నా బాధలన్నీ చెప్పుకుని "ఇక నేనా ఇంటికి వెళ్ళనమ్మా...ఆ మనిషితో కాపురం చేయడం నావల్లకాదు.

ఆడదంటే చులకనగా చూసేవాళ్ళతో నేను వేగలేను. నేనిక్కడే ఉండిపోతా. నా చదువు మళ్ళీ కొనసాగించి ఏదైనా ఉద్యోగం చేసుకుంటా" అన్నాను.

ఆలా అన్నానో లేదో అమ్మ పెద్ద గొడవ చేసేసింది. ఊరూ వాడా ఏకం చేసి అరుస్తూ "నువ్వసలు మతివుండే మాట్లాడుతున్నావా? పెళ్ళయిన దానివి లక్షణంగా కాపురం చేసుకోక చదివి ఉద్యోగం చేస్తావా ఉద్యోగం ? ఎవర్ని ఉద్ధరించడానికి ? ఏదో సరదాపడ్డావు కదా అని ఇంటర్‌దాకా నిన్ను చదివించడమే పెద్ద తప్పయిపోయింది. ఆ చదువును చూసుకుని ఇప్పుడు ఇంత మిడిసిపడుతున్నావన్నమాట. అయినా ఇదేం చోద్యమే. కట్టుకున్న




మొగుణ్ని గురించి ఇలా మాట్లాడ్డానికి నీకు సిగ్గులేదూ ? పైగా నువ్వే ఏరికోరి చేసుకున్న పెళ్ళాయే. ఆడపిల్లను ఓ ఇంటికి ఇచ్చారంటే ఇక అంతే. కష్టమైనా, సుఖమైనా ఆ ఇల్లే ఆమెకు సర్వస్వం నేను చేయడం లేదేమిటి మీ నాన్నతో కాపురం ? రెండో పెళ్ళని ఏనాడైనా విసుక్కోవడం నువ్వు చూశావా ? ఆయన అంత వయసు మళ్ళినవారని తెలిసి కూడా నోరుమూసుకుని పెళ్ళి చేసుకోలేదూ ? "ఆ కాలం వేరు" అంటావేమో ! ఇంతకీ ఇప్పుడు నీకొచ్చిన లోటేమిటి అంట ? అంత గొప్పపేరున్న మొగుడు, చక్కని పిల్లలు, మంచి మనసున్న అత్తామామలు....ముచ్చటైన కుంటుంబంమీది. పోనీ నీ ప్రకారమే చూసినా- నువ్వు భర్తను వదిలేసి ఇక్కడికొచ్చి ఉంటావనుకో. అప్పుడు నలుగురూ ఏమంటారు ? మేము వీధిలో తలెత్తుకు తిరగ్గలమా ? నీ చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళవుతాయా ? అని నన్ను పట్టుకుని దులిపేసింది.

సొంత తల్లే కూతురికష్టం అర్థంచేసుకోనప్పుడు ఇకనేనెవరితో చెప్పుకోను చెప్పు ? "ఎవరి దయాదాక్షిణ్యాలూ నాకక్కర్లేదు నేనే స్వతంత్రంగా జీవించగలను" అని అందర్నీ ఎదిరించి విడిగా ఉందామంటే అంత ధైర్యం నాలో లేదు. నా చదువు అందుకు సరిపోదుకూడా. ఎన్నోసార్లు నా నిస్సహాయత నన్ను పెరట్లోని నూతిదగ్గరికి నడిపించింది. కానీ నా ఇద్దరు పిల్లల పసిమొహాలు నీళ్ళల్లో కనిపించినట్టయి మళ్ళీ వెనక్కు వచ్చేసే దాన్ని "ఏమైనా సరే....ఇకనుంచి ఇలా పిరికిగా ఎప్పుడూ ప్రవర్తించను. నాపిల్లల

కున్నాను.

పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయితే నాకష్టాలు గట్టెక్కుతాయి. వాళ్ళయినా నా మనసును అర్థం చేసుకుని మసులుకుంటారు అన్న ఆశతో రోజులు గడపగలిగాను.... గడపడమేమిటి, బలవంతాన రోజులను నెట్టుకొచ్చాననుకో. కానీ అప్పుడూ నా ఆశ ఫలించలేదు. వాళ్ళ చదువులు, వాళ్ళ ఆటపాటలు, వాళ్ళ గొడవలు తప్ప వాళ్ళకింకేమీ అక్కర్లేకపోయింది. పెద్దవాళ్ళవుతున్న కొద్దీ వాళ్ళల్లో స్వతంత్ర భావాలు బాగాచోటుచేసుకుని తండ్రినే ఎదిరించే టత్రటి వాళ్ళయ్యారు. "వాళ్ళల్లా కావడానికి నువ్వేకారణం" అని ఆయన నామీద విరుచుకుపడడం ప్రారంభించారు. అదేదో సామెత చెప్పినట్టు పిల్లలు పెద్దవాళ్ళయితే నాకష్టాలు గట్టెక్కేమాట అటుంచి ఓ కొత్త కష్టంవచ్చిపడింది. "కరవమంటే కప్పకుకోపం– విడవమంటే పాముకు కోపం" అన్నట్టుగా అయింది నా పరిస్థితి. అబ్బాయి రఘు తండ్రిని మాటవరసకైనా సంప్రదించకుండా ఓ అమ్మాయిని పెళ్ళాడి వెంటబెట్టుకొచ్చాడు ఇంటికి. ఆరోజు ఇంట్లో ఓ పెద్దరాద్ధాంతమే జరిగిందనుకో. కానీ కొన్నాళ్ళకు అన్నీ సర్దుకుని ఆ అమ్మాయి అంటే నాకోడలు మా ఇంటివాళ్ళతో కలిసిపోయింది. ఇక నా కూతురు రేవతి సంగతి. కాస్త కలిగిన సంబంధం చూసి బాగానే పెళ్ళిచేశాం. కానీ ఆ వియ్యాలవారిది మరీ ఆశపోతుగుణం. ఎంత పెట్టినా ఇంకా ఏదో పెట్టలేదనే సాధింపు ఎప్పుడూ. ఈ విషయం ఆయన కెంతమాత్రం నచ్చలేదు. "పిల్లను మీ చేతుల్లో పెట్టాం. ఇక ఏం పెట్టినా పెట్టకపోయినా అంతా మీదే



బాధ్యత," అని ఓ ఉత్తరం ముక్కరాసి చేతులు దులిపేసుకున్నారు. ఆడపిల్లని కిన్నవాళ్ళం మరీ అంత దురుసుగా ఉంటే ఎలా చెప్పు ? నా మాటకు ఈ ఇంట్లో గడ్డిపోచంత విలువలేదని తెలిసినా మనసు ఉండబట్టలేక ఆయనకు ఎంతో నచ్చజెప్పిచూశాను "ఈ ఇచ్చిపుచ్చుకునే గొడవలో అమ్మాయి మనసు నొచ్చుకునేలా చేయకండి !" అని, కానీ ఆయన వింటేనా ? "నువ్వు నాకు నీతులు నేర్పేటంతటిదానివయ్యావన్నమాట !" అని ఎగిరెగిరిపడ్డారు. తనను ఏవేవో అనరాని మాటలు చెప్పి అవమానంచేసినట్టు పీలవుతూ ఇల్లంతా చిందులుతొక్కారు. దాంతో నేను నోరు మూసుకోక తప్పలేదు. అయినా నా ఇష్టప్రకారం ఎప్పుడు ఏది

జరిగింది గనుక ? దెబ్బతిన్న మనసుతో అలిసిన శరీరంతో యిద్దరులేక యీడుస్తున్న నా ఈ కాపురమే చూసేవాళ్ళ కళ్ళకు ఎంతో ముచ్చటైన సంసారం !


నాకు చివరగా మిగిలిన తృప్తి ఏమిటంటే అంత పట్టుదల, అంతకోపం, అంత కఠినమైన మనసుగల ఆ మనిషి- అంటే నా భర్త- ఏ జబ్బుతోనూ మంచంమీద పడకుండా చప్పున హార్ట్ ఎటాక్‌తో కళ్ళుమూయడం. ఇది చదివి నువ్వు నన్ను తిట్టుకుంటావేమో ! ఏ ఆడదీ తన భర్త గురించి ఇంత దారుణంగా ఆలోచించదుకదూ ? కానీ ఏం చేయనుచెప్పు? జీవితమంతా ఆయన చేత బాధపడీ పడీ నా మనసు మొద్దుబారిపోయింది. ఆడదానికి తన భర్తపట్ల సహజంగా ఉండే ప్రేమానురాగాలుకానీ, భక్తి, గౌరవాలు కానీ నాలోలేవు. ఆ భావాలన్నీ ఏనాడో చచ్చిపోయాయి.

అందుకే కాబోలు ఆయన పోగానే అన్నాళ్ళూ నేను గడిపిన ఖైదుజీవితం ముగిసినట్టూ, మనసుకు ఏదో స్వాతంత్ర్యం లభించినట్టూ అనిపించసాగింది. పసుపు కుంకుమలు పోగొట్టుకున్నందుకు ఓ వైపుబాధగా ఉన్నా- మరోవైపు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే అవకాశం లభించినందుకు ఆనందంగానూ అనిపించింది.

జీవితంలో ఎప్పుడూ తీరని కొన్ని చిన్నచిన్న కోరికలూ, సరదాలూ నాలో ఇంకా మిగిలివున్నాయి. అవేమిటంటావా ? ఆకాశాన్నంటే అలలతో ఉవ్వెత్తున లేచిపడే సముద్రాన్ని చూస్తూ ఒడ్డున ఉన్న ఇసుకలో నన్నునేను మరిచిపో[illegible]ర్చోవడం ; ఏ బాదరబందీ లేకుండా నాకు ఇష్టమైన పుస్తకాలు చదువుకుంటూ గదిలో ఒంటరిగా కాలం గడపడం, వంటింట్లో పొద్దస్తమానం ఇక మగ్గనలసిన అవసరం లేదు కాబట్టి నా కోడలు ఏది వండి పెట్టితే అది తిని హాయిగా కాలక్షేపం చేయడం: ఆఁ.... ఇంకో ముఖ్యమైన కోరిక ఏమిటంటే నేను తల్చుకున్నప్పుడు తల్చుకున్న చోటికి వెళ్ళిపోవడం : నా మనసుకు నచ్చినంత కాలం అక్కడ ఉండడం. నన్ను ఎవరూ దేనికీ అడ్డుచెప్పకూడదు. ఇవన్నీ తీరే కోరికలే నంటావా ? ఏమో చూడాలిమరి.

అసలిప్పుడు అన్నిటికంటే ముందు చేయవలసిన పని ఒకటుంది. అదేమిటో తెలుసా ? నాలాగే "అత్తవారిల్లు" అనే బందిఖానాలో మగ్గుతున్న నా కూతుర్ని అక్కణ్ణుంచి విడిపిం





చదం. "ఇంట్లో నిన్ను ఎవరేమన్నా ఖాతరు చేయకు. నీ భర్త ఒక్కడూ నిన్ను ప్రేమగా చూస్తేచాలు. ఒకవేళ అతనికి వాళ్ళ పెద్దవాళ్ళల్లాగా ఉబ్బుపిచ్చి ఉంటే నువ్వింక ఒక్కక్షణం కూడా అక్కడ వద్దు. నీ జీవితాంతం అణిగిమణిగి పడివుండవలసిన కర్మ నీకెంతమాత్రం లేదు. వెంటనే బయల్దేరి వచ్చేసెయ్. మా అమ్మ నన్ను అన్నట్టుగా నేను నిన్ను అనను. నా కళ్ళల్లో పెట్టుకుని కాపాడతాను. నిన్ను పై చదువులు చదివిస్తాను. నువ్వు నీ కాళ్ళ మీద నిలబడేలా నా శాయశక్తులా ప్రయత్నిస్తాను" అని నిన్ననే దానికి ఉత్తరం రాశాను.

నిజమే నాలాగా నా కూతురు కూడా బానిస బతుక్కి అంకితమయిపోకూడదని నా ఉద్దేశం. ఇది నాతోనే అంతమైపోవాలి. నా కూతురు నలుగురిలోనూ ధైర్యంగా తలెత్తుకు తిరగ్గలగాలి. నాలాంటి తల్లి తనకున్నందుకు ఎంతో గర్వించాలి. అప్పుడు నా జన్మకు కొంచెమైనా సార్థకత లభిస్తుంది.

ఏమంటావ్ రాధా....?

ఇప్పటికే చాలా రాసేశాను కదూ ? ఇక చాలిస్తాను. మనం కలుసుకున్నప్పుడు ఎలాగా మనసు విప్పి మాట్లాడుకుంటాం కదా? అయినా అంతవరకూ ఆగని నా మనోవ్యథను ఈ విధంగా ఉత్తరంలో వెళ్ళబోసుకుని నా మనసును తేలికపర్చుకుంటున్నాను. నీకు చాలా అనుకూలుడైన భర్త లభించాడు. మీ కాపురం కలకాలం సుఖంగా సాగిపోవాలనే నా కోరిక. క్రితంసారి నువ్వు మా ఇంటికి వచ్చినప్పుడు నాదీ నీలాగే సుఖసంసారం అని భావించావు కదూ ? నా అదృష్టాన్ని పొగిడావు కూడా కానీ అప్పుడు మా అత్తగారూ, ఆడబడుచూ పక్కనే ఉండడంతో నేను నోరు విప్పి ఏమీ చెప్పలేకపోయాను. ఇన్నాళ్ళుగా నా మనసులో పేరుకున్న భావాలన్నీ ఇప్పుడు కాగితం మీదికెక్కాయనుకో !

కానీ రాధా ఒకమాట.

ఇదంతా చదివి నువ్వుమాత్రం మనసు కష్టపెట్టుకోకు సుమా ! అంతా వెంటనే మరిచిపో. ఎందుకంటే నా జీవితచరిత్రలో ఆ అధ్యాయం ముగిసిపోయింది. ఇక కొత్త అధ్యాయం ప్రారంభం కావలసివుంది. జవాబు రాస్తావుకదూ ? ఉంటాను.

ఇట్లు
సి శకుంతల

1986 కై ఎదురు చూడండి

కొత్త సంవత్సరం వస్తోంది.
కొత్త ఆశల్ని మోసుకుని వస్తోంది
పాఠకులు కొత్త నిర్ణయాలు తీసుకుని...
కొత్త ఆశయాలు నింపుకుని...
కొత్త జీవితం కేసి ఎదురుచూసే
1986 వస్తోంది !!

1986 లో మీరాశిఫలాలు

కొత్త సంవత్సరంలో మీ వ్యక్తిత్వం
ఎలా అభివృద్ధి చెందుతుంది
మీ అదృష్టం ఎలా వుంటుంది.
మీరు తీసుకోవల్సిన జాగ్రత్తలు
విపులంగా చర్చించే...
జ్యోతి ష అనుబంధం—
ఫిబ్రవరి 86 జ్యోతి లో పాఠకులకి సమర్పిస్తున్నాం

"జ్యోతిషం మూఢనమ్మకం కాదు"

బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి గారి
వ్యాసం మరో ప్రత్యేక ఆకర్షణ.

హ్యూమరాలజి-36

ఇటీవల ప్రెస్ బిల్ గురించి మన రాష్ట్రమంతా తర్జన భర్జనలు జరిగాయ్ గానీ నిజంగా ప్రెస్ బిల్ వచ్చేస్తుందని ఎవరూ అనుకోలేదు.

అయితే హఠాత్తుగా "ప్రెస్ బిల్ తేవటం లేదు" అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చేరు ఎన్టీఆర్. కనుక ప్రెస్‌బిల్ రావటం తథ్యం అని అందరికీ తెలిసి పోయిందిప్పుడు. ఎందుకంటే "అవునంటే కాదనిలే- కాదంటె అవుననిలే- ఎన్టీఆర్ మాటలకూ అర్థాలెవేరులే అన్ననిజం మనకు అనుభవపూర్వకంగా తెలుసుకాబట్టి!

మన దేశనాయకులు మన దేశాన్ని ఏమంతగా అభివృద్ధి పరచలేక పోయి ఉండవచ్చు.

ఇప్పటికీ మనదేశంలో అధిక సంఖ్యాకులకు తిండికీ బట్టలకూ లోటు ఉండి ఉండవచ్చు. ఆకలిచావులు మనకు కనిపించే రోజువారీ దృశ్యాలయి ఉండనూ వచ్చు. కాని మన దేశంలో పుష్కలంగా లభిస్తోన్న వస్తువొకటుంది. అది స్వేచ్ఛ!

వాక్‌స్వాతంత్ర్యం! పత్రికా స్వాతంత్ర్యం - ఇవి మన ప్రాథమిక హక్కులు!

వీటిని హరించే హక్కు ఎవరికీ లేదు. (ఎన్టీఆర్‌తో సహా)

ఒకవేళ ప్రెస్‌బిల్ వస్తే - పరిస్థితులెలా ఉంటాయో ఊహించి చేసిన రచన ఇది! ఈ ఊహ తప్పు కావచ్చు! నిజమూ కావచ్చు!

తప్పయితే దీనిని హాస్యరచనగా భావించండి! నిజమయితే........ మాత్రం నిజంగా ట్రాజెడీయే!

★ ★ ★

ఆరోజు నుంచే ప్రెస్ బిల్ అమలులో కొచ్చింది.

యర్రంశెట్టి శాయి

ప్రెస్ బిల్ వస్తోంది! వస్తోంది!

కాలనీ వాళ్ళందరం తెల్లారు జామున అయిదుగంటలకే లేచి రడీ అయిపోయి ఆరుగంటల కల్లా వేదికదగ్గరకు చేరుకున్నాం!

'ప్రెస్ బిల్'ని ప్రభుత్వం బలవంతంగా అమలు జరపటం ప్రారంభిస్తోందని తెలిసి మా కాలనీలో అందరం పేపర్ కొనడం మానివేశాం. ఎందుకంటే ఏ పేపర్ లోనయినా ఒకటే న్యూస్ ఉంటుందనీ, అంచేత అందరూ కలిసి ఒకటే పేపర్ కొని అయిదునిముషాలు అందులో న్యూస్ చదివితే సరిపోతుందనీ గోపాల్రావ్ మాకు సలహా ఇచ్చాడు. గోపాల్రావ్ జర్నలిస్ట్ కనుకా, ప్రెస్ బిల్ గురించీ వార్తాపత్రికల గురించీ, అతనికి తెలిసినంతగా మాకు తెలీదు గనుక- మేము ఆ సలహాను ఫాలో అయిపోయాము.

మరికాసేపట్లో గోపాల్రావ్ వాళ్ళ పత్రికాఫీస్ నుంచి "ఈక్షణం" దిన పత్రిక కాపీ ఒకటి తీసుకొచ్చాడు.

వేదిక మీదనిలబడి పత్రిక చదవడం ప్రారంభించాడు.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థాపించిన రికార్డ్. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలనుంచి వచ్చిన అర్జీలన్నిటినీ పరిష్కరించడం జరిగింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించినంత వరకూ ఎలాంటి సమస్యలూలేవు. ఇది ప్రపంచ చరిత్రలోనే అపూర్వం! ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి ప్రభుత్వాధికారులకూ ప్రజలకూ తమ అభినందనలు తెలియజేశారు. అంతే కాదు 164 వ సారిగా తను మళ్ళీ ప్రజల సేవకు అంకిత మవుతున్నానని తెలియజేశారు-"

అందరూ తప్పట్లుకొట్టారు.

మా ముందు కూర్చున్న ఆడాళ్ళంతా సంబరపడిపోయారు.

"నేన్చెప్పలేదూ?అన్నగారికి దైవాంశ ఉందనీ ! అందుకే పదవిలోకొచ్చిన సంవత్సరంలోనే ప్రజల సమస్యలన్నీ తీర్చేశారు-" అంది సావిత్రమ్మ.

"అవును మరి ! అన్నగారు ఎంత గొప్పవారుకాపోతే అలా అన్నివందల సార్లు మన సేవకి అంకితమయిపోతు న్నారు? ఇంతకుముందు బోలెడుమంది ముఖ్యమంత్రుల్ని చూశాం- సంవత్సరాల తరబడి ముఖ్యమంత్రిగా ఉన్నాళ్ళు, నెల కోసారి మారిపోయేవాళ్ళూ,వారానికోసారి మారిపోయేవాళ్ళూ- మరి ఇందరిలో ఏ ఒక్కరయినా ఇలా ఇన్నిసార్లు ప్రజా సేవకి అంకితమయారా?" అంది మా కల్చరల్ సెక్రటరీ పార్వతిదేవి.

వాళ్ళమధ్యలో కూర్చుని వాళ్ళ మాటలు వింటూన్న ఓ పాపఠక్కున వాళ్ళమాటలకు అడ్డుపడింది.

"మమ్మీ, మమ్మీ! అంకితమవటం అంటే ఏమిటే?"

వాళ్ళిద్దరికి ఏం చెప్పాలో తెలీక మొఖాలు చూచుకున్నారు.

"అంకితమవటం అంటే- అంటే- అదే- జీవితం ధారపోయటం అన్న మాట !"

"ధారపోయటం అంటే ఏమిటి ?"

"నోర్మూసుకోకాసేపు"

"అసలు ఎందుకే అలా ధారపోయ టం?" మళ్ళీ అడిగిందాపిల్ల.

"ఎందుకేమిటి! మంచివాళ్ళూ గొప్ప వాళ్ళూ అలా ధారపోస్తారన్నమాట!"

"మరిపునరంకితం అంటే ఏమిటే?"

"అంటే మళ్ళీ ధారపోయటం అన్న మాట్ళ, ఎందుకే అన్నిసార్లు ధారపోయ టం? నోర్మూసుకోకాసేపు" ఆ పిల్ల కాసేపు నోరు మూసుకుంది.

"ధారపోయటం అంటే ఏమిటి ?" మళ్ళీ అడిగింది,

"అంటే మనకి సహాయంచేయడానికే బ్రతకటం అలాచేస్తే చాలా గొప్పవాళ్ళ న్నమాట !"

"మరి డాడీ కూడా ఎందుకు అంకిత మవ్వరు?"

"ఛస్ ! అది ఎన్టీఆర్ లాంటి గొప్ప వాళ్ళే చేయగలరు! మీ డాడీలాంటి వాళ్ళు చేయలేరు-"

"ఎన్టీఆర్ మనకి ఏం సహాయాలు చేశాడు మమ్మీ?"


"పిచ్చివాగుడు వాగకు ! బోలెడు చేశారని పేపర్లోరాయలేదూ?"

"మరిమనం మాస్కూల్లో డొనేషన్ కట్టనవసరం లేకుండా సహాయం చేయ రెందుకని ?"

"నోర్మూసుకుంటావా లేదా?" కసురు కుంది సావిత్రమ్మ. ఆ పిల్లనోర్మూసు కుంది.

రెండోవార్త చదవసాగాడు గోపాల రావ్.

"రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలన్నీ తగ్గిపోయినందుకు ఆంధ్ర ప్రదేశ్ పౌరులహర్షం !" హైద్రాబాద్ బాగ్ లింగంపల్లిలో ఒక సింగిల్ రూమ్ క్వార్టర్స్‌లో జరిగిన బ్రహ్మాండమయిన బహిరంగసభలో లక్షలాది ప్రజల ప్రసంగం ! ప్రెస్‌బిల్ వచ్చి ఒక్క రోజులో అన్ని వస్తువులధరలూ సగానికి పైగా తగ్గించి వేయగలిగిన ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ప్రజలు తమకృతజ్ఞతలు



తెలియజేశారు-"

ఆవార్తకు ఎంచేతో ఎవరూచప్పట్లు కొట్టలేదు.

"ఒకవేళ ఆ మీటింగ్ జరిగిన చోట ధరలు తగ్గాయేమో" అంది భారతీదేవి సావిత్రమ్మతో.

"అవును అక్కడ తగ్గే ఉంటాయ్. కాపోతే అన్నిలక్షల మంది ఎందుకు అబద్ధాలు చెప్తారు?"

గోపాల్రావ్ మళ్ళీ చదివాడు.

"నగరంలోని నిర్భయనగర్ కాలనీలో జరిగిన మరో చరిత్రాత్మకమయిన సభలో కాలనీకి చెందిన అనేకమంది గృహిణులు ఆడపడుచులు కూడా అకస్మాత్తుగా ధరలు తగ్గిపోయినందుకు ప్రభుత్వాన్ని మెచ్చుకుంటూ ప్రసంగాలు చేశారు. సభ ఆఖర్లో ఆ సభకు అధ్యక్షత వహించిన శ్యామ్రావ్ గారు మన ముఖ్యమంత్రి అవతార పురుషుడనీ అందుకే అలా ధరలు తగ్గించగలిగారనీ అన్నారు-"

ఆవార్తతో పెద్ద ఎత్తున కలకలం బయల్దేరింది అందరిలోనూ.


"మన కాలనీలో సభ ఎప్పుడు జరిగింది?" ఆశ్చర్యంగా అడిగాడు రంగారెడ్డి శాయిరామ్ వంక అనుమానంగా చూస్తూ.

"అబ్బే- నాకేం తెలీదు! నేనేం మీటింగ్ పెట్టలేదునిన్న-" అన్నాడు శాయిరాం ఖంగారుగా.

"అయ్యో! మనం ఎప్పుడన్నామలా? అసలు ధరలు తగ్గిందెక్కడ? పైగా పాలధర ఇవాళనుంచే మళ్ళీ పెరిగిందని మిల్క్‌బూత్‌వాడు ఇరవై పైసలు ఎక్స్ట్రా వసూలు చేశాడు కదా!" అంది పార్వతీదేవి.

"డియర్ ఫ్రెండ్స్!" అన్నాడు గోపాల్రావ్ "మన కాలనీలో ఈ సభ జరగలేదని మనందరికీతెలుసు! అయినా ఈ న్యూస్ ఇలా రాశారంటే కేవలం ఆ శ్యామ్రావ్‌గాడి పనేనని నాకు అనుమానంగా ఉంది-"

"అనుమానంగా ఉంటే ఇంకా ఆలస్యం ఎందుకు? వాడింటికెళ్ళి- బయటకు పిలిచి గిటార్‌వాయిస్తే సరిపోతుంది కదా-" అన్నాడు మా కాలనీలో వెయిట్ లిఫ్టర్ వివిన్‌పాల్!



అప్పటికప్పుడే అందరం కలిసి ఊరేగింపులాగా శ్యామ్రావ్ ఇంటిదగ్గరకు నడిచాము. శ్యామ్రావ్ ఇంటి బయట ఇద్దరు పోలీసులు తుపాకులు పట్టుకూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. మమ్మల్ని చూడగానే తుపాకులు చేతిలోకి తీసుకుని పొజిషన్‌లో నిలబడ్డారు.

మాకు పరిస్థితి అర్థమయిపోయింది.

"శ్యామ్రావ్‌గారూ-" పిలిచాడు శాయిరామ్. శ్యామ్రావ్ హడావుడిగా చొక్కా వేసుకుంటూ బయటికొచ్చాడు.

"ఏమిటి- ఇంతమంది వచ్చారు?" అనడిగాడు ఏమీ తెలియనట్లు.

"మీరు నిన్న మన కాలనీలో ఏదో సభ జరిపారట- దాన్నిగురించి తెలుసుకుందామనీ!" అన్నాడు రంగారెడ్డి వెటకారంగా.

"అదా- అదీ- జరిగింది! మా ఇంట్లోనే-" అన్నాడతను.

"అలాగా- సభకు వచ్చిన జనం మీ ఆవిడా, మీ అబ్బాయ్, మీ కోడలూ అయియుంటారు! అవునా?"

"లేదు ఆ చివరింటి ముసలమ్మ కూడా వచ్చింది-"

మా కాలనీ బాడీబిల్డర్, వెయిట్ లిఫ్టర్ ఛటుక్కున శ్యామ్రావ్ చొక్కా పట్టుకున్నాడు.

"అలాంటప్పుడు అది కుటుంబసభ అని రాసుకోక కాలనీసభ అని ఎందుకు రాయించావు?"

పోలీసులు ఛటుక్కున రైఫిల్ పైకెత్తి గాలిలోకి రెండు రౌండ్లు కాల్చారు. దాంతో మేము పాల్‌ని వెనక్కు లాగేయక తప్పలేదు.

"కాలనీ సభ్యులారా! ఇదంతా ప్రభుత్వం పన్నిన కుట్ర! మన శ్యామ్రావ్ వాళ్ళదగ్గర ఏ పాతికో పరకో లంచం తిని ఇచ్చిన స్టేట్‌మెంట్ అది! అంచేత మనంఇవాళే మరో స్టేట్‌మెంట్ తయారు చేసి ధరలగురించిన నిజానిజాలు అన్ని పత్రికల్లోనూ ప్రచురింప జేద్దాం!" అన్నాడు శాయిరామ్.

అందరం మళ్ళీ వేదికదగ్గరకెళ్ళి ఓ తీర్మానం తయారుచేసి దానిని పత్రికాఫీసుకి పంపిచే బాధ్యత రంగారెడ్డి గోపాల్రావ్‌లమీద పెట్టాం!

ఆ తరువాత పేపర్లో వార్తలన్నీ మిగతా రాష్ట్రాల్లో ప్రజలు ఎన్ని అవస్థలు పడుతోందీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత అవకతవకగా పరిపాలిస్తోందీ- వీటి గురించినవే!

సరిగ్గా అప్పుడే మా కాలనీ తాలూకు కుర్రాడొకడు పరుగుతో మా దగ్గరకొచ్చాడు.

"అంకుల్- మా మమ్మీ మిమ్మల్ని అర్జంటుగా పిలుచుకు రమ్మంటోంది-" అన్నాడు రంగారెడ్డి శాయీరామ్‌లతో.

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు శాయీరామ్.

"మా పక్కింట్లో తాతగారు ఉరివేసుకుని చచ్చిపోయారట-"

అందరం ఆదరా బాదరా పరిగెత్తాం. ఆ కుర్రాడితల్లి భయంగా ఇంట్లోనుంచి బయటికొచ్చింది. ఆమెవెనుకే ఏడుస్తూ ఓ ముసలమ్మ బయటికొచ్చింది.


"ఆ ఇల్లేనండీ! పొద్దున్నుంచీ చడీ చప్పుడూ లేకపోతేనూ తలుపు తోసి చూశాను. లోపల ఉరేసుకుని వేలాడుతూ కనిపించారు- పాపం ఈ మామ్మగారు పస్తులుండలేక వాళ్ళమ్మాయి ఇంటికెళ్ళి ఇప్పుడే బియ్యం అప్పుగా తెచ్చుకున్నారు.

నేనూ, శాయీరామ్, రంగా.రెడ్డి చప్పున ఆ ఇంట్లోకి నడిచాము. ముసలాయన శరీరం తాడుకి వేలాడుతూనేఉంది

టేబుల్‌మీద ఓ కాగితం పేపర్‌వెయిట్‌కింద కనబడుతోంది.

నేను త్వరగా ఆ పేపర్ తీసుకుని చూసాను.

"రిటైర్ అయి సంవత్సరం దాటినా ఇంకా నాకు పెన్షన్ రాలేదు. ప్రభుత్వానికి ఎన్నో అర్జీలు పెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. తినడానికి తిండి కూడా లేని పరిస్థితుల్లో- నా జీవితాన్ని





అంతం చేసుకోవాల్సి వస్తోంది. నా చావుకి ముమ్మాట్లా ప్రభుత్వానిదేబాధ్యత"

ఆ పేపర్ తీసుకెళ్ళి బయట అందరికీ గట్టిగా చదివి వినిపించాను.

"మరి పేపర్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క అర్జీగానీ, ఫైలుగానీ, కేస్‌గానీ పెండింగ్‌లో లేదనిరాశారేమిటి?" అడిగింది రాజేశ్వరి కోపంగా.

మేము ఆ తర్వాత కార్యక్రమం నిర్వహించడానికి బయల్దేరాం.

మర్నాడు పేపర్లో వచ్చిన వార్తలు చూసేసరికి మాకు మతిపోయినట్లయింది.

"నిర్భయినగర్ కాలనీలో— ఓ వృద్ధుడు కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసింది. అదీగాక అతని మానసిక స్థితి సరిగ్గాలేదని కూడా తెలుస్తోంది. అతను మాజీప్రభుత్వోద్యోగి. పోలీసులు శవాన్ని మార్చురీకి పంపించారు"

దానికిందే మరోవార్త,

"ధరలను ప్రభుత్వం అదుపులో పెట్టిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్భయినగర్ కాలనీలోనే జరిగిన మరో ఊరేగింపు శ్యామల్రావ్ ఇంటికి వెళ్ళినప్పుడు ఆనందుత్సాహాలు పట్టలేక ఇరువురు పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. అందరూ మూక ఉమ్మడి నృత్యాలు జరిపాక ఆ ఊరేగింపు ప్రశాంతంగా ముగిసింది!"

"ఇది టూమచ్ అన్యాయం ఉన్నాయి-" అన్నాడునిసార్.

"మనంధరలు తగ్గినందుకు నృత్యాలు చేశామా? ఏడుపొచ్చినా సంతోషం వచ్చినాపాటలు పాడుతూడాన్సులు చేయడానికి ఇదేం సినిమానా?" అంది పార్వతిదేవి ఉక్రోషంగా.

"మనం వూరుకుంటే లాభంలేదు. ఈ వార్త అబద్ధమని మరో పేపర్‌స్టేట్‌మెంటివ్వాలి!" అంది రాజేశ్వరి.

"దానిని మాత్రం ఎవరు పబ్లిష్ చేస్తారు?"

ఎవరికీ ఏం చేయడానికి తోచలేదు. మేము మాట్లాడుతూండగానే పోలీస్‌వాన్ ఒకటి వేగంగా వచ్చిమాకు సమీపంగా

ఆగింది. అందులో నుంచి ఇనిస్పెక్టరూ ఇద్దరు కానిస్టేబుల్స్ దిగారు.

"ఇక్కడ 'ఈక్షణం' దిన పత్రిక ఛీఫ్‌రిపోర్టర్ గోపాల్రావ్ ఎవరు?"

"నేనే" అన్నాడు గోపాల్రావ్.

"నిన్ను అరెస్ట్ చేస్తున్నాను-"

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు గోపాల్రావ్.

"కొన్ని వార్తలు సెన్సార్ ఆఫీస్ అనుమతిలేకుండా పబ్లిష్ చేసినందుకు"

"ఏమిటా వార్తలు?"

ఇనిస్పెక్టర్ పేపర్ తీసుకుని గట్టిగా చదివాడు.

"నిర్భయనగర్ కాలనీలో మెదడు వాపువ్యాధి! ఆరుగురు పిల్లలు మృత్యువుతో పోరాటం జరుపుతున్నారు. కాలనీలో యధేచ్ఛగా తిరుగుతున్న పందులవల్ల ఈ వ్యాధి మరికొంతమందికి కూడా సోకే అవకాశం ఉంది" ఇది ఎవర్నడిగి రాశారు?"

"ఇందులో అడగాల్సిందేముంది? మా కాలనీకొచ్చి ట్రీట్ చేసిన డాక్టర్ల చెప్పిందే రాశాను-"

"డాక్టర్లెవరయ్యా చెప్పటానికి! గవర్నమెంట్ చెప్పాలి- వాళ్ళకేం జబ్బా! ప్రెసిడెంట్ అమల్లో ఉన్నప్పుడు అన్ని విషయాలూ గవర్నమెంటే చెప్తుంది! తెల్సిందా?"

"తెల్సిందండీ"

"అసలు ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి అంటు వ్యాధులూ లేవనీ, ప్రభుత్వం అన్ని జబ్బులనూ పూర్తిగా నిర్మూలించేసిందనీ ప్రభుత్వం నిన్నే స్టేట్‌మెంటిచ్చింది! నువ్వేమో ఇవాళ మెదడు వాపు



వ్యాధి ఉందని రాస్తావా ?"

"నిజంగానే ఉందికదాని-"

"పిచ్చివాగుడు వాగకు- ఉన్నవన్నీ రాసేస్తే ఇంక ప్రెస్‌బిల్ ఎందుకు, మేమెందుకు ? ఏమేం నిజాలను- ఏమేం అబద్ధాలు రాయాలో గవర్నమెంట్ ఒక పట్టిక జారీచేసింది- మీ పత్రికకు చేర లేదా అది ?"

"లేద్సార్-"

ఇనిస్పెక్టర్ జేబులోనుంచి ఓ పట్టిక తీసి గోపాల్రావ్‌కిచ్చాడు. మేమంతా గోపాల్రావ్ చుట్టూ మూగిచదివాం.

1) రాష్ట్రంలో ఎక్కడ అయినా ఎలాంటి వ్యాధులయినా వ్యాపించినప్పుడు ఆ విషయం దాచి- ఆ బాధితులందరూ పెళ్ళిలో విషపూరితమయిన విందు భోజనం చేసినందున అస్వస్థులయారని రాయవలెను.

2) ఎవరు సమ్మెలు చేసిననూ ఆ విషయం దాచి- ఆయా ఉద్యోగులు లేక కార్మికులు సాంస్కృతిక వారోత్సవాల్లో పాల్గొనుచున్నారని వ్రాయవలెను.

3) పోలీసు కాల్పులను, లాఠీ చార్జీలనూ, బాష్పవాయుప్రయోగాలనూ- ఏ పరిస్థితిలోనూ రాయకూడదు.

4) ఆకలి చావులను స్వల్పమార్పులు చేసి అజీర్ణవ్యాధితో మరణించినట్లు వ్రాయవలెను.

ఇలా చాలా పెద్ద లిస్ట్ కనిపించింది.

'ఇది టూమచ్ అన్యాయం ఉన్నయ్' అన్నాడు నిసార్ మళ్ళీ.

"పిచ్చిమాటలు మాట్లాడితే నిన్ను కూడా అరెస్టు చేస్తాం!" అన్నాడు ఇనిస్పెక్టర్ నిసార్‌ని కోపంగా చూస్తూ.

"అచ్చా! నేను నమాజ్‌కు పోతున్నయ్-" అనేసి అర్జంటుగా నమాజ్‌కెళ్ళిపోయాడు నిసార్. పోలీసులతో వాదిస్తే ఏం జరుగుతుందో వాడికి అనుభవ పూర్వకంగా తెలుసు.

ఇనిస్పెక్టర్ పేపర్లో మరోవార్త చది

వాడు బిగ్గరగా.

"అసెంబ్లీ దగ్గర జర్నలిస్టులపై పోలీస్ లాఠీఛార్జి–" ఇదెవర్నడిగిరాశావ్'

"చూచి రాశానండీ!"

"చూచి రాయమని ఎవరు పర్మిష నిచ్చారు నీకు?"

"ఎవ్వరూ ఇవ్వలేదు-"

"సరే- పదముందు స్టేషన్‌కి-"

"ఓసారి మా పత్రికాఫీస్‌కి ఫోన్‌చేసి మా ఎడిటర్‌గారితో మాట్లాడి వస్తాను-"

"ఎందుకు?"

"నన్ను జామీనుమీద విడిపించడా నికి!"

"మీ ఎడిటర్నే లాకప్‌లో పడేశాము. ఇంక నీకు జామీనేమిటి- పద-"

"అదేమిటి మా ఎడిటర్ని ఎందుకు అరెస్ట్ చేశారు?"

"ఇవాళిటి పేపరులో మా ఆదేశాల ప్రకారం ముఖ్యమంత్రి ఫోటోవేసి పొగడ్తల దండకం రోజుకొక కవిత రాయించాలి. ప్రభుత్వం వల్ల సహాయాలుపొంది లక్షాధికారులయిన కోట్లమంది ప్రజల ఇంటర్వ్యూలు ఫోటోలువేయాలి- ఇవేమీ చేయలేదు మీ పేపరు–"

గోపాల్రావ్ ఏమీ మాట్లాడలేదు.

"పద– వాన్ ఎక్కు–" అన్నాడు ఇనిస్పెక్టర్. గోపాల్రావ్ వాన్ ఎక్కక తప్పలేదు. అతనిభార్యా పిల్లలూ ఏడుస్తూ వాన్‌దగ్గర నిలబడ్డారు. వాన్ వెళ్ళిపోయింది.

రెండ్రోజుల తర్వాత మేమంతావెళ్ళి గోపాల్రావ్‌ని జామీనుమీద విడిపించాము. తీరా గోపాల్రావ్ బయటకొచ్చేసరికి అతని వళ్ళంతాబాండేజీలు కనిపించినయ్


"ఏమిటిది? ఏంజరిగింది?"

అడిగాడు శాయీరామ్ ఆశ్చర్యంగా.

"జర్నలిస్టులమీద లాఠీచార్జీ చేసినట్లు రాశానని నన్నూ, మా ఎడిటర్నీ దావ గొట్టారు!"

"దసీజ్ టూ మచ్- వెంటనే ప్రధాన మంత్రికి టెలిగ్రాం ఇద్దాం-" రంగా రెడ్డి.

"అలాకాదు- గోపాల్రావ్‌ని బాండేజీలతో ఫోటోలు తీసి రాజీవ్‌గాంధీకి



పంపితే బుజువులతో పంపినట్లుంటుంది" అన్నాడు చంద్రకాంత్.

అప్పటికప్పుడు ఫొటోలుతీసి పార్సెల్ రాజీవ్‌గాంధీకి పంపించాము. కానీ మర్నాడు పేపర్ చూస్తూనే మా మొఖాలు వాడిపోయాయ్.

"న్యూస్‌పేపర్‌కి చెందిన ఎడిటరూ, చీఫ్ రిపోర్టరూ నిన్న పోలీస్ స్టేషన్ దగ్గర జరిగిన స్కూటర్ ప్రమాదంలో గాయపడినట్లు పోలీస్‌లు తెలియజేస్తు న్నారు-"

మరో రెండురోజులు గడిచాయి.

మేమందరం కాలనీ మధ్యలోకూర్చుని కొన్ని గాలివార్తల గురించి చర్చించు కొంటుండగా గోపాల్రావ్ వారపత్రిక తాలూకూ వాన్‌లో హడావుడిగా వచ్చా డక్కడికి "పదండి-త్వరగా! ఇక్కడికి దగ్గర్లోనే హరిజన గూడెం మీద పక్క ఊరి వాళ్ళు దొమ్మీజరిపి చాలా దారు ణాలు చేశారంట! న్యూస్ తీసుకొద్దాం!" అందరం వాన్ ఎక్కాం, గంటసేపట్లో ఆ ఊరు చేరుకుంది మావాన్. పోలీసులు ఊరిబయటే వాన్ ఆపేసారు.

"న్యూస్ పేపర్‌నుంచి" అని చెప్పాక లోపలకు వెళ్ళనిచ్చారు. హరిజనులఇళ్ళు చాలా కాలిపోయినయ్. చాలామంది ఆ మారణకాండకు బలిఅయిన వారి చుట్టూ కూర్చుని ఏడుస్తున్నారు. పోలీసులు, ప్రభుత్వాధికారులతో చాలా హడావుడిగా ఉందాప్రాంతం. న్యూస్ అంతా చూచి నది చూచినట్లు రాసుకుని, కొన్ని ఇంటర్ వ్యూలు రికార్డ్ చేసుకున్నాక అందరం తిరిగి వచ్చాం మళ్ళీ. మర్నాడు 'ఈ నాం' పేపర్ చూసేసరికి మాకు నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు.


"నగరానికి దగ్గరగా ఉన్న హరిజన వాడలో జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో అనేక ఇళ్ళు దగ్ధమయాయ్. అనేకమంది హరిజనులు నిరాశ్రయులయారు. అయితే ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకుని సేవలు చేసేసింది. వారిప్పుడు ఎంతో హాయిగా ఉన్నారు-" అని ఉంది అందులో ఆ వార్త పక్కనే ఒక ఫొటో వేశారు. ఆ హరిజనవాడకు చెందిన ఓ అయిదేళ్ళ పిల్ల చిరునవ్వు నవ్వుతోంది కెమెరావేపు చూస్తూ. దాని కింద ఇలా రాసి ఉంది.

"హరిజనవాడలో అందరూ ప్రభుత్వ సహాయానికి ఎంతో ఆనందంతో చిరు నవ్వులు చిందిస్తోన్న దృశ్యం-"

"వరంగల్ అడవుల్లో నక్సలైట్లు అని అనుమానింప బడుతున్న కొంతమంది నిన్నరాత్రి పొరబాటున తమని తామే కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీస్ వర్గాలు తెలియజేస్తున్నారు. ఇలా ఆత్మహత్యలు చేసుకోవటం చట్టవిరుద్ధ మనీ, ఆత్మహత్యలు చేసుకున్న వారిని అరెస్ట్ చేయడం జరుగుతుందనీ పోలీస్ కమీషనర్‌గారు -హెచ్చరిస్తున్నారు"

రాన్రాను మన రాష్ట్రంలో ఏం జరుగు తున్నదీ, ఎవ్వరికీతెలియకుండా పోయింది ఓ సారి వారం రోజులపాటు బస్సులు నడవకపోవటం చేత అందరం ఆఫీసులు మానివేయాల్సి వచ్చింది.

పేపర్లో చూస్తే అదనంగా బోలెడు బస్సులు హైద్రాబాద్‌లో నడుపుతున్నందు వల్ల ప్రజలకు చాలా మేలు చేకూరినట్లు అనేకమంది ప్రభుత్వాధికారులు స్టేట్



మెంట్ ఇచ్చారు. వారం రోజులు నుంచి నీళ్ళ సప్లయ్ ఆగిపోయింది. ఆవిషయం ఎవరికి రిపోర్ట్ చేసినా ఉపయోగం లేక పోయింది. రెండు రోజులపాటు సిటీలో ఎలక్ట్రిసిటీ లేకుండా పోయింది.

నగరంలో వెన్నెల ఎక్కువగా లభ్యమవుతున్న కారణంగా ప్రజలు విద్యుచ్ఛక్తి వాడకం తగ్గించాలని పేపర్లో మరో అధికారి స్టేట్‌మెంట్ కనిపించింది.

కొత్త పన్నులు విధించమని ప్రభుత్వాన్ని కోరుతూ చాలా మంది ప్రజలు అనేక పట్టణాల్లో ఊరేగింపులు జరిపి వినతి పత్రాల్ని గవర్నర్‌కు అందించారుట ప్రజలకోరికమేరకు మరో రెండు రోజులు తర్వాత ప్రభుత్వం కొత్త పన్నులు విధించింది. కొత్త పన్నులు విధించినట్లు ప్రకటన వెలువడిన రోజు హైద్రాబాద్‌లోని కొన్ని కోట్లమంది ప్రజలు లారీల్లో తిరుగుతూ, బాణాసంచా కాలుస్తూ ప్రభుత్వాన్ని అభినందించారుట!

మరో రోజు రాష్ట్రంలోని ప్రజలంతా అన్ని ఊళ్ళల్లోనూ ప్రదర్శనలు జరిపి అసలు ఎలక్షన్లు రద్దుచేయాలనీ ఇప్పటి ప్రభుత్వం కేంద్రానికి అనుమతి కోసం పంపించింది! రాష్ట్రానికిచెందిన దొంగలంతా తాము మారి పోయామని ప్రభుత్వానికి చెప్పి దొంగతనాలు చేయడం మాని వేశారుట! కనుక రాష్ట్రంలో దొంగతనాలు లేవట. ఈ గందరగోళంలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతూండగా నిసార్‌గాడు ఓ అర్ధరాత్రివచ్చి మా తలుపు కొట్టాడు.

"ఏమిటి?" అడిగాన్నేను రహస్యంగా

"రాత్రి తెల్లారుజామున నాలుగు గంటల్‌కి బెంగుళూర్‌నుంచి లారీ వస్తున్నాయ్. అందులో బెంగుళూర్ న్యూస్ పేపర్స్ వస్తయ్ ఆ పేపర్లు సెన్సారింగ్ లేని న్యూస్ ఉంటయ్—" అన్నాడు వాడు.

అప్పటి కప్పుడే అందరంవెళ్ళి చెక్ పోస్ట్ దగ్గర నిలబడి బెంగుళూరు న్యూస్ పేపర్ కోసం ఎదురుచూడ సాగాము. నాలుగ్గంటలకల్లా నిసార్‌గాడు చెప్పినట్లు

ప్రఖ్యాత అమెరికన్ హాస్యనటుడు "జిమ్మీ డ్యూరాంట్" ముక్కు చాలా పెద్దది. అందువల్ల అందరూ అతనిని 'ష్నాజిల్' అని పిలుస్తూంటారు. ఓసారి అతని మిత్రుడు "మీరు చక్కగా మీసాలు పెంచకూడదూ ?" అనడిగాడు.

అందుకు డ్యూరాంట్ "నీ పిచ్చిగాని నీడలో మొక్కలు పెరుగుతాయా ?" అన్నాడు నవ్వుతూ. ●

లారీవచ్చింది. అప్పటికే కొన్ని వందల మంది దానికోసం ఎదురుచూస్తూండడం చేత అందరూ లారీని చుట్టుముట్టేశారు. డ్రైవరు నెమ్మదిగా న్యూస్ పేపర్లకట్ట తీసి ఒకొక్క ప్రతి పది రూపాయల చొప్పున బ్లాక్‌లో అమ్మటం ప్రారంభించాడు. అతి కష్టంమీద ఓ కాపీకొని కాలనీకి చేరుకొన్నాం. కాలనీ వాళ్ళందరూ పిల్లా పాపలతోసహా మా కోసం వేచి ఉన్నారు. మమ్మల్ని అంతదూరంలోచూడగానే "దొరికిందా" అనడిగారు ఆశగా.

దొరికిందనేసరికి వాళ్ళ ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

"సెన్సార్ అవని పేపర్‌చూసి ఎంత కాలమయిపోయిందో– ఒక్కసారి చూడనీండి!" అంటూ రంగారెడ్డి వెంబడి పడ్డారు. రంగారెడ్డిఅతికష్టంమీద పేపర్ని కాపాడి వేదిక చేరుకున్నాడు.

"సోదరులారా! మీరందరూ క్రమశిక్షణతో నిశ్శబ్దంగా ఉంటే– ఈ స్మగుల్డ్ న్యూస్‌పేపర్‌ని అందరూ చూడవచ్చు. వినవచ్చు!" అన్నాడు సాయిరామ్.

మరుక్షణంలో అందరూ నిశ్శబ్దంగా రెడ్డివేపు చూడసాగారు. రెడ్డి కర్నాటకకు చెందిన న్యూస్‌పేపర్‌ని మడతవిప్పి అందరూ చూసేట్టుగా పట్టుకున్నాడు. మరుక్షణంలో కరతాళధ్వనులు మిన్నుముట్టినయ్. కొంతమందిఆడాళ్ళు కన్నీళ్ళు వత్తుకున్నారు. "ఎంతకాలమయిందో నమ్మా– అసలయిన న్యూస్ పేపర్‌ని చూసి" అంది సావిత్రమ్మగారు.

రంగారెడ్డి పతాక శీర్షిక బిగ్గరగా చదవసాగాడు.

ఒక్కొక్క-వాక్యం చదువుతున్నకొద్దీ తప్పట్లు ఈలలు మార్మోగి పోసాగాయ్. ఈ హడావుడిలో పోలీస్‌లు ఎప్పుడువచ్చి మమ్మల్ని చుట్టుముట్టిందీ చూసుకోలేదు.

ఎక్కడి వాళ్ళక్కడే ఉండండి! లేపోతే కాల్చిపారేస్తాం!" అన్నకేక వినిపించాకగానీ మేము స్పృహలోకి రాలేదు. చుట్టూ తుపాకులు పట్టుకుని పోలీసులు నిలబడి ఉన్నారు. పోలీస్ అధికారి ఒకరు స్టేజిమీదకొచ్చి రంగారెడ్డిచేతిలోని కర్నాటక రాష్ట్రం పేపరు లాక్కున్నాడు.

"అభ్యంతర కరమయిన రాతలతో నిండిఉన్న ఈ పేపర్ కొన్నందుకూ, దీనిని చదివినందుకూ! చదువుతూండగా విన్నందుకూ మీకాలనీలోఅందరినీ అరెస్ట్ చేస్తున్నాం–" అన్నాడు గంభీరంగా కొద్ది క్షణాలు భయంకరమయిన నిశ్శబ్దం తాండవించింది ఆ ప్రాంతమంతా!

హఠాత్తుగా పెద్దా పిల్లా– అందరూ పెద్ద పెట్టున తప్పట్లు కొట్టారు. మాతో పాటు పోలీస్ అధికారి కూడా నివ్వెరపోయాడు. ●



రూల్సు ప్రకారం నడచుకోబోయినవాడిని రూళ్ళకర్రతో బాదినట్లయింది సిన్సియర్ సబ్ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి పని.

ఆడవాళ్ళని వేధించిన ఆకతాయి వెధవలు ఇద్దరిని అతను లాకప్‌లో పెడితే పొలిటీషియను వెంకట్రావు పోలీస్ డిపార్టుమెంటుని హడలగొట్టి ఆ కుర్రాళ్ళని విడిపించి, రెడ్డికి ద్వీపాంతరవాస శిక్ష విధించినట్లు మారుమూల ఊరికి ట్రాన్స్‌ఫర్ చేయించాడు. ఆఘమేఘాలమీద జరిగిపోయింది ఆ పని.

మామూలుగా అయితే ట్రాన్స్‌ఫర్ అయినవాళ్ళు ఆ కొత్తచోటికి వెళ్ళడానికి జాయినింగ్ టైం కొంత తీసుకోవచ్చు. రెడ్డికూడా అలాచేసి ఉండేవాడే. కానీ అతనికి వ్యవధి ఇవ్వలేదు. అతను వెళ్ళవలసిన ప్రదేశంలో శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తోందనీ, అతను తక్షణం వెళ్ళి జాయిన్ కావాలని ఆర్డర్సు వచ్చాయి. మరుసటిరోజు ఉదయం అతను అక్కడ చేరిపోవడానికి వీలుగా పోలీస్‌వేన్ ఒకటి అరేంజ్ చేశారు. డ్రైవర్ని ఇచ్చారు.

తను వెళ్ళవలసిన ఊరిలో అంతకుముందు పనిచేసిన సబ్‌ఇన్‌స్పెక్టర్ కూడా చాలా స్ట్రిక్టు మనిషి అనీ, గిట్టనివాళ్ళు అతన్ని గండ్రగొడ్డలితో నరికి హత్యచేశారని తెలిసింది రెడ్డికి.

అందుకే ఆ స్థానంలో మరొకళ్ళని వెయ్యడానికి ఈ తొందర!

సంతోషం లేని నవ్వు నవ్వుకున్నాడు రెడ్డి. సో! తనను వెదికి వెదికి మంచి

జరిగినకథ:

బ్యాంకు క్యాషియర్ సుజాతకి ఢిల్లీలో పెళ్ళి చూపులు ఏర్పాటు చేస్తారు తల్లితండ్రులు. ఆమె పనిచేస్తున్న బ్యాంకుని దోచుకుంటారు శత్రుఘ్న, ఇక్బాల్, విక్టర్. ఆశించినంత డబ్బు దొరకదు వాళ్ళకి. అందుకని ఢిల్లీవెళ్ళే ఒక ప్లేన్‌ని హైజాక్ చెయ్యాలని ప్లాన్ వేస్తారు. ఆ ప్లేన్‌లోనే సుజాతకూడా ఉంటుంది. ప్లేన్ ఆకాశంలోకి వెళ్ళగానే ఒక పక్షి తగిలి కిందకు దిగాల్సివస్తుంది. రిపెయిర్ల తర్వాత మళ్ళీ గాల్లోకి లేస్తుంది విమానం. శత్రుఘ్న పైలట్లను బెదిరించబోతాడు. అప్పటికే స్పృహ తప్పి పడిపోయి ఉంటారు వాళ్ళు. డ్రింక్సులో కలిసిన విషం అందుకు కారణమయి ఉంటుంది. అగమ్యంగా వెళ్ళిపోతున్న విమానాన్ని నడపడానికి రాజేందర్ అనే అమెచ్యూర్ పైలట్ ముందుకు వస్తాడు.

ఎయిర్‌పోర్టులోనుంచి మెహతా అనే పైలట్ అతన్ని గైడ్‌చేస్తూ ఉంటాడు.

ఈలోగా, ఉక్కుమనిషి లాంటి పైలట్ సవ్యసాచి విష ప్రభావం నుంచి కోలుకుని మళ్ళీ కంట్రోల్స్ అందుకుంటాడు.

ప్రభుత్వానికి తమ డిమాండ్స్ తెలియజేస్తాడు శత్రుఘ్న. తమకి పదికోట్ల రూపాయలు ఇచ్చి, పాకిస్తాన్ పోనివ్వాలని అడుగుతాడు. ఆలోచించుకోవడానికి టైంకావాలని చెబుతారు ప్రభుత్వాధికారులు. విమానంలో ఫ్యూయెల్ అయిపోతోందనీ, రీఫ్యూయెలింగ్‌కోసం మద్రాసులో దిగాలని చెబుతాడు సవ్యసాచి.

శత్రుఘ్న ఏమరుపాటుగా ఉన్న సమయం కనిపెట్టి, అతని మీదకు దూకబోతాడు రాజేందర్.

ఇక చదవండి

పనిష్మెంట్ ఏరియాకి పంపిస్తున్నారన్నమాట.

భార్యని తనతోబాటు తీసుకెళ్ళే సావకాశం లేదు ఇప్పుడు. ఆమెని హైదరాబాద్‌లో ఉంచి తనొక్కడే వెళ్ళిపోవాలి ముందు.

ఆ తర్వాత సంగతి తర్వాత!

తెల్లవారుఝామున ఆ బస్తీని సమీపించింది పోలీస్ వేన్. బస్తీకి చుట్టుపక్కలంతా కాటి గట్లలా చాలా పల్లెలు ఉన్నాయి.

ఒక పల్లెని చేరగానే రోడ్డుమీద మానవాకారం ఒకటి మసకచీకట్లో చేతులూపుతూ కనబడింది.

వేన్ ఆగింది!

"నా పేరు మాబూ సాయిబుసార్! ఇక్కడ కానిస్టేబుల్ని." అన్నాడు అతను "మీకు ఈ ఊళ్ళోనే మకాం ఏర్పాటు చెయ్యమని దొరగారు చెప్పారుసార్!"

"సరే! వేన్ ఎక్కు!" అన్నాడు రెడ్డి.

కానిస్టేబులు ఎక్కాడు,

"నీ పేరేమిటన్నావూ?"

"మాబూ సాయిబండీ!"

"ఏమిటీ?"

"మాబూసాయిబు."

కొద్దినిముషాల తర్వాతగానీ రెడ్డికి తట్టలేదు అది మహబూబ్ సాహెబ్ అయి

ఉంటుందని. చిన్నగా నవ్వుకున్నాడు.

వాను కదిలింది.

"డ్రయివర్‌గారూ! అటొద్దు! ఇటు! ఇటుపోనియ్యండి!" అన్నాడు మహబూబ్ ఆదుర్దాగా.

"ఎందుకూ?" అన్నాడు రెడ్డి.

తటపటాయించాడు మహబూబ్. "అక్కడ దొమ్మీ జరుగుతోంది మనంవెళ్తే డేంజరు!"

సీట్లో నిటారుగా కూర్చున్నాడు రెడ్డి.

"దొమ్మీ జరుగుతూంటే తక్షణం అక్కడికి చేరుకోవాలి మనం! ఇంకెటో వెళ్దామంటావేమిటి?" అన్నాడు అసహనంగా.

"ఈ ఊరి కొట్లాటల్లోకిపోలీసులు రారుసార్! మొండిగా జోక్యం చేసుకున్న పాత ఎస్సైగారు ఏమయ్యారో మీకు తెల్సుగధండీ!"

"నాన్సెన్స్! డ్రైవర్! వాన్‌ని నేరుగా పోనివ్వు!" అన్నాడు రెడ్డి.

బెదురుగా ఓసారి చూసి వాన్‌ని ముందుకు పోనిచ్చాడు డ్రైవరు.

దూరంనుంచి అరుపులూ, కేకలూ, ఏడుపులూ వినబడుతున్నాయి అస్పష్టంగా.

"త్వరగా పోనీ!" అన్నాడు రెడ్డి.

జీపు వేగం పెచ్చింది.

పంటచేల దగ్గర మనుషులు కనబడుతున్నారు. కొంతమంది చేతుల్లో బడితెలు ఉన్నాయి. మరికొంతమంది చేతుల్లో బరిసెలు ఉన్నాయి. మనుషులు మనుషుల్ని పందుల్ని కొట్టినట్లు దావబాదుతున్నారు.


పెద్దగా హారన్ మోగించాటు డ్రైవరు.

అందరూ తలలు తిప్పిచూసి, పోలీస్‌వేన్ కనబడగానే కకావికలై పారిపోయారు.

ఒక మనిషి కింద బురదలో కూరుకుపోయి ఉన్నాడు. అతని కళ్ళలో ప్రాణభయం కనబడుతోంది.

అతని రొమ్ముమీద కాలుపెట్టి నిలబడి ఉన్నాడు మరొక మనిషి. అతని చేతుల్లో గొడ్డలి ఉంది. దానితో వేటు వెయ్యబోతూ, హారన్ వినబడగానే ఆగిపో

జో. ఇ. బ్రౌన్ హాస్యనటుడు. అతని జీవితచరిత్ర రాసిన వాళ్ళందరూ అతను తొమ్మిదేళ్ళ వయసులో ఇంట్లోనుంచి పారిపోయి సర్కస్‌లో చేరిపోయాడని రాశారు. ఇది చదివిన బ్రౌన్ అసలు విషయం తెలియజేశాడు. "నేను ఇంట్లోనుంచి పారిపోలేదు. ఎందుకంటే నేను వెళ్ళిపోవడం మా తల్లితండ్రులకు ఎంతో సంతోషం కలిగించే దృశ్యం."



యాడు అతను.

అతను పోలీసులని చూసి భయపడినట్లు కనిపించలేదు. ఆశ్చర్యపడినట్లు మాత్రం కనబడ్డాడు.

తర్వాత హఠాత్తుగా ఒకనిశ్చయానికొచ్చినట్లు చేలకడ్డం పడి పరిగెత్తి, దట్టమైన వృక్షాల చాటున అదృశ్యమయ్యాడు.

గొడవ జరిగినప్పుడు కేసుపెట్టడం కంటే మనిషి ప్రాణాలు రక్షించడమే తన ప్రథమ కర్తవ్యం అనుకునే పోలీసు అధికారి వెంకటరెడ్డి. అతను తటపటాయించకుండా తన సూట్‌కేస్‌లోనుంచి సర్వీసు రివాల్వర్ అందుకుని, వాను తలుపుతెరిచి కిందికి దూకాడు.

బురదలో పడి ఉన్నమనిషి షాక్‌లో ఉన్నాడు. అతని మొహానికంతా బురద అంటింది. ముక్కుపుటాల్లోకి కూడా బురద దూరింది. అతనివంటిమీద చిన్న చిన్న గాయాలు ఉన్నాయి, అంతే! కానీ రెడ్డి సమయానికి అక్కడికి రాకపోతే గొడ్డలి వేటుపడి ఈపాటికి శవంలా మారి ఉండేవాడతను.

అప్పటిదాకా దావుదెబ్బలు తిన్నవాళ్ళందరూ ఆక్రందనలు చేస్తూ రెడ్డి చుట్టూ మూగారు.

"టయానికి మీరుగాని రాకపోతే, ఈ పొలంలో ఉన్న మట్టి అంతా రగతంతో ఎర్రగా మారిపోయి ఉండేది బాబూ!" అన్నాడొక వృద్ధుడు. అతని కళ్ళ వెంట నీళ్ళు ప్రవాహంలా కారుతూ నెరిసిన మీసాన్ని, గెడ్డాన్ని తడిపేస్తున్నాయి.

"అసలు ఏమయింది?"

"వీడు పందిజాన్‌గాడు బాబూ!" అన్నాడు వృద్ధుడు కిందపడి ఉన్నమనిషిని చూపిస్తూ. "వాడి ఇంటిపేరు పంది అయినా వాడు పందికాదు గద బాబూ! మడిసే గదబాబూ! గూడెంలో ఉండే ఈ జాన్‌గాడు గూట్లోరామసిలకలాంటి సాయిత్రమ్మను పెళ్ళి చేసుకుందామనుకున్నాడు. అది తప్పయిపోయింది బాబూ! పెద్దోళ్ళందరికీ

ప త్రికా విలేఖరులు ఆచార్య వినోబా భావేతో ఇంటర్వ్యూ కోసం వెళ్ళారు.

సాధారణంగా ఇంటర్వ్యూలకు ఇష్టపడని వినోబా ఆరోజు ఇంటర్వ్యూకి అంగీకరించి "అయితే నేను మీకు ఏ భాషలో జవాబు చెప్పాలో మీరే చెప్పండి" అనడిగారు. ఆయనకు చాలా భాషలు రావడంవల్ల.

"మీ ఇష్టం! మీకేది ఉత్తమమయిన భాష అని తోస్తే అందులోనే మాట్లాడండి!" అన్నారు వాళ్ళు.

"అయితే నేను 'మౌనం' అత్యుత్తమమయిన భాషగా భావిస్తాను" అని చెప్పి మౌనంగా ఉండిపోయారాయన.

బారెడు పొడుగురోసం పొడుచుకొచ్చి మీసాలు మెలేస్తూ మీదపడి దావగొట్టారు బాబూ! మీర్రాకపోతే ఈడీపాటికి సచ్చుండేవాడే!"

కళ్ళు తడితో మసక మసగ్గా అయ్యాయి రెడ్డికి.

తూరుపు అప్పుడే తెలతెలవారుతోంది.

కానీ ఈ మూర్ఖపు మనుషుల మనసుల్లో కొండంత చీకటి తొలిగి గుప్పెడు వెలుగు తొంగి చూసేదెప్పుడు?

వంగి, జాన్‌కి ఆసరాఇచ్చి లేవనెత్తాడు రెడ్డి. అతన్ని వాన్‌లో ఎక్కించాడు.

రెడ్డికి ఏర్పాటు చేసిన బసని చేరుకుంది వాన్.

అప్పటికే అక్కడ మెట్లమీద కూర్చుని ఉన్నాడు ఒకతను. అతని చేతిలో బాగా బలిసిన నాటుకోడి ఒకటి ఉంది.

రెడ్డిని చూడగానే లేచి నిల్చున్నాడు ఆ మనిషి.

ప్రశ్నార్థకంగా చూశాడు రెడ్డి.

"అరిచ్చంద్రనాయనగారు ఇచ్చి రమ్మన్నారండీ!" అన్నాడు కోడినిచూపిస్తూ.

"ఎవరు పంపారూ?" అన్నాడు రెడ్డి. అప్పటికే గొంతులో తీవ్రత చోటు చేసుకుంది.

"అరిచ్చంద్రనాయనగారండీ!"

"హరి సచ్చనారాయణగారు సార్!" అన్నాడు మహబూబ్.

"ఇదిగో మబ్బు సాయిబూ! ఈ కోడితో దొరగారికి ఖమ్మగా కూరొండిపెట్టు ఏం!" అన్నాడా మనిషి.

బిగుసుకుపోయాడు రెడ్డి.

"ఇలా కోళ్ళూ, కొక్కిరాళ్లూ ఇంకెప్పుడూ తేకు! తీసుకెళ్ళిపో!" అన్నాడు.

హరిసత్యనారాయణగారి పాలేరు అసందిగ్ధంగా చూస్తూ ఉండిపోయాడు.

"వెళ్ళు!" అన్నాడు రెడ్డి గొంతు పెద్దదిచేస్తూ.

పాలేరు రెడ్డిని ఎగాదిగా చూసి, కసిగా కోడిమెడ విరిచి, దాన్నక్కడే పారేసి పెద్ద పెద్ద అంగలేస్తూ వెళ్ళిపోయాడు.



అదిచూసి భయంతో వణకడం మొదలెట్టాడు మహబూబ్.

"ఎవరీ హరిసత్యనారాయణ?" అన్నాడు రెడ్డి మహబూబ్‌తో.

పెదిమలు తడిచేసుకున్నాడు మహబూబ్. తర్వాత హీనస్వరంతో చెప్పాడు.

"పందిజానుగాణ్ణి ఇందాక నరకబోయాడే. అతనికి అన్నసార్ హరిసచ్చ నారాయణ! పెద్ద కామందు! వాళ్ళకి అణిగి మణిగి ఉండకపోతే ఆ కోడిని మెడ విరిచి చంపినట్లు మనని చంపుతామని ఎచ్చరిక అన్నమాట ఇది!"

"బెదిరింపులూ, హెచ్చరికలూ నాకు కొత్తకావు మెహబూబ్!" అన్నాడు రెడ్డి స్థిరంగా.

"బెదిరిస్తే భయపడిపోయే మనిషిని కాను నేను. నేరం చేసినవాడు ఎవడైనా సరే, వాణ్ణి పట్టుకోవాలి మనం! పద! ఈ హరిసత్యనారాయణ ఇల్లెక్కడ?"

"భూతాన్ని ఈ సీసాలో బంధిస్తాను!" అని చెబుతున్న మాంత్రికుడిని చూసినట్లు సంభ్రమంగా చూశాడు మహబూబ్.

చివరి ప్రయత్నంగా అన్నాడు.

"వాళ్ళతో తగూ పెట్టుకుంటే ఈ ఊళ్ళో బతకలేరుసార్! వాళ్ళు చాలా మోతుబర్లు సార్!"

పరిశీలనగా మెహబూబ్ మొహంలోకి చూశాడురెడ్డి. అతనికి ఇంకా నూనూగు మీసాల వయసే. లేతగా ఉంది మొహం. పద్దెనిమిదేళ్ళు నిండీ నిండకముందే సర్వీసులో చేరినట్లున్నాడు.

విచారంగా అన్నాడు రెడ్డి. "దేఖో మెహబూబ్! నీలాంటి కుర్రాళ్ళే దేశానికి వెన్నెముక! మీరే వెన్ను జారిపోయినట్లు వెన్నుచూపి పారిపోతే ఇంక దేశం ఎటు

పోతుందయ్యా! డ్యూటీలో పిరికితనం పనికిరాదు మెరే మెహబూబ్! మోతుబర్లు అయినా, పొగరుమోతుబర్లు అయినా సరే, నేరస్థులు నేరస్థులే! పద!"

తను నమ్మిన దానిని త్రికరణశుద్ధిగా ఆచరించగలుగుతున్నానన్న ఆత్మ విశ్వాసంతో, మీటరుస్కేలు మింగేసినవాడిలా నిటారుగ్గా నిలబడి మాట్లాడుతున్న వెంకటరెడ్డిని ముందు ఆశ్చర్యంగా, తర్వాత ఆరాధనగా చూశాడు మెహబూబ్. అతని శరీరంలోని వేడినెత్తురు వడివడిగా ప్రవహించింది.

"అవున్సార్! ఇవాల్టనుంచీ మీరు నిప్పుల్లో దూకమంటే దూకడానికి సిద్ధం ఈ మాబూసాయిబు!" అన్నాడు ఉద్రేకంగా.

"నిప్పుల్లో దూకుతావా? పీర్లపండగలో నిప్పులమీద నడవడం అలవాటా ఏమిటినీకు? అన్నాడు రెడ్డి. సబార్డినేట్లతో స్నేహితుడిలా, పెద్దన్నయ్యలా కలిసిపోవడం అతని నైజం.

"ఎక్కడ వాళ్ళిల్లు?"

"హరిసచ్చన్నారాయణ వాళ్ళిల్లా సార్? మనం వెళతోంది ఆయన తమ్ముడి కోసమే అయితే అతను ఇంట్లో ఉండడు సార్! ఎప్పుడూ కేరాఫ్ ఏరోడ్రోమే! అతనూ అతని స్నేహితులూ రాత్రింబగళ్ళు ఏరోడ్రోమ్‌లోనే ఉండి చీట్లాటా, పులిజూదం, ఆడుతూ సారా తాగుతుంటారు!"

"ఎయిరోడ్రోమా?" అన్నాడు. రెడ్డి ఆశ్చర్యంగా. "ఇక్కడ ఈ పల్లెలో ఎయిరోడ్రోమా?"

o o o o

విమానంలో సర్వేంద్రియాలూ సమన్వయంలోనికితెచ్చుకుని, శతృవ్నమీదికి లంఘించబోయాడు రాజేందర్.

అంతలో అతని షర్టుని వెనకనుంచి ఎవరో పట్టుకు గుంజినట్లయింది.

ఉలిక్కిపడి వెనక్కి చూశాడతను.

స్పెరన్ ఫ్రాన్‌బీచ్‌లో ఉన్న పికాసో దగ్గరకి ఓ చిన్న కుర్రాడు ఓ కాగితం తీసుకొచ్చాడు ఆటోగ్రాఫ్‌తో ఉన్న బొమ్మకోసం.

పికాసో కాసేపు ఆలోచించి ఆ కాగితం చింపి అవతల పారేసి ఆ కుర్రాడి చొక్కా తీసి ఛాతీమీదా, వీపుమీదా, రంగులతో బొమ్మలు వేసి కింద సంతకం చేసి ఆ కుర్రాడిని తల్లిదండ్రుల దగ్గరకు పంపించేశాడు.

"భలేగుంటుందిలే! కుర్రాడికిక స్నానం చేయిస్తారా లేదో చూడాలి." కొంటెగా నవ్వుతూ ప్రక్కనున్న వాళ్ళతో అన్నాడు పికాసో.

తెల్లజుట్టు ముసలాయన సుభాష్ చంద్రబోస్ ప్రశాంతంగా నవ్వుతున్నాడు.

"నీకు థ్యాంక్స్ ఎలా చెప్పాలో అర్థం కావటం లేదు బాబూ! ఇవాళ ఈ విమానంలో ఉన్న అందరి ప్రాణాలూ రక్షించావు నువ్వు! పైలట్లు ఒళ్ళు తెలియకుండా పడిపోయినా, నువ్వు విమానాన్ని కంట్రోలు చెయ్యబట్టి సరిపోయిందిగానీ, లేకపోతే అందరం విమానంతోసహా కూలిపోయి ఉండేవాళ్ళం. థ్యాంక్స్‌నాయనా!"

"ధూ త్తెరీ!" అనుకున్నాడు రాజేందర్ మంటగా. "నీ దాద స్తపునోరు ఇంకా సేపు కట్టేసి ఉంచితే, ఈ హైజాకర్లని కట్టిపడేసి, మీ అందరినీ నిజంగా రక్షించి ఉండేవాణ్ణిగదయ్యా తండ్రీ! ప్రమాదం ఇంకా తప్పలేదని గ్రహించని వృద్ధసన్నాసీ బంగారంలాంటి అవకాశాన్ని పాడుచేశావ్ గదయ్యా!"

పైకిమాత్రం ఏడవలేక నవ్వుతూ, "డోన్ట్‌మెన్షన్ సర్! అంతా ఆ పైవాడి దయ!" అన్నాడు.

ముసలాయన గొంతు వినగానే రాజేందర్‌తోబాటు శతృఘ్నకూడా చివాల్న వెనక్కి తిరిగాడు. అతని దృష్టి వెంటనే రాజేందర్‌మీద పడింది.

రాజేందర్ నిలుచున్న భంగిమ అనుమానాస్పదంగా తోచింది అతనికి. కొద్ది క్షణాలు తను అజాగ్రత్తగా ఉంటే ఏంజరిగి ఉండేదో అతనిక్కి అర్థమైపోయింది.

తనకు తెలియకుండానే నెమ్మదిగా నిట్టూర్చాడు అతను.

తృటిలో తనకి ప్రమాదం తప్పిపోయిందన్నమాట!

ఈ ముసలాడు సమయానికి అసందర్భంగా ఏదోపేలి ఉండకపోతే ఈ రాజేందర్‌గాడు వెనుకనుంచి తనని ఎలుగ్గొడ్డులా వాటేసుకుని ఉండేవాడన్నమాట!

దీర్ఘంగా ఊపిరి తీసుకున్నాడు శతృఘ్న. కేబిన్‌ని అంతా ఒక్కసారి అలర్టుగా పరికించి చూసి, ఆలోచించడం మొదలెట్టాడు.

హైజాక్ అంటే సులువుగా అయిపోతుందనుకున్నాడు తను. ప్లేన్ గాలిలోకి లేచీ లేవగానే రివాల్వర్ చూపించి పైలట్లను లొంగదీసుకుని, ప్లేన్‌ని దారిమళ్ళించి పాకిస్తాన్‌లోని రావల్పిండి ఎయిర్ పోర్టుకి తీసుకెళ్ళిపోవచ్చుననుకున్నాడు.

కానీ అలా జరగలేదు.

ఏదోపక్షివచ్చి విమానాన్ని తాకడంతో ఎదురయ్యాయి ఆటంకాలు. ప్లేన్ వెంటనే లాండ్ అవవలసి వచ్చింది. రిపేర్లకోసం చాలా టైం వేస్ట్ అయింది. మళ్ళీ టేకాఫ్.

ఇవన్నీ చాలనట్లు డ్రింక్‌లో ఏదోవిషం కలిసి పైలట్లు విరుచుకు పడిపోయారు. ఈ కాలక్షేపం బఠాణీ లాంటి జోకుల రాయుడు రాజేందర్ తనే కంట్రోల్స్ దగ్గర కూర్చుని విమానం కూలిపోకుండా ఎలాగైతేనేం కాసేపు గాల్లో తిప్పగలిగాడు.

భీముడు విషాన్ని జీర్ణించుకున్నట్లు ఈ సవ్యసాచి కోలుకుని, మళ్ళీ కంట్రోల్స్ దగ్గర చేరాడు.

"ఫ్యూయెల్ అయిపోవస్తోంది, మద్రాసు మీనంబాకం ఎయిర్‌పోర్టులో దింపాలి" అంటున్నాడు సవ్యసాచి. అందులో నిజమెంత? అబద్ధమెంత?

ఇప్పుడీ రాజేందర్‌గాడి వెధవప్రయత్నం చూశాక ఏమనిపిస్తోంది? ఈ సవ్యసాచి మాటలు సత్యంగా లేవనిపిస్తోంది? ఫ్యూయెల్ నిజంగానే అయిపోతుందా? లేకపోతే తనని ఫూల్‌నిచేసి మద్రాసులో దింపి లొంగదీసుకుందామని దొంగమాటలు చెబుతున్నాడా?

గట్టిగా తల విదిలించాడు శతృఘ్న.

అతని కనుబొమ్మలు ముడిపడ్డాయి.

కొద్ది నిముషాల తర్వాత ఏదో స్ఫురించి, వెంటనే కాక్‌పిట్‌లోకి వెళ్ళాడు శతృఘ్న.

తలతిప్పి ప్రశ్నార్థకంగా చూశాడు సవ్యసాచి.


"మనం మీనంబాకం వెళ్ళడంలేదు." అన్నాడు శతృఘ్న.

సవ్యసాచి మొహంలో ఆశ్చర్యం కనబడింది. "మరి?"

"ఇక్కడకు దగ్గర్లోనే ఒక చిన్న ప్రైవేట్ ఎయిర్‌స్ట్రిప్ ఉంది. ఇప్పుడది వాడకంలో లేదనుకుంటాను. అక్కడ దిగుతున్నాం మనం!"

o o o

"ఈ పల్లెటూళ్ళో ఎయిరోడ్రోమ్ ఉండటం ఏమిటయ్యా!" అన్నాడు రెడ్డి.



ఆశ్చర్యంగా మహబూబ్‌తో.

"అవున్సార్! ఇదంతా ఒకప్పుడు పెద్ద జమీందారీ సార్! రాజాగారు ఉండేవారు. ఆయన కొడుకు కుమార్రాజా గారికి షోకు లెక్కువ. ఆయన దగ్గర చిన్న విమానం కూడా ఉండేది. దానికోసం కట్టించారు చిన్న ఎరోడ్రోము. ఆయనకి బ్రిటీషోళ్ళకి గొప్ప దోస్తీలెండి! కుమార్రాజా గారేది అడిగితే అది చేసిపెట్టే వోళ్ళు బ్రిటీషోళ్ళు! ఎర్రతేళ్ళలాంటి ఆ తెల్లతోళ్ళు ఏంచెబితే అవి తొత్తుల్లా చేసేవా-డాయన!" అన్నాడు మహబూబ్ వ్యంగ్యంగా.

"ఎయిరోడ్రోము ఇంకా పాడయిపోకుండా ఉందా?"

"బిల్డింగు మాత్తరం సగంకూలి పోయిందిసార్! కానీ విమానాలు దిగడానికి సిమెంటు రోడ్డు వోత్తారు సూడండి! అది మాత్తరం సెక్కుచెదర్లేదు సార్!" అన్నాడు మహబూబ్.

"ఏమిటీ! ప్రైవేట్ ఎయిర్‌స్ట్రిప్‌మీద దీన్ని దింపాలా? యూ ఆర్ జోకింగ్" అన్నాడు సవ్యసాచి అపనమ్మకంగా, శతృఘ్నతో.

"నో! ఐయామ్ వెరీ సీరియస్!"

"అలా అయిన పక్షంలో నీకు మతిస్థిమితం తప్పి ఉండాలి. రాజాధి అయినా, మహరాజాధి అయినాసరే, ప్రైవేట్ ఎయిర్‌స్ట్రిప్స్ బీచ్‌క్రాఫ్ట్ లాంటి చిన్నచిన్న విమానాలు దిగడానికి మాత్రమే వీలుగా కడతారు. మహా అయితే, విశ్వప్రయత్నం మీద, ఫోక్కర్ ఫ్రెండ్‌షిప్, వైకౌంట్ లాంటి ఓల్డ్ మోడల్సుని దింపగలిగి ఉండేవారేమో! కానీఇది, గుడ్‌గాడ్, ఇది ఎయిర్ బస్! "అన్నాడు సవ్యసాచి. ఎదుటిమనిషి మూర్ఖత్వాన్ని అంచనా వెయ్యలేని ఆశ్చర్యం వినబడుతోంది అతని గొంతులో.

"మిస్టర్ సవ్యసాచీ!" అన్నాడు శతృఘ్న కూల్‌గా. "అది నీ ఏడుపు! విమానం అక్కడ దిగి తీరాల్సిందే! ఎలా దింపుతావో నీ ఇష్టం!"

అతని రివాల్వర్ బారెల్ సవ్యసాచి మెడని చల్లగా తాకుతోంది.

కష్టంమీద గుటకమింగాడు సవ్యసాచి. "సరే! నీ ఇష్టం!" అన్నాడుమెల్లిగా.

వడివడిగా ఆలోచిస్తోంది సవ్యసాచి మనసు. ఇతనెవరో పరమ మూర్ఖుడని అర్థమవుతూనే ఉంది. ఇతనికి ఇప్పుడు ఎదురుతిరిగి తుపాకి గుళ్ళకి బలైపోవడం తెలివైనపనికాదు. అలా చేస్తే తనూ అతనిలాంటి మూర్ఖుడే అవుతాడు.

పైగా, తనతోబాటు పాసెంజర్స్ అందరూకూడా నిశ్చయంగా చనిపోతారు.

ఒకవేళ- విమానాన్ని కిందకు దింపితే?

చాలా రిస్కు ఉంది అందులో!

కానీ అ రిస్కులోనే ఛాన్సు కూడా ఉంది. ఏమో తను సర్వీసు ఫీటుచేసి నట్లు విమానాన్ని భద్రంగా దింపగలడేమో!

అలాచెయ్యలేని పక్షంలో తనతో బాటు అందరూ ముక్కలు ముక్కలై, మాడి మసైపోతారు.

విమానం దిశమార్చాడు సవ్యసాచి.

కొద్దిసేపటితర్వాత వేగంగా ఆ ఎయిర్‌స్ట్రిప్‌ని సమీపించింది విమానం. పైన చక్కర్లు కొట్టడం మొదలెట్టింది.

ఆ చిన్న ఎయిర్‌స్ట్రిప్ మీద దిగాలి ఇప్పుడు!

ఇంతపెద్ద విమానాన్ని మూడు నాలుగు కిలోమీటర్ల పొడుగు ఉన్న రన్‌వే మీదకూడా దింపడం ఎప్పటికప్పుడు ఛాలెంజ్‌గానే ఉంటుంది.

అలాంటిది....

సవ్యసాచికి తన ఎయిర్ ఫోర్సు రోజులు గుర్తొచ్చాయి. కమర్షియల్ పైలట్‌గా చేరక ముందు అతను చాలా సంవత్సరాలు ఎయిర్‌ఫోర్సులో ఉన్నాడు. పాకిస్తాన్ యుద్ధంలో జట్ బాంబర్సులో శత్రుస్థావరాల మీదకి ఎన్నో సార్టీస్ వెళ్ళాడు. శత్రువిమానాలను 'డాగ్ ఫైట్స్'లో తరుముతూ వెళ్ళి ధ్వంసంచేశాడు.

ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాలలో స్టంట్ పైలటింగ్ చూపాడుకూడా.

ఆ ఎక్స్‌పీరియెన్స్ ఇప్పుడు పనికి వస్తుందా?

అతని అరచేతుల్లో చెమట పోసింది.

సాహసం చేస్తున్నాడు తను!

అనుకోకుండా ప్రమాదంలో పడి, వళ్ళు తెలియని ఆవేశంలో దాన్ని ఎదుర్కోవడం కాదు ఇది! కోల్డ్ బ్లడెడ్‌గా, ప్రమాదంలోకి దిగుతున్నాడు!

విమానం ఆ ప్రాంతం మీదే చక్కర్లు కొడుతోంది.

అంత ఎత్తులో నుంచి ఆ ఎయిర్‌స్ట్రిప్ కత్తిరించి పడేసిన చిన్న రిబ్బను ముక్కలా కనబడుతోంది?

అతను కిందికి దృష్టిసారించాడు.

వెంటనే అతనికి ఆశ్చర్యం కలిగించే దృశ్యం కనబడింది.

ఎయిర్‌స్ట్రిప్ చిన్నదిగా కనబడుతోంది. కానీ, దానికి ఎక్స్‌టెన్షన్‌లా, తారురోడ్డు ఒకటి కూడాకనబడుతోంది.

తను విమానాన్ని రన్‌వే మీదే ఆపలేకపోయినా, అది ఒకవేళ ఆ తారురోడ్డు మీదకి వెళ్ళిపోతుంది. అంతే!

అయితే ఆసమయంలో రోడ్డుమీద ఎదురుగా మనుషులుగానీ, వాహనాలు గానీ రాకూడదు.

అది సంభవమా?

o o •

సరిగ్గా అదేక్షణంలో ఆ తారు రోడ్డు ఎక్కింది పోలీసువ్యాను.

మహబూబ్ రెడ్డితో చెబుతున్నాడు. "ఈ ఇమానాలు దిగే రోడ్డు లాంటిది ఉంటుంది చూడండి సార్, ఆ దారిలో దాన్ని ఆనుకునే తారురోడ్డు ఒకటి వెయ్యాల్సి వచ్చింది. పాత ఇమానాల రోడ్డుని తవ్వేద్దాం అని జెమాజెట్టీల లాంటి కూలీల గేంగుని పెడితే, వాళ్ళు పొద్దుపొడిచిం దెగ్గెర్నుంచీ మద్యాన్నం దాకా సెమటలు కక్కుతూ గునపాలతో తవ్వినా ఒక్క అడుగు సెక్కని కూడా పెళ్ళగించ లేక పోయ్యారండీ! అంత బందోబస్తుగా కట్టించారన్నమాట రాజావారు! చివరికి ఆ రోడ్డుని తవ్వలేక అలాగేవదిలేసి, దానితో కలిపేసే కొత్తరోడ్డు పోశారు."

తలపంకించాడు రెడ్డి.

తుమ్మెద ఝుంకారంలాంటి శబ్దం వినబడుతోంది ఆకాశంలో

మహబూబ్ కిటికీలో నుంచి తలబయటికి పెట్టి చూశాడు.

చాలా ఎత్తున, చిన్నపిట్టలాగా కనబడుతోంది ఒక విమానం.


"ఇమానం సార్! సచ్చ ప్రమాణంగా ఇమానం సార్!" అన్నాడు మహబూబ్ ఆనందాన్ని అణుచుకోలేక. ఆ పల్లెల మీదగా సాధారణంగా విమానాలు వెళ్ళవు. ఒకవేళ వెళ్ళినా మేఘాలపైన కనబడకుండా వెళ్ళిపోతాయి గానీ కిందగా ఎగరవు.

రెడ్డి కూడా చూశాడు.

ఉత్సాహం పట్టలేక పోతున్నాడు మహబూబ్ "సార్! ఇమానం ఎక్కడం ఎంత అదృష్టం సార్! ఒక్కసారన్నా ఇమానం ఎక్కని జన్మ ఎందుకు సార్ ఛూత్! ఇప్పుడా ఇమానంలో ఎగురుతున్న వాళ్ళు ఎంత అదృష్టవంతులయి ఉంటారు సార్!"

ఆ విమానంలో ఉన్న వాళ్ళకి అతని మాటలు వినబడవుగానీ వినబడి ఉంటే వాళ్ళు విషాదంగా నవ్వుకుని ఉండేవాళ్ళే!

ఆకాశంలో దూరమైపోతున్న విమానాన్ని కనబడినంతసేపూ కళ్ళార్పకుండా చూశాడు మహబూబ్. కాసేపటి తర్వాత విమానం కనబడకుండా పోయింది. శబ్దం కూడా వినబడటం లేదు.



"వెళ్ళి పోయింది!" అన్నాడు మహబూబ్, కొంచెందిగులుగా.

"ఉండు!" అన్నాడు రెడ్డి. అతను చెవులు రిక్కించాడు.

దూరమైపోయిన విమానం శబ్దం మళ్ళీ దగ్గరవుతోంది. ఈ సారి రెండో వైపునుంచి, చాలా పెద్దగా!

"అ్రరె! అ్రరె! అ్రరె! ఇమానం మళ్ళీ వస్తోంది!" అన్నాడు మహబూబ్ ఎగ్జయిటెడ్‌గా.

ο ο ο ο

ఆ ప్రాంతంమీద నాలుగోసారి ఎగిరి, అంతా పరిశీలనగా చూసుకున్న తర్వాత, దూరంగా వెళ్ళిపోయి, అక్కడనుంచి విమానాన్ని ఏటవాలుగా దింపడం మొదలెట్టాడు సవ్యసాచి.

క్షణక్షణానికి దగ్గరవుతోంది నేల.

చివరిక్షణంలో కనబడింది సవ్యసాచికి. అప్పటిదాకా ఖాళీగా ఉన్న రోడ్డుమీద నలుసులా ఏమిటది?

కలవరపడ్డాడు అతను. కానీ అప్పటికే ఆలస్యమయిపోయింది. ఇంకేమి చెయ్యడానికీ వ్యవధిలేదు.

భూమికి బాగా దగ్గరగా వచ్చేసింది విమానం.

ο ο ο ο

"మెహబూబ్!" అన్నాడు రెడ్డి.

"చూడు విమానం ఇటే వస్తోంది."

హఠాత్తుగా స్పృహ వచ్చినట్టయింది రెడ్డికి పెద్దగా అన్నాడు. "డ్రయివర్ వాన్‌ని రోడ్డుపక్కకి తీసుకెళ్ళిపో! విమానం ఇక్కడే దిగుతోంది.

"ఆఁ!" అని భయంతో నిలుక్కుపోయాడు డ్రయివరు. అతని మెంటల్ రిఫ్లెక్సెస్ పనిచెయ్యడం మానేశాయ్. ఏమీ చెయ్యలేని నిస్సహాయస్థితిలో ఉండి పోయాడు అతను. వాన్ ముందుకు దూసుకు పోతూనే ఉంది.

విమానం భూమిని సమీపించింది. ఎదురెదురుగా వస్తున్నాయి.

విమానం, వానూ.

వాన్ డ్రైవర్ స్టీరింగ్ గట్టిగా పట్టుకుని కళ్ళుమూసేకున్నాడు.

అప్పుడు—

ఒక సెకెండు తేడాలో జరిగింది ఆ అద్భుతం!

రన్‌వేమీద ఆ పాయింటుని దాటి ముందు కెళ్ళిపోయింది వాను.

అదిటు వెళ్ళగానే విమానం చక్రాలు సరిగా అదే పాయింటుని తాకాయి. అంటే దాదాపు విమానం కింద నుంచి వెళ్ళిపోయిందన్నమాట!

ఒకే ఒక్క సెకెండు తేడాతో తప్పిపోయింది అతి ఘోరప్రమాదం!

వేగంగా రన్‌వేని దాటేసి, తారురోడ్డు మీదకి ఎక్కి చాలా దూరం పరిగెత్తింది విమానం.

వేగం కొంచెం అదుపులోకి వచ్చాక బ్రేక్స్ అప్లయ్ చేశాడు సవ్యసాచి.

మెల్లిగా ఆగింది ఎయిర్‌బస్.

ముందుకు వెళ్ళిపోయిన వాన్ డ్రైవర్ కూడా వాన్ ఆపి, నిస్త్రాణగా సీటు మీద చేరగిలబడి పోయాడు.

రెడ్డివెంటనే అతన్ని పక్కకి లాగేసి, స్టీరింగ్ ముందు తను కూర్చుని, వాన్‌ని రన్‌వేమీద నుంచి పక్కకు తీసుకెళ్ళిపోయాడు.

తర్వాత తను వాన్ దిగాడు.

పోలెండ్ కమ్యూనిస్ట్ నాయకుడు ఎడ్వర్డ్‌గ్లిరెక్, ఓసారి మారు వేషంలో ఓ బార్ కెళ్ళి కబుర్లలో మునిగిపోయాడు.

"అది సరే గాని కామ్రేడ్, అసలు ఈ కమ్యూనిజం కనుక్కున్నది ఎవరు? కార్మికులా, లేక సైంటిస్ట్‌లా?" అడిగాడా వ్యక్తి.

"కార్మికులే! అనుమానమేమిటి?" అన్నాడు గ్లిరెక్.

"అవును! కరెక్ట్‌గా చెప్పారు! సైంటిస్ట్‌లు కనుక్కున్నట్లయితే తప్పక దానిని ముందు ఎలుకల మీద ప్రయోగించి చూసే వాళ్ళు..." ●

ఈ ఫెల్‌టవర్ రెస్టారెంట్‌లోనే ఎప్పుడూ భోజనం చేసే ఒక ఫ్రెంచి దేశీయుడిని అదేచోట ఎందుకు భోజనం చేస్తున్నావని ప్రశ్నించారు.

"ఇంకెక్కడ చేయాలయ్యా! అదొక్క చోటే ఆ పాడుటవర్ కనిపించకుండా ఉంటుంది..."

అతనికి విస్మయం కలిగింది.

ఏమిటిది? ఇక్కడ, ఈ పల్లెలో పాడుబడిన ఎయిర్‌స్ట్రిప్ ఒకటి ఉండటమే ఆశ్చర్యమయితే, దానిమీద ఇంత పెద్దవిమానం ఒకటిదిగడం కేవలం కాకతాళీయమే!

ఏదో ఎమర్జెన్సీ అయి ఉంటుంది.

అవును!

మహబూబ్‌తో కలిసి అతను విమానం వైపు పరిగెత్తాడు.

ఎయిర్‌బస్‌లో బిగుసుకు పోయి కూర్చుని ఉన్నాడు సవ్యసాచి. తప్పిపోయిన ప్రమాదం ఎంత తీవ్రమైనదో అతనికి తెలుసు.

"కంగ్రాట్స్!" అన్నాడు శతృఘ్న. "ఇదే నైపుణ్యంమళ్ళీ టేకాఫ్‌లో కూడ చూపించాలి. గుర్తుంచుకో!"

సవ్యసాచి కర్చీఫ్ తీసి నుదురు తుడుచుకున్నాడు.

"ఇదిగో! నీపేరేమిటో మర్చిపోయాను! ఈ తలుపు తెరు!" అన్నాడు శతృఘ్న మోనికాతో. విమానం తలుపు తెరిచింది మోనికా.

కిందికి తొంగి చూస్తూ అంచనా వేశాడు శతృఘ్న. నేలకు దాదాపు పదిహేను అడుగులకంటే ఎక్కువ ఎత్తులోనే ఉన్నాడు. ఎయిర్‌పోర్టులో అయితే విమానం దిగగానే మెట్లు అమర్చిన ట్రక్కు పక్కన నిలబడుతుంది. ఇలాటి చోట అయితే దిగడానికి ఏంచేస్తారు?

ఎమర్జెన్సీ ఎగ్జిట్!

"దీనికి ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉందా? అన్నాడు మోనికాతో.

"ఉంది"

"తెరు."

మోనికా ఆప్రయత్నంలో ఉండగానే ఆప్రాంతాన్ని పరిశీలించి చూశాడు శతృఘ్న. పాడుబడి పోయిన ఎయిరోడ్రోమ్ బిల్డింగు, చిన్న ఎయిర్‌స్ట్రిప్పు, దాన్ని ఆనుకుని తారురోడ్డూ కనబడ్డాయి.

దూరం నుంచి ఇద్దరు మనుషులు పరిగెత్తివస్తున్నారు.

ఎమర్జెన్సీ ఎక్జిట్ తెరుచుకుంది.

"ఇక్బాల్!" అని పిలిచాడు శతృఘ్న "ఎవరోమనుషులు వస్తున్నారు! ఆ డెలివరీ అయిన అమ్మాయినీ, విషాహారం తిని పడిపోయిన మనుషుల్నీ వాళ్ళకి

అప్పగించి దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కి పంపించెద్దాం! "నువ్వూ విక్టర్ వాళ్ళని కిందికి దించండి!"

ఇక్బాల్ విక్టర్ వైపు చూశాడు. సినీతార కాలిని అందాలని ఆస్వాదించడంలో నేమునిగి పోయిఉన్నాడు విక్టర్. తన చుట్టూ ఇంత గందరగోళం జరుగుతున్నా అతనికేమీ పట్టినట్టేలేదు.

"రేయ్!" అని గద్దించాడు ఇక్బాల్. విక్టర్ ఉలిక్కిపడి చూశాడు.

"ఇటురా!" అని హెచ్చరించి.

విషం కలిసిన డ్రింకు తాగి పడిపోయి ఉన్నవాళ్ళని కిందకు చేర్చడం మొదలెట్టాడు ఇక్బాల్. విక్టర్ అతనికి సాయం చేస్తున్నాడు.

"ఆడెలివరీ అయిన అమ్మాయిని ఆఖరున దింపండి! పసిపాపకి చలిగాలి తగులుతుంది "లేకపోతే!" అన్నాడు శతృఘ్న.

సుజాత మెల్లిగా కళ్ళెత్తి అతన్ని చూసింది.

ఈ నరరూప రాక్షసుడిలో ఎదుటి వాళ్ళ బాధ గురించి నచింత కూడా ఉందా? ఆశ్చర్యమే!

పేషెంటు లందరినీ దింపేసి, మళ్ళీపైకి ఎక్కారు ఇక్బాల్, విక్టర్.

ఇక డాక్టర్ రంజన్ ఒక్కడూ మిగిలాడు పడిపోయిన వాళ్ళలో.

ఇక్బాల్, విక్టర్ కలిసి అతన్ని ఒకళ్ళు కాళ్ళూ, ఒకళ్ళు చేతులూ! పట్టుకుని ఎత్తబోతుంటే, ఆప్లేను, అది దిగిన మైదానప్రాంతం ఎయిరోడ్రోము దిల్లింగూ వణికి పోయేటంత బిగ్గరగా అరిచాడు శతృఘ్న.

"వద్దు! వాణ్ణి ఇక్కడే చావనివ్వండి! వాడు మనిషికాడు! మానవరూపంలో ఉన్న మృగం! మోహన అనే అమ్మాయి అన్యాయంగా చనిపోవడానికి కారణం వీడు! శతృఘ్న అనే ఒక మనిషి జీవచ్ఛవంలా మారడానికి కారణం వీడు వీణ్ణి నాకొదిలెయ్యండి! దారుణమైన చావు చావాలి వీడు! అది తప్పదు!

అప్పుడే విమానం దగ్గరికి చేరుకున్న రెడ్డికి ఆమాటలు వినబడ్డాయి.

శతృఘ్న! షాట్‌గన్! అతను ఈవిమానంలో ఉన్నాడా? ఏం చేస్తున్నాడు అక్కడ? ఏం జరుగుతోంది?

శతృఘ్న మాటలు వినగానే సుజాత చటుక్కున లేచి నిలబడింది. పట్టలేనంత ఆశ్చర్యం కనబడుతోంది ఆమె మొహంలో.

"శతృఘ్న! మీరేనా శతృఘ్న! అంటే! మా అక్కయ్య మిమ్మల్ని గురించి ఎప్పుడూ చెబుతూ ఉండేది!"

నిదానంగా ఆమె వైపు తిరిగాడు శతృఘ్న.

"ఎవరు మీ అక్కయ్య?"

"మోహన!" అంది సుజాత. మోహన! నేను మోహనచెల్లెలిని!"

(ఇంకా ఉంది)

పొరుగింటి పుల్లకూర.

అతడి పేరు **ఆస్వాల్డ్.**

అతడికి రకరకాల తేళ్ళు సేకరించడం హాబీ

వాటికోసం అతడు కారులో ఎడారి ప్రాంతానికి వెళ్ళాడు

అక్కడ ఫ్యాన్ బెల్ట్ తెగిపోయి కారు ఆగిపోయింది.

అజీజ్ అనే ధనవంతుడు కల్సి తన ఇంటికి ఆహ్వానించి

తీసికెళ్ళాడు........ ....తర్వాత.......?

అనితర సాధ్యమైన కథనంతో పాఠకుల్ని ఊపిరి

తీసుకోనివ్వకుండా చదివించే..........

"కోల్డ్‌డౌత్" పెద్దకథ


విజిటర్

వీరభద్రరావ్ పమ్మి అనువాదంలో.

త్వరలో ప్రారంభం.

ఎదురు చూడండి!

అవసరాల రామకృష్ణారావు కథలు-11



అంతా అనుకోవడంలో ఉంది!

"నిజంగా ఆదర్శదాంపత్యం అంటే వాళ్ళిద్దరిదే"

అని ఆ వీధి అమ్మలక్క లందరూ లక్ష్మి మాధవరావుల అన్యోన్యం చూసి గొప్పగా చెప్పుకుంటారు.

"ఏ మాట కామాటే చెప్పుకోవాలి. ఈకాలపు చదువుకున్న పిల్లలు మొగుళ్ళ నుంచి ఏవో లేనిపోనివి ఆశించి ఎందుకో ఎప్పుడూ చిరుబురులాడుతూ ఉంటారు నా అదృష్టం కొద్దీ మా కోడలు అలాంటిది కాదు. మావాడు ఏ వేళప్పుడు వచ్చినా ఎంతో ప్రేమతో ఆదరిస్తుంది. ఎప్పుడూ నవ్వుతూ కనబడుతుంది. దాని ప్రోత్సాహమే లేకపోతే మావాడు ఈనాడింతగా సత్కారాలూ సన్మానాలూ పొంది ఉండునా!"

అంటుంది లక్ష్మి అత్త రవణమ్మ గారు.

"ఏదో ఆయన అడుగు జాడల్లోనే నడుచుకుని తరిస్తున్నాను, స్త్రీ జన్మకి ఇంతకంటె సార్థక్యం ఏముంది!"

అని తృప్తి పడుతుంది లక్ష్మి నరసమ్మ.

సర్వే "జనానా" సుఖినో భవంతు!

o o o

స్థూలంగా విభజిస్తే మనుషులు రెండు

రకాలు. తమకి కలిగిన అనుభూతిని స్పష్టంగా ముఖకవళికల ద్వారా ప్రదర్శిస్తూ, వీలైనంత పెద్దగొంతుకతో తమ అభిప్రాయం చాటి చెప్పేవారు మొదటి రకం. ఎలాంటి పరిస్థితులకైనా తట్టుకోగలిగినట్టు కనబడుతూ పీక పోయినా పైకి తేలక మందహాసం వెద జల్లే చతుర్మతులు రెండవరకం. ఈ రెండో తరగతి అందమైన పెళ్ళాం ఒకటో రకం అనకాపల్లి బెల్లం కన్న మధురతరంగా మొగాడికి తోచడంలో ఆశ్చర్యంలేదు. అందుకే కాపరానికి వచ్చిన మొదట్లో స్వశక్తిని విస్తరించి సత్ఫలితం గుర్తించి తన్మయురాలైంది లక్ష్మి. కాని ఏడాది దాటకుండా అది మూణ్ణాళ్ళ ముచ్చట అని గ్రహించి తెల్లబోయింది. అయితే తెల్లబోడం తల్లడిల్లడం మనసుకి సంబంధించిన విషయాలు ఆమె దృష్టిలో. ఎప్పట్లా పోర్టికోలోనే చెక్కు చెదరని చిరునవ్వుతో భర్తకి స్వాగతం పలికింది. అలవోకగా చూసినట్టు రిస్టు వాచీవైపు చూసింది. ఆఫీసు నుంచి అరగంట ముందుగా వస్తానన్నారు సినిమాకి వెడదామన్నారు గంటన్నర ఆలశ్యంగా వచ్చారు. ఏమిటి మీ సంజాయిషీ ? అని ఆమె నోటితో ఆడగదు, కాని ఆ చూపు అంతకన్న ఎక్కువగానే నిలదీస్తుంది, ఎన్ని నవ్వులు కురిపించినా సరే.

పైకి దొరికిపోలేదుగాని, మాధవరావు జవాబు విని లక్ష్మిమనసు మొదటిసారిగా కలవరపడింది. ఆలిండియా ఫేమ్ ఉన్న మెజీషియను ప్రదర్శనం ఒకటి చూసే అదృష్టం కలిగిందిట అతని కారోజు. అందులో లీనమైతే తనెవరో ఎక్కడున్నాడో ఎంతసేపయిందో ఏ మాత్రం గుర్తుకు రాలేదుట అతనికి. ఈ విద్యలో తను ఎప్పటికి ఇంతవాడిని కాగలనో అని అతని మనసు కొట్టుకుపోయిందిట. నిజానికి ఇంతప్పట్నుంచీ అతనికి మేజిక్ అంటే పంచప్రాణాలూనట. గారడీ వాళ్ళ చుట్టూ తిరగడంచేతె గ్రాడ్యుయేటు అవడం అంత ఆలశ్యం అయిందిట. ఏమైతేనేం మనవాడు ఒకడు పైనుండబట్టి మళ్ళీ వెనక్కి చూడక్కర్లేని ఈ బాంకి ఉద్యోగం దొరికింది. లైఫ్ సెటిల్ అయిపోయింది కాబట్టి ఇక ఆఇంద్రజాల కళకే నా శేషజీవితం అంకితం చెయ్యదల్చుకున్నాను అంటూ ఆ స్కూటర్ దిగకుండానే అన్ని కబుర్లూ చెప్పి చెత్తసినిమాలు ఇవాళ కాకపోతే రేపు చూడొచ్చు. అన్నట్టు వైట్‌డెవిల్,, అదే ఆ మెజీషియన్ నాకు ఇంటర్ వ్యూ ఇస్తానన్నాడు. ఇలాంటి అవకాశం మళ్ళీ జన్మలో దొరుకుతుందా, నీకేం అర్థ్యం తరం లేదుగా ? అంటూ రివర్స్ చేసినవాడు కాస్సేపు ఆగేడు. ఉండండి, చిన్నమాట అంటూ లోపలికెళ్ళి క్షణంలో అతని ఇష్టమైన ఐస్‌కూల్డ్ ఏపిల్ జ్యూస్ బాటిల్ నోటికందించింది లక్ష్మి. మెత్తటి పైటచెంగుతో మొగుడి నుదుటి ముత్యాలు అద్దుతూ ఆఖరి ప్రయత్నంగాఅంతకంటె తియ్యనైన కంటిచూపు కానుక ఇచ్చి చూసింది. ఉహుఁ అతన్ని బలంగా ఆహనించి ఉన్న మాయామోహంముందు ఆమె ఆకర్షణ బలహీనమైంది. మరుక్షణం ఆ స్కూటర్ అక్కడలేదు. అది రేపిన దుమ్ములో కాస్సేపు తనకే తను కనబడ

కుండా పోయింది లక్ష్మి.

పోర్టికో పై మెట్టు మీద కూచుని దుమ్ము చెదిరిపోయాక ఆమెకి కనిపించింది అత్తగారు రవణమ్మ.


"ఎప్పుడొచ్చా రత్తయ్యా పురాణం నుంచి ?" అని అడిగింది ఏం జరగనట్టు.

"మీరు సినిమాకి వెడతానన్నారుగా, ఇందాకే వచ్చేను ఇంటి తాళం పుచ్చుకుందామని. అవునూ అబ్బాయి వీధిలోంచి వచ్చినవాడు అలాగే వెళ్ళిపోయాడేమిటి ? బంగారంలాంటి సినిమా పాడుచేసుకుని ఏదో మేజిక్ అంటూ ఎగబడు తున్నాడేమిటి ? ఉద్యోగం అయితే వచ్చిందిగాని జ్ఞానం వచ్చేయోగం వీడికి జన్మలో లేదన్నమాట. పొద్దుట్నుంచీ ఎంత సంబరపడుతున్నావు. వాడెప్పుడొస్తాడా అని వెయ్యి కళ్ళతో ఎదురు చూశావు. అలా చేసినందుకు వీధిలోనే కడిగెయ్యక కూల్‌డ్రింక్ తెచ్చి అందిస్తావుటమ్మా ? మీ మావగారూ యిలాగే ముద్దుచేసి వాణ్ణి చేజేతులా పాడుచేశారు. చచ్చి ఏ లోకాన ఉన్నారో, ఇవాళ ఆయన తరపుననువ్వు వకాల్తా పుచ్చుకున్నావా ! అవ్వ. ఏం సత్యకాలపు పిల్లవు తల్లీ నువ్వు!"

వెర్రి అత్తగారి గొణుగుడు పూర్తి కాకుండానే తన గదికి చేరిచన్నీళ్ళతో మొహం కడిగేసుకుంది లక్ష్మి. లైట్‌గా వేడివేడి కాఫీ చేసుకుని పెరటి బాల్కనీలో కుర్చీ వేసుకు కూచుంది. ఎప్పటికైనా ఎలాంటి పరిస్థితిలో నుంచైనా ఆమెకి ఆత్మీయంగా తోచి అనంతమైన శక్తి ప్రసాదించేది ఆలోచనా బలమే. తల్లి తండ్రులకి ఏకైక సంతానంగా పుట్టి ఒంటరిగా పెరిగిన ఆమెలాంటి వాళ్ళకి వెయ్యి స్నేహితులపెట్టు ఆ అంతరంగ మథనమే. పెరటివైపు మెట్లవైపు చూస్తూ కాఫీ కొద్దికొద్దిగా సిప్ చేస్తూ ఆలోచించ సాగింది ఆమె.

లక్ష్మి తల్లి చిన్నప్పుడే పోయింది. రేషనల్ అవుట్‌లుక్ ఉన్న తండ్రి పెంపకంతో ప్రభావితురాలై వ్యక్తిత్వం తీర్చిదిద్దుకుంది ఆమె. సాధారణ స్త్రీల కట్టుబాట్లూ ఆచారాలూ కనుచూపు దూరంలోనే ఉంచి భౌతికావసరాలు భర్తీ చేసుకోడంలోనే సుఖపడగల ధీశాలి ఆమె. సాధించడం, రోదించడం ఇలాంటివి ఆమె మనస్సు అసహ్యించుకునే లక్షణాలు. ఏడాది క్రితం ముక్కూ మొహం ఎరగని వ్యక్తిపట్ల ఏ భార్యకయినా ఆరాధన అనేది ఏర్పడిందని చెబితే అంతకు మించిన పెద్ద అబద్ధం ఆమె దృష్టిలో లేదు. ఆరాధన అనేది లేకపోయాక ఆ వ్యక్తి సాహచర్యం కాసేపు కనుమరుగయితే ఆవేదన ఎలా కలుగుతుంది మరెందుకు తన మనసు అతని కోసం అంతగా కొట్టుకుపోతోంది? ఒక్క చిరునవ్వుతో అతన్ని చెంగునను దేసుకోవాలనుకుందే, మరేదో శక్తివచ్చి తన్నుకు పోయిందని ఎందుకంతగా తన మనసు చిన్నబుచ్చు కుంటోంది ?

జీవితంలోని ప్రాక్టికాలిటీని పూర్తిగా ఆకళింపు చేసుకున్న లక్ష్మి తొందర్లోనే తన ఆలోచనలోని పొరపాటుని సరిదిద్దుకుంది. రోజంతా వెయ్యి కళ్ళతో ఎదురు చూసింది, అందీ అందకపోతే భంగపాటు పడినదీ తన మనసా, ఎంత పొరపాటు ! పొందు కోసం వయసు పొందే



తొందర!

ఎప్పుడూ బాధించని ఒంటరి తనం ఈ ఏడాది అనుభవంతో ఎందుకింత తుంటరి తనం నేర్చుకుందో ఆక్షణం అర్థమయింది లక్ష్మికి. ప్రేమా, హృదయం, త్యాగం, పాతివ్రత్యం....ఇలాంటి సవాలక్ష దొంగపేర్లకి మూలాధారం చీకటిలో చేరిక మాత్రమేకద! నీచంగా చెప్పారనుకోక నిజం ఒప్పుకుందే యానిమల్ ఇన్ స్టింక్ట్ మాత్రమేకద పడకగది తలపులే ప్రతినిముషం ఉక్కిరి బిక్కిరి చెయ్యకపోతే, పడుచుదనం దేనికి, పాతిపెట్టనా 'మాధవ్ ఏ రాత్రికైనా రాకపోతాడా, అతని ఇంద్రజాలం మించిన ఇంద్రియజాలం ప్రదర్శించి అంతకంతకి వడ్డీతో సహా బాకీ తీర్చుకోకపోతానా' అనే ఆత్మవిశ్వాసంతో అప్పటి ఆందోళనకి ఆనకట్ట కట్టింది లక్ష్మి.

ఆమె పట్టు అతన్నుంచి సడలడానికి విజానికి ఆరోజు ఆశాభంగమే తొలిమెట్టు. ఆ తర్వాతి రెండేళ్ళలో అతని అవతలి వైపు ఆకర్షణ ఆమెనుంచి ఊహించలేనంతగా దూరం చేసింది. రాత్రీపగలూ భేదం లేకుండా ప్రతీక్షణం ఆ అనుభవం కావాలని ఆమె తనువు తహతహలాడే తరుణారుణ తరుణంలో ఆ యువకుడు ఆ యువతిని దగ్గిర తీసుకునేది ఎప్పుడో, జన్మానికో శివరాత్రి! అదైనా క్లుప్తంగా, నిర్లిప్తంగా. స్పీడీగా మూడీగా ఆమె అసంతృప్తిని మరింత రెచ్చగొట్టేలా, చిచ్చుపెట్టేలా.

మన బాధల పరిష్కారం మరెవరి చేతిలోనో ఉంటుందని ఒప్పుకునే రకం కాదు లక్ష్మి. ఎదిగిన వ్యక్తుల సరదాల్ని ఏవేవో బోధలు చేసి తనకినచ్చిన వైపు తిప్పుకుందామనే వెర్రిభ్రమా ఆమెకి లేదు. అత్తగారికి కళ్ళు సరిగా కనిపించవు. ఇలా చీకటి పడుతోందో లేదో ఇంత రాత్రి ఫలహారం కడుపు నింపుకుని గోపాలస్వామి కోవెలకి పురాణానికని బయలు దేరుతుంది. మళ్లీ ఏ పదింటికోగాని ఇల్లుచేరదు. ఒక్కనాడు తనని పరుషంగా మాటాడి

ఎరగదు. ఇంకొకర్ని ఇబ్బంది పెట్టడం ఆమెకి తెలీదు. ఒక్కముక్కలో చెప్పా లంటే తన అత్తగారు అక్షరాలా 'అల్ప సంతోషిమా'.

ఇక ఈనాటి మాధవ్ ప్రవర్తన? మరి ఎలా మనసు చిక్కబట్టుకుని అన్ని గంటలపాటు ఆ బాంకి ఉద్యోగం వెలగ బెడుతున్నాడో అతనికే తెలియాలి. అంతకుముందూ ఆ వెనకా ఏంచేసినా, ఏది మాటాడినా మేజిక్ సంబంధించినదే. ఈ రెండేళ్ళ తీవ్రకృషిలో అతను ప్రేక్ష కుడి స్థాయినుంచి ప్రదర్శకుడి స్థాయికి ఎదిగేడు. ఇప్పుడు ఇంట్లో ఎక్కడ చూసినా తయారు చేసిన పేకముక్కలూ రహస్యపు మరలూ అరలూ అమర్చిన రకరకాల పెద్దడొక్కులూ, తన చూపులూ ఒంపు సొంపులూ ఈ దిక్కు మాలిన సంత ముందు దిగుదుడుపు అని తెలుసుకున్నప్పుడల్లా అవన్నీ విసిరెయ్యా లని లక్ష్మికి అనిపిస్తుంది. అలా చెయ్య లేక పోయింది సరికదా ఆ వస్తువుల నిత్యపరిచయం వల్ల ఆ పుస్తకాల పఠనంవల్ల అనుకోకుండానే ఆమెకి కొన్ని మేజిక్ ఐటమ్స్ పట్టుబడ్డాయ్ మాధవ్ బలవంతంచేత అప్పుడప్పుడు అతని ఇంద్రజాల ప్రదర్శనలకి హాజరు కాక తప్పలేదు కూడా. అలాంటి ఒకా నొక ప్రదర్శన పరిశీలనలోనే కోరికలు తీర్చుకోడానికో దారంటూ దొరకడం ఆమె ఊహించలేని మాయ!

కిక్కిరిసిన ప్రేక్షకులు గల హాలులో ఆ ఇంద్రజాల ప్రదర్శనలో లక్ష్మి మొదటి వరసలో ఫస్ట్‌ప్లేసులో ఉంది. అది జాదూ సామ్రాట్ మాధవరావు చూపించే ఆఖరి ఐటమ్. అసిస్టెంటు అతన్ని పెద్దపెట్టెలో కూచోపెట్టి మూత వేసి పెద్ద తాళంవేసి దానికి సీలుకూడా వేశాడు. అన్నీ అలాగే చెక్కు చెదర కుండా ఉంటాయి. అంతలో చెవులు చిల్లులుపడే పెద్ద ప్రేలుడు. హాలు బయట నుండి ప్రేక్షకుల మధ్యనుండి చప్పట్ల వర్షంలోంచి నెమ్మదిగా నడుచుకుంటూ మాధవ్ స్టేజి మీదకి వస్తాడు అక్కడితో అతను ఊరుకుంటే లక్ష్మికా విషయం తట్టకనేపోను 'చూశారా కళకి తనని తాను అర్పించుకోడంవల్ల, ఆ సాధన లోని నిత్య తపస్సువల్ల, మనిషి ఎన్ని వింతలయినా ప్రదర్శించవచ్చు. మీ కళ్ళెదురుగుండా ఇప్పుడీ పెద్దపెట్టెలో బంధింపబడ్డాను. మీకళ్ళెదురుగుండానే అవతలినుంచి నడుచుకుంటూ వచ్చాను. తలుచుకుంటే ఇదే క్షణం మా ఇంటి మేడ మీద సహా ఉండగలను. అవును, నేనే!'

ఒకేవ్యక్తి ఏకకాలంలో మూడుచోట్ల ఉండగలడంటే నమ్మేటంత వెర్రిదేం కాదు లక్ష్మి. ఆ క్షణం మాయలో మునిగినా మరుక్షణం 'ఇందులో ఏదో ఉండే ఉంటుంది' అనుకుంటారుగాని సూపర్ నేచురల్ పవర్సు ఒప్పుకోరు చూపరు లెవరూ. లక్ష్మికి మాత్రం 'అందులో ఏముందో' తెలుసు. పెట్టెలో పల బంధింపబడినవాడు తన భర్తతో సమానమైన, పోలయినంత అతనిలాగే మేకప్ చేయబడిన, సహచరుడు. పై నుంచి వచ్చి పెద్దకబుర్లు చెప్పినవాడే నిజమైనభర్త అయితే అంతటితో అతను ఊరుకోలేదు. 'తలుచుకుంటే ఇదేక్షణం

సర్ యాలెక్ డౌగ్లాస్‌హోమ్ తన సహచరులతో మాట్లాడుతున్నాడు.

"ఒకవారం పార్లమెంటు పేపర్లో-అందరూ నన్ను తెగవిమర్శించేశారు అప్పుడు ఆ విమర్శను ఎలా ఎదుర్కొన్నాననుకొన్నారు, నా శరీరంలో ప్రవహిస్తున్న స్కాటిష్‌రక్తం నన్ను ఆదుకుంది. పార్లమెంటులోను, న్యూస్ పేపర్లోనూ నాగురించి వస్తున్న పబ్లిసిటీ అంతా ఫ్రీగా లభిస్తోందని గుర్తుచేసింది. అంతే!"

మాఇంటి మేడమీద సహా ఉండగలను!' అని ఛాలెంజ్ చేశాడు కూడా. తెలివైన సెక్స్ స్టార్వ్‌డ్ లేడీకి ఇంతకన్న సూచన యేం కావాలి ఇక ఆలస్యం అనవసరం అనే నిర్ణయానికి వచ్చింది లక్ష్మి "నీవు నేర్పిన విద్యయే నీకుశిక్ష" అనే నిశ్చయానికి వచ్చేసింది.

ఓ వారం-రోజుల లోపుగానే లక్ష్మిలో మళ్ళీ జీవకళ పుంజుకుంది. ఆమె చలాకీతనం పసికట్టి "ఏమిటి, ఈమధ్య నువ్వు మరీ హుషారుగా కనిపిస్తున్నావే" అని భర్త ప్రశ్నిస్తే "అవునండీ, ఈ మేజిక్ కళలో మీరింతగా పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తూ ఉంటే నాకు హుషారుకాక మరేమిటి ఇంతకంటె ఇష్టకామేశ్వరీ వ్రతం లేదని ఇన్నాళ్ళకి ఒంటపట్టింది. ఇంటి దగ్గిర నేను ప్రాక్టీసుచేసేది అదే" అంటుంది సహజమైన చిరునవ్వుతో.

"మోరల్స్ అనేవి అన్నీ లౌక్యంతో కూడినవే" అని మొట్టమొదట్నుంచీ నమ్మినదే గనక దేహావసరాలు తీర్చుకునేందుకు ఆమె పచ్చజెండా చీర చెంగు ఎగరెయ్యాలేగాని దరికి చేరే పడుచు శకటాలు కావలసినన్ని. కాని దానికోసం సాంఘిక భద్రతకాలదన్నే అజ్ఞానం ఆమెకి లేదు. అందుకే ఇన్నాళ్ళూ వేచి చూసింది. ఈనాడు అనుకోకుండా భర్త ఉపదేశ సారం తలకెక్కి ఆమెకి జ్ఞానోదయం అయింది.

మాట వరసకయినా తప్పుపని చేస్తున్నాననే ఆలోచనే ఆమెకిలేదు. ఎంతో కన్‌ఫ్యూజింగ్‌గా కనబడే వేదాంత రీత్యా చూసినా ఈ శరీరానికి అంత ప్రాధాన్యత ఇవ్వడం అనవసరం. పైతళుకు ఏదైనా లోకిటుకు మాత్రమే శాశ్వతం. మనసు నిర్మలంగా ఉంచుకున్నంత వరకు ఇవాళ ఉండి రేపుపోయే ఈ పాడు తనువు ఎవరికి అర్పిస్తేనేం!

మాధవరావు ఏ టౌన్ హాలులోనో ఇంద్రజాలం ప్రదర్శించే సమయంలో ఇక్కడ మేడ మీద "మరో మాధవరావు" ఒడిలో ఉంటుందిలక్ష్మి. ప్రేక్షక లోకం కన్ను కప్పడం కోసం కొంత ప్రదర్శన తప్పదు మరి. ఆ మరో మాధవరావు ఇంచుమించు అతని ఫిజికల్ మెజర్‌మెంట్సు గల డ్రైవరు పోతురాజు అనేవాడు. భావన ముఖ్యం గనక భర్త దుస్తులుకూడా ఇస్తుంది లక్ష్మి అతనికి. అతని కవల తమ్ముడు వీరునాయుడు, "మరో పోతురాజు" భ్రమతో భర్తని కారు మీద ఇంటికి చేర్చే ఏర్పాటు. ఇల్లు చేరినట్టు సూచనగా హారన్ వాయిస్తాడు వీరునాయడు అప్పటికి అక్కడే ఉంటే గుట్టుచప్పుడుగా పోతురాజు దిగిపోతాడు. పెరటి మేడ మెట్లు వేరే ఉండనే ఉన్నాయి కదా!

*

నన్ను ప్రేమించకు.. కేటూరి రవీంద్ర - త్రివిక్రమ్



- పద్మ

ఆ కాగితం మధ్య ఆ రెండు వాక్యాలే ఉన్నాయి.

దేవేంద్ర ఎన్నిమాట్లు చదివినా ఆ వాక్యాలే కనిపించాయి.

ఆ కాగితం లోకే చూస్తూ పద్మని ఊహించుకోసాగాడు.

ఆడవాళ్ళలో అసాధారణంగా కనుపించే ఎత్తు... ఆ ఎత్తుకి తగిన అవయవ సౌష్ఠవం. ఆమె వంటి మీద ఏ చీర కట్టినా, ముచ్చటగా వుండటం.... నిరాడంబరంగా అలంకరించుకున్నా అందులో ఎంతో ఆకర్షణ. నవ్వే కళ్ళు.... కమ్మని గాత్రం... ఒక్క పరిచయం లోనే అవతలి వాళ్ళని ప్రభావితుల్ని చేయగల మాటనేర్పరితనం..

"ఎలా? ఎలా సాధ్యం?

నిన్ను ప్రేమించడం నా మనసుకిష్టం.

నువ్వు వద్దన్నా సరే- నిన్ను ప్రేమించకుండా ఉండలేను.

-దేవేంద్ర"

కాగితం మధ్యలో అందంగా రాసి గులాబీ రంగు కవరులో ఉంచి ఆమెకి పోస్టు చేశాడు.

ఆ మర్నాడు రిసెర్చి లాబొరేటరీలో ఒకరికొకరు ఎదురుపడ్డారు.

పద్మ అతన్ని చూసి తల తిప్పేసుకుంది.

దేవేంద్ర మనస్సు చివుక్కుమంది.

అలాగే మనసులో బాధని తొక్కిపట్టి తన రూమ్‌కేసి వెళ్ళిపోయాడు.

చటర్జీ ఏకాగ్రతతో ఏదో రాసుకుంటు దేవేంద్ర రాకను గమనించ లేదు. అతని పి.య్యే. బిందు ఫైల్స్ తెచ్చి అతని ముందు ఉంచింది.

దేవేంద్ర వాటిని తెరచి చూశాడు.

కళ్ళు అక్షరాల వెంట పరుగు తీస్తున్నా మనసులోకేమీ ఎక్కడం లేదు. అతని మనసులో పద్మే మెదులుతోంది.

కాలేజీ నుండి యూనివర్శిటీకి, అక్కణ్ణుంచి న్యూక్లియర్ లాబ్‌కి ఇద్దరు కలిసే వెళ్ళారు. సైంటిస్టులుగా సమాన హోదాగల ఉద్యోగంలో ఉన్నారు, కానీ, పద్మ ఈ మధ్య కాలంలో ఎందుకంత ముభావంగా ఉంటోందో తనకి అంతు పట్టటం లేదు.

గట్టిగా నిలదీసి అడుగుదామంటే అందుకసలు అవకాశమే ఇవ్వటం లేదు.

"సర్...టీ...." ఉలిక్కిపడ్డాడు.

ట్రాన్స్‌పరెంట్ కప్పులో టీ పోసి అందించింది బిందు.

సాలోచనగా కొద్ది కొద్దిగా టీ చప్పరించసాగేడు.

బిందు అతన్నే గమనిస్తోంది.

మెల్లగా ధైర్యం చేసి "సర్...."అంది.

ఏమిటన్నట్లు ఆమెకేసి చూశాడు.

"మీరీ మధ్య అదోలా ఉంటున్నారు. మీకభ్యంతరం లేకపోతే కారణం తెలుసుకోవచ్చా?"

అతనికి నవ్వొచ్చింది.

"తెలుసుకోవచ్చు. కాని, ఇక్కడ కాదు...."

"ఐసీ.... అయితే అడగవల్సిన చోటే అడుగుతాలెండి...." చనువుగా నవ్వేస్తూ అంది.

టీ కప్పు టేబుల్ మీద ఉంచి మళ్ళీ ఫైల్సు చూడసాగాడు.

పైన తిరుగుతున్న ఫానుతోబాటు కాలం కదలిపోతోంది.

అంతలో ఇంటర్‌కం మ్రోగింది.

అందుకున్నాడు.

"మిస్టర్ దేవేంద్ర.... ప్లీజ్ కమ్ టు మై రూమ్"

"ఓ.కే. సర్..." లేచి డైరెక్టరు గది వైపు వెళ్ళాడు.

"కూర్చోండి...." డైరెక్టర్ జగన్నాథ్ ఆప్యాయంగా చూశాడు.

"చెప్పండి...." అన్నాడు దేవేంద్ర.

"ముందుగా మీకు కంగ్రాట్యులేషన్స్"

"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"మీ డిజైనుకి ప్రభుత్వ బహుమతి లభించింది. దాంతోబాటు మీకు లక్ష రూపాయల నగదు బహుమతి యివ్వబోతున్నట్లు ఈ రోజే ఉత్తరం వచ్చింది... చూడండి...." అందించాడు.

దేవేంద్ర ఉత్తేజితుడైనట్లు ఆ ఉత్తరాన్ని చదివేడు.

"థాంక్యూ వెరిమచ్ సర్! ఈ రోజే మన వాళ్ళందరికీ డిన్నర్ యిస్తాను...." ఉత్సాహంగా అన్నాడు.

"మే ఐ కమిన్ సర్...." ఇద్దరూ అటు చూశారు.

పద్మ చేతిలో కాగితాలతో నిలబడి ఉంది.

"ప్లీజ్ కమిన్ పద్మా.... నీకో గ్లాడ్ న్యూస్" అన్నాడు జగన్నాథ్.

వచ్చి ఎదురుగా కూర్చొంటూ "ఏమిటి సార్ అది?" అంది.

"మన దేవేంద్రకి నేషనల్ అవార్డు వచ్చింది. అతని డిజైనుకి ఆమోదంతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతి ప్రకటించింది ప్రభుత్వం.

"సంతోషం" అంది ముక్తసరిగా.

దేవేంద్ర మనసులోని గాయం మరింత పెద్దదయింది.

"నేను వస్తాను సార్" వెళ్ళటానికి లేచాడు.

"ఓ.కే. దేవేంద్ర..." జగన్నాథ్ చిరునవ్వుతో అనుమతించాడు.

అతను నిష్క్రమించాక పద్మకేసి చూస్తూ—

"ఎస్ పద్మా..ఎనీ థింగ్?" అడిగాడు.

"నా వర్క్ పూర్తయింది సార్. ఇవిగో రిజల్టు పేపర్స్..." ఆయన ముందుకి నెట్టింది.

కొద్ది నిముషాలు వాటిని దీక్షగా చూశాడు జగన్నాథ్.

మధ్యలో కళ్ళజోడు రెండు మార్లు సవరించుకున్నాడు.

చివరి కాగితం కూడా చూసి "గుడ్! వీటిని బోర్డుకి పంపిస్తాను...." అన్నాడు.

"వస్తాను సార్.." వెళ్ళటానికి లేచింది.

"మిస్ పద్మా...." పెన్నుని రెండు చేతుల మధ్య గుండ్రంగా తిప్పుతు, మీరెందుకనో ఈ మధ్య చాలా సీరియస్‌గా ఉంటున్నారు కారణం తెలుసుకోవచ్చా?" మృదువుగా అడిగేడు.

ఆమె ఒక్క క్షణం అప్రతిభురాలయింది.

వెంటనే తేరుకుని నవ్వేస్తు "సైంటిస్టులు సీరియస్‌గానూ, మతిమరుపుతోనూ వుండాలనే వారు మా ప్రొఫెసర్! అది ప్రాక్టీసు చేస్తున్నా..." అంది.

"ఈజిట్ సో... ఆర్- యూ ఆర్ నాట్ విల్లింగ్ టూ టెల్ ద ఫాక్ట్?"

ఆమె ఆ ప్రశ్న నుండే తప్పించుకోవటానికి చాలా ఇబ్బందికి గురయింది.

"ఎక్స్‌క్యూజ్ మీ సర్! మీరు పర్మిషనిస్తే లాబ్ వర్క్ చూసుకుంటాను..." అంది ముళ్ళ మీద నిల్చున్న దానిలా.

"యస్.. యస్.... అయామ్ సారీ.... యు మే గో...." అన్నాడు, కాగితాలను తన ముందుకి లాక్కుని.

పద్మ బరువుగా నిట్టూర్చి బయటకు నడిచింది.

○ ○ ○

అప్పుడే చిరుజల్లు పడి వాతావరణం

పరిశుభ్రంగా, ఆహ్లాదంగా ఉంది.

'రూఫ్ గార్డెన్‌లో ఘనంగా జరుగుతున్న డిన్నర్ పార్టీలో అతిథుల కోలాహలం కారు పార్కింగ్ ప్లేస్ దాకా వినిపిస్తూంది.

పద్మ కారు దిగకుండానే రెండు నిముషాలు ఆలోచించింది.

పైన వెలుగుతున్న లైట్లకేసి, అక్కడి సందడి కేసి ఒక మాటు చూసింది.

కారు స్టార్టు చేసి, వచ్చిన దారి వెంటే పోనిచ్చింది.

ఆమె కారు నిష్క్రమిస్తున్న సమయంలో పై నుండి దేవేంద్ర చూశాడు.

అలాగే స్తబ్దంగా నిలబడిపోయిన అతని భుజం మీద చల్లని స్పర్శ తగలగానే చటుక్కున తేరుకుని అటు చూశాడు.

బిందు!

ఆ రోజు అందం రెట్టింపయేలా అలంకరించుకుని ఉంది.

దేవేంద్ర యాంత్రికంగా చిరునవ్వు నవ్వేడు.

"పద్మ అనుకుంటాను...." అంది.

"యస్...." అన్నాడు భావాల్ని తొక్కిపడుతూ.

"మీ మనసు బాగా లేదు కదూ?

"నో క్వశ్చన్స్ ప్లీజ్" నవ్వు పులుముకున్న మొహంతో అన్నాడు.

బిందు కొద్ది క్షణాలు మౌనంగా ఉండి "నాదో చిన్న రిక్వెస్టు..." అంది.

"ప్రేమించటం తప్ప ఏదడిగినా చేస్తాను.... చెప్పు.." అన్నాడు హాస్యంగా.

"మీ కార్లో నన్ను మా యింటి దగ్గర దింపాలి..."

"గ్రాంటెడ్! పద.... గెస్టులనొదిలేస్తే బావుండదు...." అంటూ పార్టీ మధ్య లోకి నడిచాడు.

"మరి టాక్సీ డ్రైవరులాగా వీధి లోంచే వెళ్ళిపోతారా?"


"వేసావ్ వాగ్బాణం? తప్పుతుందా? పద...." కారు లాక్ చేసి వెంట నడిచాడు.

ఉన్నంతలో ఇల్లు చూడముచ్చటగా వుంది.


ఇంట్లో ఎవరూ ఉన్నట్టు లేరు.

అదే అడిగాడు.

ఇంట్లో నేనూ మా అమ్మగారే ఉండేది.



ఆవిడ కాశీ యాత్రకి వెళ్ళింది...."
"మీ నాన్నగారు?"
"మిలట్రీలో పని చేస్తూ యుద్ధంలో చనిపోయారు...."
"హీరోయిక్ డెత్...." గోడ మీద ఉన్న ఫోటో కేసి చూస్తు అన్నాడు.
"మ్యాగజైన్లు చూస్తుండండి కాఫీ కలుపు కొస్తాను...." అంది వంటింటి వైపు వెళ్తూ.
"ఇప్పుడేం కాఫీ బిందూ" అంటూనే 'ఇండియా టు డే' పుస్తకం అందుకున్నాడు.
పేజీ తిప్పాడో లేడో, వెంటనే వంటింట్లోంచి 'కెవ్వు'మని కేక వినిపించింది.
ఒక్క గెంతులో అక్కడికి చేరాడు.
"ఏమైంది బిందూ?" అన్నాడు భయంతో గజగజ వణుకుతున్న బిందుని సమీపించి.
ఆమె కళ్ళు పెద్దవి చేసి కిటికీకేసి చూస్తోంది. నోటి వెంట మాట రావటం లేదు.
దేవేంద్ర అటు చూశాడు.
మొహం నిండా బురద పులుముకుని, తెల్లటి పళ్ళు కనిపించేలా వెర్రిగా నవ్వుతున్న మనిషిని చూసి షాకు తిన్నాడు. నెమ్మదిగా కోలుకుని-
హూ ఆర్ యూ.... ఎవర్నువ్వు?" బిగ్గరగా అరిచాడు.
అవతలి మనిషి వెకిలిగా వెర్రిగా నవ్వేడు.
దేవేంద్ర అతనికేసే ఆశ్చర్యంగా చూస్తున్నాడు.
'కొంప తీసి పిచ్చివాడు కాదు కద' అనే అనుమానం కలిగి "బిందూ వెంటనే పోలీసులకి ఫోను చెయ్, నేనిక్కడే ఉంటాను.... అన్నాడు.
"బాబోయ్ నాకు భయం! అవతల వాకిటి తలుపులు తెరచి ఉన్నాయ్...."
అంది ఇంకా వణుకుతూనే.
సరే నువ్విక్కడే ఉండు. నేను వెళ్ళి ఫోను చేస్తాను..."
"వద్దు నాకు భయం..." అంది ఏడుపు గొంతుతో.
"వాట్ నాన్సెన్స్.... నేను చెప్పినట్లు చెయ్యి.... భయంగా వుంటే కాస్త ఇవతల నిల్చో...." విసురుగా ఇవతలికి వచ్చి ఎందుకయినా మంచిదని తలుపులు మూసి, ఫోను దగ్గరికి నడిచాడు. డయల్ చేస్తుండగానే "ఏమండీ.... దొంగ పారిపోతున్నాడండీ...." అని బిందు వేసిన కేక వినిపించింది.
చప్పున ఫోను పెట్టేసి అటు వెళ్ళాడు.
కిటికీ దగ్గర మొహం కనిపించలేదు.
దొడ్డి తలుపు తీయబోయిన అతన్ని బిందు చుట్టేసింది. అతని చెయ్యి వెనక్కి లాగేస్తూ "వద్దు.... ప్లీజ్... వాడిని వెళ్ళిపోనీండి.... మీరు వెంటపడొద్దు..." అంది దీనంగా.
దేవేంద్ర అప్రతిభుడయ్యాడు.
దొడ్డి తలుపు మీద నుండ చెయ్యి వెనక్కి లాగేసిన బిందు చేతిలో అతని చెయ్యి అలాగే చిక్కుకుని ఉంది.
ఆమె పరిస్థితి గ్రహించి, మెల్లగా నడిపించుకు వచ్చి సోఫాలో కూర్చోబెట్టాడు.
"జస్ట్ ఏ మినిట్" అని వంటింట్లోకి వెళ్ళాడు.
కొద్ది నిముషాల్లో పొగలు కక్కుతున్న కాఫీతో తిరిగి వచ్చాడు.
"ఇదేమిటి మీరు?" ఆమె సిగ్గుపడిపోయింది.
"ఫర్వాలేదు. ఇప్పుడు నీకిది చాలా అవసరం... అన్నాడు చేతికందిస్తూ.
"మీకు మర్యాద చేయాల్సింది పోయి మీ చేతే మర్యాద చేయించుకుంటున్నాను.." కించపడుతూ అంది.



అమ్మా! సత్యంగారు వస్తున్నారే!
సమయానికి ఊళ్లో లేనందుకు
ఈ విషాదవార్త ఆలస్యంగా
తెలిసిందమ్మా!
ఇతర ఇబ్బందులు ఎదురౌతాయని గానీ విచారించకండి!
సుబ్బారావుగారు మన పోస్టాఫీసు
ఈమధ్యనే పది సంవత్సరాల సొంఘి
భద్రతా సర్టిఫికెట్లు ఐదువేల
రూపాయలు పెట్టి
కొన్నారు-
ఈ సర్టిఫికెట్లు
కొన్నవారు ఇలా
అకాలమరణం
చెందినపుడు
వెంటనే
.వారి కుటుంబానికి మొత్తం రు.15 వేలు వస్తుంది! విపత్తు నుంచి ఆదుకొంటుంది!
మీరు కాం తీర్చుకోలేము సత్యంగారూ! ధైర్యం కలిగించి మా ఇంట్లో దీపం వెలిగించారు!
నేను కాదమ్మా! జాతీయ పొదుపు సర్టిఫికెట్లు మీ ఇంటి దీపాలు!
పొదుపు నేర్చుకో ముందర - ఖర్చుకెందుకు తొందర
KPA/CSS.W.3

"మీ యింట్లో నేను చేస్తేనే కధ ప్రత్యేకత?"

"అయామ్ సో సారీ..."

"నెవర్ మైండ్..."

"సమయానికి మీరు రాకపోతే నేనేమై ఉండేదాన్నో...."

"ఏమీకావు.... కాస్సేపు కంగారు పడి మళ్ళీ నువ్వే సర్దుకునే దానివి...ఎవరో పిచ్చి వెధవ. పూర్వాశ్రమంలో గోడలు దూకే దొంగయి ఉంటాడు...." తేలిగ్గా అన్నాడు.

"ఇలాంటివి జరుగుతాయని వినటమే గానీ యిదే అనుభవంలోకి రావటం. అబ్బ.. తలుచుకుంటేనే ఒళ్ళు జలదరిస్తోంది...."

"నువ్వొక పనిచెయ్...."

"ఏమిటది?" "వెంటనే నీ బంధువు వెవరన్నా ఉంటే పిలిపించుకుని తోడుగా ఉంచుకో...."

"నాట్ పాసిబుల్"

"వై?"

"మా నాన్నగారు కులాంతర వివాహం చేసుకున్నారు. అందుకని మా యింటికి బంధువు లెవరూ రారు...."

"ఈ రోజుల్లో కూడా ఇలాంటివి ఉన్నాయా?!" ఆశ్చర్యపోయాడు.

"మీరీ రాత్రికి నాకు సాయంగా ఉండ కూడదూ?

"ఉండొచ్చు. కానీ, అందుకోసం విలువయినది పోగొట్టుకోవటం ఇష్టం లేదు..."

ఆమె కర్థం కానట్టు చూసింది.

"యస్ బిందు! నేను పద్మని ప్రేమిస్తున్నాను. పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. ఇప్పటికే సున్నితంగా ఉన్న మా సంబంధాలు— మనిద్దరం ఒక రాత్రి మీ ఇంట్లో ఏకాంతంగా ఉన్నామని తెలిస్తే ఏమవుతాయో నువ్వే ఊహించు..."

పద్మ ప్రసక్తి రాగానే తనడగకముందే దేవేంద్ర ఉన్న సంగతిని సూటిగా చెప్పడంతో ఆమె ఊహలు నిర్ధారణ అయినాయి. అతని మానసిక ఔన్నత్యం గురించి, మనసులోనే అభినందించింది.

"పోనీ మీరొక సాయం చేస్తారా?"

"ఏమిటది?"

"నన్ను పద్మ గారింటి దగ్గర దింపుతారా? నేనెలాగూ ఒంటరిగా ఉండలేను.."

క్షణం ఆలోచించి "సరే పద...." అంటూ లేచాడు.

○ ○ ○

"లోపలికి రావచ్చా దేవేంద్రా?"

కళ్ళ మీద చేతులడ్డం పెట్టుకుని కుర్చీలో కునుకుతున్న దేవేంద్ర ఉలిక్కిపడ్డాడు.

కళ్ళు తెరచి చూస్తే- పద్మ!

"యస్...యస్ కమిన్" సంభ్రమంగా సర్దుకూర్చున్నాడు.

వచ్చి ఎదురు కుర్చీలో కూర్చున్నది.

కొద్ది నిముషాలు ఇద్దరి మధ్యా మాటలు లేవు.

ముందుగా పద్మే నోరు విప్పింది.

"దేవేంద్రా! నిన్ను గత కొద్దిరోజులుగా నా మౌనంతో బాధ పెట్టినందుకు క్షమించు...." ఆమె గొంతు రుద్దమయింది.

దేవేంద్రకి కూడ మనసులోంచి బాధ ఎగదన్నింది. గొంతులో ఏదో అడ్డం పడినట్లయి మాటలు పెగిలి రాలేదు.

"నువ్వు దేశానికి ఎంతో అమూల్యమైన వ్యక్తివి దేవేంద్రా! నీ మనసు చిన్న చిన్న విషయాలకు ప్రాధాన్యమిచ్చి బలహీనం కాకూడదు. ప్రేమించుకోవటం, ఆ వ్యక్తినే పెళ్ళి చేసుకుని జీవితాంతం చెట్టాపట్టాలేసుకుని సినిమా మనుషుల్లా బ్రతకాలనుకునే భ్రమలకి మనలాంటి వాళ్ళు గురి కావటం- అది మన విజ్ఞానానికి, మన స్థాయికి తగనివి.

మనకు ప్రేమించే శక్తి వుంటే మన కర్తవ్యాన్ని ప్రేమిద్దాం. మన దేశాన్ని ప్రేమిద్దాం. కానీ, మన స్వార్థం కోసం మన పరిధుల్ని చిన్నవి చేసుకుని సాలె గూళ్ళు కట్టుకోవద్దు.

"ఈ మాటలు నీకు చెప్పాలని చాలా మాట్లు అనుకున్నాను. కానీ నీ మనఃస్థితి అందుకు అనుకూలంగా లేదని గ్రహించి, క్లుప్తంగా నా ఉద్దేశాన్ని స్లిప్ మీద రాసి పంపాను. నా మౌనంతో, నిర్లక్ష్యంతో నీ బలహీనతను పోగొట్టి నీలో పరిపూర్ణ వ్యక్తిత్వం, నిబ్బరం కలిగించాలని శత విధాలా ప్రయత్నించాను.

"కానీ నువ్వు మారలేదు. ఎప్పటికైనా మారతావనే ఆశ కూడా నిన్న బిందు నీ గురించి చెప్పిన విషయాలు విన్నాక చచ్చిపోయింది. అందుకే ఈరోజు మన మధ్య నాకై నేను నిర్మించుకున్న ఇనుపతెరని చీలుస్తూ వచ్చాను...." ఓటమి ధ్వనిస్తున్న గొంతుతో అంది.

దేవేంద్ర వేదాంతిలా నవ్వాడు.

"ఆఫ్టరాల్ మనం మనుషులం పద్మా! రాబోట్ లాటి మర మనుషులమయితే, అనుభూతులు మనల్ని వేధించేవి కావు. మనసుకి సౌరభం లాంటిదేమన్నా వుంటే అది ప్రేమ ఒక్కటే.

"నీ ప్రేమలో పడి నా కర్తవ్యాన్ని విస్మరిస్తాననే భ్రమ నీకెలా కలిగిందో తెలియదు. మహామహుల జీవితాల ఔన్నత్యం వెనుక తప్పకుండా ఒక స్త్రీమూర్తి ఉండి తీరుతుందంటారు. నువ్వు నాకలాంటి సహచరివి కావాలి. ప్రేమికుల జీవితాలెప్పుడూ విషాదాంతమేననే మన సాహిత్య నినాదం నిన్ను భయపెట్టిందేమోనని ఇన్నాళ్ళూ అనుకున్నాను. నేను గొప్పవాడినన్నావ్. మరింత గొప్పవాడినవాలంటే నువ్వు నాతో జీవితం పంచుకున్నప్పుడే సాధ్యం.... జీవితంలో నేను పెళ్ళి చేసుకుంటే కేవలం నిన్నే! లేకపోతే, యీ జన్మకింతే...." విరక్తిగా అన్నాడు.

పద్మ లేచి నిలబడింది.

దేవేంద్ర అలాగే నిర్లిప్తంగా చూస్తున్నాడు.

"ఓ.కే.... వస్తాను దేవేంద్రా" అంటూ అతన్ని ఏకాంతానికి వప్పగించి వెళ్ళిపోయింది.

దేవేంద్ర అలాగే స్తబ్దంగా ఉండిపోయాడు.

పద్మ ఎందుకు వచ్చినట్లు?

ఎందుకు వెళ్ళిపోయినట్లు?

ఏమి నిర్ణయించుకున్నట్లు?

ఇవే ప్రశ్నల మధ్య అతను ఎంతసేపు గడిపాడో అతనికే తెలియదు.

ఫోను మ్రోగినప్పుడు కాస్త తెప్పరిల్లి యాంత్రికంగా అందుకుని "దేవేంద్ర...." అన్నాడు.

"నేను పద్మని! నీతో మా నాన్నగారు మాట్లాడతారట... మాట్లాడు...."-

"హల్లో...."

"చెప్పండి సార్!"

నువ్వు మా అమ్మాయిని పెళ్ళిచేసుకుంటానన్నావట కదా?"

"అవునండీ...."

"కట్నం ఏమీ అక్కర్లేదుగా?"

మీ అమ్మాయే నాకు కట్నం...."

దట్స్ గుడ్ రేపు మా ఇంటికి రండి" ఫోను పెట్టేశాడు.

'పద్మా యూ ఆర్ టూ సెంటిమెంటల్' అనుకుంటూ నవ్వి హుషారుగా బయటకు నడిచాడు.

నెవర్ మీటే స్ట్రేంజర్

"మనమిప్పుడే కాకినాడ వెళ్ళిపోవాలి!" శివప్రసాద్ తల్లిని కంగారుపెడుతూ.

అనసూయమ్మ కొడుకువైపు విచిత్రంగా చూసింది.

"మరో రెండు మూడు గంటల్లో అందరూ బయల్దేరబోతున్నారుగా! ఆ కాస్తకే మనం విడిగా వెళ్ళిపోవడం దేనికి?" అందామె.



"లేదమ్మా! నాకు కాకినాడలో అర్జెంటు పని వుంది!" అన్నాడు శివప్రసాద్ ఇక ఏంతమాత్రమూ ఇక్కడ అరక్షణం కూడ వుండటానికి కుదరదన్నట్లుగా.

సింహాచలం నుండి తిరిగి వచ్చేటప్పుడు బస్‌లో అలేఖ్య సాయంత్రం 'టీ'కి రమ్మని ఆహ్వానించింది.

అందరూ తననే ఆసక్తిగా చూడటం గమనించి రావడం కుదరదని గట్టిగా చెప్పలేక "ఊఁ" అనేశాడు అతను.

ఊఁ అనకపోతే ఆమె, ఆమె స్నేహితులు బస్ ఆపేసి హంగర్ స్ట్రయిక్

మన్నెం శారద

గాని చేస్తారేమో ననిపించింది శివప్రసాద్‌కి.

అలేఖ్య ఒక్కతే అయితే తనకంత ప్రమాదం లేదు. అసలామెతో ఒంటరిగా మాట్లాడాలని మనసు ఉవ్విళ్ళూరుతోందికూడ.

కాని తనని అలేఖ్య పిలిచింది- తనతో స్వీట్‌నథింగ్స్ పంచుకోడానికి కాదు! ఆవిడ స్నేహితురాళ్ళంతా అక్కడ చేరి తననేవో ప్రశ్నలు వెయ్యాలట! ఆటోగ్రాఫ్స్ యివ్వాలట! సాయంత్రానికి ఎంతమందిని రెడీచేస్తుందో! వెళ్ళకపోతే బలవంతంగా ఎత్తుకుపోయేట్లున్నాయి వాళ్ళ ముఖాలు!"

ఒకోక్షణం ముందుకి జరుగుతూంటే, ఆ అలేఖ్య మిత్రబృందంతో సరాసరి యిక్కడికే దాడి చేస్తుందేమోనని భయంగా వుందతనికి.

తనేమాత్రం అలక్ష్యంగా మరో రెండు గంటలుండిపోయినా వాళ్ళకు దొరికిపోయినట్లే!

అలా వాళ్ళకి దొరికిపోవడం కన్నా డాల్ఫిన్స్ నోసెక్కి బే ఆఫ్ బెంగాల్లోకి దూకేయడం నయం!

వాళ్ళచూపులు చూస్తూంటూనే కాలిబొటనవ్రేలి దగ్గర్నుండి వణుకు ప్రారంభమవుతోంది అతనికి.

అతని ప్రమేయం ఏ మాత్రం లేకుండానే అతనో రచయితగా చాలమందికి తెలిసిపోయేడు.

ఎంతోమంది ఆసక్తిగా, రెప్పవేయడం కూడ మరచిపోయినట్లుగా తననే గమనించడం అతన్ని సిగ్గుతో కృంగదీసేసింది.

అతను నిజంగా రచయిత అయివుంటే ఆ థ్రిల్ ఎలా వుండేదో! కాని...., పులివేషం వేసిన నక్కలా .. ఛీ! ఛీ! ఇందులో అసలు రచయితని చూసివుంటే..?

ఆసలీ పెళ్ళికి వచ్చి తను చాల బుద్ధి తక్కువ పనిచేసేడు."

"ఎరక్కపోయి వచ్చి...." అని ఏడుస్తూపాడుకోవాల్సిన అగత్యం నిజంగా ఏర్పడింది శివప్రసాద్‌కి.

ఆ అలేఖ్య నిజం చెప్పాలని ప్రయత్నించినా.... వింటేగా!

ఆ అమ్మాయిమీద మొదటిసారిగా విపరీతమైన కోపంవచ్చేసింది శివప్రసాద్‌కి.

"ఈ అబద్ధాలు తన ప్రమేయం లేకుండానే ఒకదానిమీద మరొకటిగా పేరుకొని ఒక్కసారి పేకమేడలా కుప్పకూలిపోవడం ఖాయం! అప్పుడు తనపని.

"ఏంటంత కంగారు! అర్జెంటు పనివుంటే నువ్వెళ్ళరా శివా! అమ్మ మాతో పాటుగా బస్‌లో వస్తుందిలే! అప్పగింతలకి అక్క లేకుండా ఎలా?" అంది అతని పిన్ని సీత తొక్కం చేసుకుంటూ.

శివప్రసాద్ ముఖం అసహాయతతో ఎర్రబడింది.

ఇక ఏం మాట్లాడ లేనట్లుగా గబగబా తన వస్తువులు సర్దుకోసాగేడు.

అతను ప్రముఖ రచయిత శివప్రసాద్ అనే విషయమప్పుడే పెళ్ళివిడిదిలో దావానలంలా పాకిపోయింది.

చాలమంది- ముఖ్యంగా టీన్స్‌లో వున్న అమ్మాయిలు అతన్ని చూసి గుసగుసలు పోవడం, తొంగిచూడటం, పలుకరించాలని ప్రయత్నించడం అనసూయమ్మ కూడ గమనిస్తూనే వుంది.

ఈ కొన్ని గంటల వ్యవధిలో కొడుకు చేసిన ఘనకార్యమేమిటో ఆవిడకర్థం కాలేదు కాని.... [illegible] ఆకర్షించగల సమ్మోహనా శక్తి ఏదో తన కొడుకులో వుందని గర్వపడిందామె అంతరంగం.

శివప్రసాద్ తల్లిని గమనించడం లేదు.

మరికొన్ని నిముషాల్లో పందిరంతా ఈ విషయం పాకిపోయే ప్రమాదం కనిపించిందతనికి.

"[illegible] కూడ యింత గ్లామరుంటుందా?" అని ఆశ్చర్యపోయేడు కూడ.

"[illegible] ఏమో కాని....చాల సెన్సేషనే సృష్టించేడు!" అని [illegible].

[illegible] తప్పు తన జీవితాన్నిలా చుట్టేసుకోవడమే [illegible]!

[illegible] తననిలా వెంటాడి వేధిస్తుందని ఏ మాత్రమూ [illegible]!

[illegible] మనసుని అదుపులో పెట్టుకొని [illegible] అనసూయమ్మ.

అతను [illegible] గమనించలేదు.

ఒక క్షణం తటపటాయించి "అవును కాని శివా...." అంటూ ఆమె అతని వైపు చూసింది.

"ఏంటమ్మా!" అన్నాడతను తల్లివైపు తలఎత్తి చూసి.

ఆమె వెంటనే మాట్లాడలేక పోయింది.


డబ్బు అవసరమైనప్పుడే తల్లి అలా సందేహిస్తూ నసుగుతుందన్న విషయం అతనికి అనుభవ పూర్వకంగా తెలుసు.

అందుకే "డబ్బేమైనా కావాలామ్మా!" అన్నాడతనే జేబులోంచి పర్సు బయటికి తీస్తూ.

"[illegible] నసుగు తున్నట్లుగా.

"[illegible] ఖర్చైపోతున్నది!" అన్నాడు శివప్రసాద్ బాగ్ [illegible].

[illegible] అనసూయమ్మ ముఖంలో చిరునవ్వు తొంగిచూసింది.



"నేనడిగిందానికి తిన్నగా జవాబు చెబుతావా ?" [illegible]

శివప్రసాద్ కూడ నవ్వి "అదేం ప్రశ్నమ్మా! [illegible] జవాబు చెప్పనా ?" అన్నాడు [illegible] కూర్చుని తలదువ్వుకుంటూ.

[illegible]

[illegible]

[illegible] దించిస్తున్నట్లే కనిపిస్తుందా తల్లి కళ్ళకి.

ఆ అనుభూతిలో వున్న ఆనందం [illegible]

అది కేవలం మాతృత్వాన్ని పొందిన స్త్రీ మాత్రకే పరిమితం.

అనసూయమ్మ చనువుగా అతని చేతిలోని దువ్వెన తీసుకొని కొడుకు తల దువ్వి "ఛ! ఛ! తలస్నానం చేసి ఎన్నాళ్ళయిందిరా శివా!" అంది దువ్వెనలో మట్టి చూస్తూ.

తల్లి పమిట చెంగుతో ముఖం తుడుచుకుంటున్న శివప్రసాద్ తలెత్తి "ఏం ?" అన్నాడు అమాయికంగా

"ఈ మట్టి చూడు నేను కుంకుడు [illegible] పోస్తాను... [illegible] చేస్తావు! [illegible] కట్టుకోవు!" [illegible]

ఆ మాటకి ఎవరో [illegible]

గాభరాగా చుట్టూ చూసేడు.

ఎవరో యిద్దరమ్మాయిలు అతనటు చూడగానే గబుక్కున పక్కకి తప్పుకున్నారు.

శివప్రసాద్ సిగ్గుతో తల కొట్టేసినట్లయింది.

కోపంగా తల్లి చేతిలోని దువ్వెన ఊడబీక్కున్నాడు.

"నువ్వింతే ! మరీ చిన్న పిల్లాడిలా చేసి మాట్లాడతావు ! వాళ్ళు చూడు ఎలా నవ్వుతున్నారో !" అన్నాడు ఉక్రోషంగా,

మందారంలా కోపంతో ఎర్రబడిన కొడుకు ముహం చూసి అనసూయమ్మ పైకే నవ్వేసింది.

"ఇంతలోకే నీకేం పరువు నష్టం కాదులే ! వచ్చిందగ్గర్నుండీ చూస్తూనే వున్నాను— ఈ వూరి అమ్మాయిల భాగోతం ! ఎప్పుడూ మగాణ్ణి చూడనట్లు ! వెళ్ళగానే ఒక అరసోలెడు ఉప్పుతో దిష్టితియ్యాలి !" అంది.

శివప్రసాద్ తల్లి మాటలు పట్టించుకోలేదు.

గబగబా బాగ్ తీసుకొని "నేనెళ్ళొస్తాను మరి ! రేపే మనం తిరిగి హైద్రాబాదు బయల్దేరాలి !" అన్నాడు,

"అది కాదురా !" అంటూ మొదటి కొచ్చిందావిడ. "తొందరగా చెప్పమ్మా నాకు మళ్ళీ బస్ టైము దాటి పోతుంది !" అన్నాడు శివప్రసాద్ కొంచెం విసుక్కుంటున్నట్లుగా.

"అదేరా ! సింహాచలంలో నీతో బస్సెక్కినమ్మాయి...." అంటూ ఆగి కొడుకు కళ్ళలోకి చూసింది అనసూయమ్మ సందేహంగా.

తల్లి చూపులోని భావాలు చదివిన శివప్రసాద్ కొద్దిగా తడబడి "ఆ అమ్మాయి.... అవును.... అమ్మాయే !" అన్నాడు కంగారుగా.

కొడుకు తడబాటు చూసి అనసూయమ్మకి నవ్వు రాబోయింది కాని, నవ్వితే [illegible] బలవంతంగా నిగ్రహించుకొంది.

"బాగుందిరా నీ మాటలు ! సలక్షణంగా వున్న ఆ పిల్లని అమ్మాయి అనడానికి ఎన్ని గుండెలు కావాలి ? నేనడుగు తున్నది ఎవరమ్మాయని !" అంది మెత్తగా.

[illegible] ఐక్యరాజ్య సమితి మొదటి [illegible] ఆ సమావేశం ముగిశాక ఆయన అందరినీ ఉద్దేశించి మాట్లాడారు.

"[illegible]"

"నాకు తెలీదమ్మా! ఆ అమ్మాయే....నాతో వచ్చి మాట్లాడిందంతే!" అన్నాడు గాభరాగా.

కొడుకు మాటలు ఎవరైనా వింటున్నారేమోనని అటూ ఇటూ దిక్కులు చూసింది అనసూయమ్మ.

"ష్! ఎవరైనా వింటే నవ్విపోతారు. ఆడపిల్ల పాటి ధైర్యం నీకు లేనందుకు! ఇంతకీ ఆ అమ్మాయి నీకు నచ్చిందా?" అందామె తెలివిగా.

తల్లి మాటలకి అతని ముహం సిగ్గుతో ఎర్రబడి పోయింది.

"ఏంటమ్మా నీ మాటలు! నాకు టైం లేదు వస్తా!" అంటూ బాగ్ తీసుకొని ఎవరో తరుము తున్నట్లుగా విడిదిలోంచి బయటపడ్డాడు శివప్రసాద్.

అమ్మాయి నచ్చలేదనో.... మరేదో అయిష్టంగా మాట్లాడనందుకు అనసూయమ్మ అనుమానం మరింత బలపడింది.

"పిచ్చి సన్నాసి!" అంటూ నవ్వుకుందామె.

"అక్కా!" అంటూ పక్కగదిలోంచి గట్టిగా కేక పెట్టి పిలచింది సీత.

అనసూయమ్మ ఆలోచనల్లోంచి బయటపడి "వస్తున్నా!" అంటూ ఆ గది వేపు నడిచింది.

హాల్లో దరిదాపు యాభయి సంవత్సరాలున్న వ్యక్తి ఒకతను కూర్చుని వున్నాడు.

సీత గోడకి జారబడి ఆయనతో మాట్లాడు తోంది.

అతను అనసూయమ్మని చూడగానే "నేను గుర్తున్నానా అక్కయ్యా !" అన్నాడు వరుస కలుపుతూ.

అనసూయమ్మ అతని వైపు అయోమయంగా చూసి "ఎవరూ" అన్నట్టుగా చెల్లెలి వైపు చూసింది.

"మన అర్జునరావు అన్నయ్య బలరామయ్య తాతగారి కొడుకు !" అంటూ వరుసలు చెప్పింది సీత.

అనసూయమ్మ గుర్తు తెచ్చు కుంటున్నట్లుగా నవ్వింది.

"ఇంకా ఏం గుర్తుండానులే! రాక పోకలుండేగా ! ఎప్పుడో చిన్న తనంలో కాకినాడలో అనుకుంటా.... ఆఖరి సారి చూసేను. ఎంత మారిపోయేవక్కయ్యా ! ఆ రూపమే లేదు !" అన్నాడు అర్జునరావు బాధపడుతున్నట్లుగా,

ఆ రోజులు గుర్తొచ్చినట్లుగా అనసూయమ్మ ముఖం మ్లానమయ్యింది.

"ఇప్పుడు ఫర్లేదులే అన్నయ్యా! అక్కయ్య ఆ కష్టాలన్నీ గట్టెక్కేసినట్లే! శ్రీరామ చంద్రుడిలాంటి కొడుకు ! ఒక్క క్షణం ముందొచ్చివుంటే చూసేవాడివి!" అంది సీత నవ్వుతూ.

"నిజంగానా ! ఏం చేస్తున్నాడు ?" అంటూ వివరాలడిగేడాయన.

అనసూయమ్మ కొడుకు చేస్తున్న ఉద్యోగం సంగతి చెప్పింది.

"బాగుంది ! ప్రయోజకుడయ్యేడన్న మాట ! సంబంధాలేమైనా చూస్తున్నావా ?" అన్నాడు అర్జునరావు సీత యిచ్చిన కాఫీ తాగుతూ.

"నా కెవరున్నారు ఆ సంగతులు చూడ్డానికి ! వాడికా పెళ్ళి ధ్యాసలేదు !" అంది అనసూయమ్మ దిగులుగా.

"బాగుంది ! కల్యాణం వస్తే ఆగుతుందా ! ఎప్పుడో చిన్నప్పుడు చూసేను వాణ్ణి ! ఎర్రగా బుర్రగా బాగానే వుండుంటాడు. మా పిల్ల పెంకిది ! లేకపోతే నా అల్లుణ్ణి చేసుకునే వాణ్ణి !" అన్నాడాయన నవ్వుతూ.

"మాకంత అదృష్టమా !" అంది అనసూయమ్మ నిరాశగా.

"ఇందులో అదృష్టమేముంది ? మీ వాడికి పెళ్ళాం, మా పిల్లకి మొగుడూ కావాల్సిందేగా ! ఏం చెప్పి దాన్ని తల్లిలేని పిల్లని కాస్తగారాంగా పెంచే చెడగొట్టేను. అది పెళ్ళంటే పెళ్ళి.... పెడాకులంటే పెడాకులు చెయ్యాల్సిందే ! అయినా ఒక ప్రయత్నం చేద్దాం ! వెళ్ళగానే మీ వాడి ఫొటో ఒకటి పంపించు. మా అమ్మాయి టేబుల్ మీద పెట్టి ఒక ట్రయల్ వేస్తాను !" అన్నాడాయన హాస్యధోరణిలో.

అనసూయమ్మ ఆయన మాటలకి నవ్వి 'అలాగే' అన్నట్టుగా తలూపింది.

అనసూయమ్మ ఎడ్రస్ చీటిమీద వ్రాసిస్తూ "పెళ్ళికి రాలేదేం అన్నయ్యా!" అంది సీత.

"ఎక్కడమ్మా ఆ వయానికిన్ నచ్చేక ఎక్కడకెళ్తే ఏం తింటానో అని



వైజాగ్: విక్రమా ఫిలింస్, సీడెడ్: వి.యం.సి. ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్.

బయటికి రానివ్వడం లేదు అమ్మాయి ! ఇప్పుడయినా సముద్రపుబొడ్డుకని యిలా చక్కా వచ్చేను. ఎన్నాళ్ళయిందని మిమ్మల్నందర్నీ చూసి" అన్నాడు అర్జునరావు ఆప్యాయంగా.

"మొత్తానికి అమ్మాయి అదుపాజ్ఞలలో చిక్కుకున్నావన్నమాట !" అంది సీత నవ్వుతూ.

"నిజమే ! అమ్మాయికి పేరుకి నేను తండ్రినే కాని...నిజానికి ఆమెలో కన్నతల్లిని చూసుకుంటున్నాను. మన చేతుల్లో లాలింపబడ్డ పిల్లలు పెద్దవాళ్ళయి ప్రేమతో మనల్ని శాసిస్తుంటే...ఆ అనుభూతి మాటల కందనిది ! నా రాజీపోయి ఇన్నాళ్ళయినా నేను బతికున్నానంటే....నా కూతురికి నా పట్లవున్న వాత్సల్యమే!" అలా చెబుతున్నప్పుడు ఒక రకమైన ఆనందోద్వేగంతో ఆయన కంఠం సన్నగా వణికింది.

అనసూయమ్మతో పాటు సీత కూడ చలించిపోయినట్లు చూశారతనివైపు.

"అసలు సంగతి చెప్పడమే మరచిపోయేను. మా వాడు రచయితట కూడానా ! ఈ సంగతి ఇప్పుడే పెళ్ళియింట్లో అమ్మాయిలు గుసగుస లాడుతుంటే తెలిసింది. మా అక్కయ్యయినా చెబితేగా !" అంది సీత అక్కగారి వైపు నిష్ఠూరంగా చూస్తూ.

అనసూయమ్మ చెల్లెలివైపు ఆశ్చర్యంగా చూసింది. అప్పటి కర్థమయ్యింది- అమ్మాయిలెందుకంత ఆసక్తిగా తన కొడుకుని గమనిస్తున్నారో !

ఎంతో మందిలో లేని ఒక ప్రత్యేకత తన కొడుకులో వుందనుకునే సరికి ఆమెకు కాస్త గర్వం కూడ కల్గింది.

"అలాగా ! నేను పాత మనిషిని కదా ! ఇప్పటి కుర్ర రచయితల గురించి తెలియదు !" అన్నాడు అర్జునరావు సంభ్రమంగా.

"నాకు మాత్రం యిలాంటివేం తెలుసు ! ఏదో వాడి గదిలో కూర్చుని అర్థరాత్రి వరకూ రాసుకుంటూనే వుంటాడు! కథలే కాబోలు!" అంది అనసూయమ్మ కాస్త గర్వంతో కూడిన అమాయికత్వంతో.

"మరి నేనెళ్ళొస్తాను. వెళ్ళగానే ఫోటో పంపడం మాత్రం మరచి పోకు!" అన్నాడాయన గుమ్మం దాటుతూ.

ఆవిడ అలాగేనంటూ తల వూపింది.

ం ం ం ం

ఆ అందమైన సాయింత్రం డాబా మీద చేరిన అలేఖ్య మిత్రబృందం ముఖాల్లో ఒకలాంటి అసహనం తాండవిస్తోంది.

అందరూ మాటిమాటికి వాచీలవైపు చూసుకుంటూ నిట్టూరుస్తున్నారు. మరో క్షణం ఆశగా వీధిపైగా చూపులు సారిస్తున్నారు.

తూర్పు కనుమల వెనుక ఎర్రబడిన ఆకాశాన్ని చిరుచీకటి పరదాలు మెల్లి

ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు జాన్‌ఫోర్డ్. ఎక్కువగా నావహో, చెయెన్నీ తెగలవారితో వెస్టర్న్ సినిమాలు తీస్తూండేవాడు. "చెయెన్నీ ఆటమ్" చిత్రం రెడ్ ఇండియన్స్‌మీద సానుభూతి కలిగించే విధంగా నిర్మించబడింది. ఆ చిత్రంలో ఫోర్డ్ సినిమాల్లో ఎక్కువగా నటించిన జాన్ వెన్ లేకపోవడం గమనించి నావహో ఒకతను ఫోర్డ్ నడిగాడు "ఈ సినిమాలో మేము గెలుస్తామని జాన్‌వేన్ని తీసుకోలేదు కదూ?"

మెల్లిగా కప్పుతున్నాయి.

నీలంరంగు మిశ్రమం చేసిన ప్లేట్‌లో నల్లరంగు బ్రష్ పడేసినట్లుగా సముద్రం క్రమక్రమంగా నల్లబడుతోంది!

డాబా మీద అమర్చిన టేబుల్స్‌మీద పరచిన తెల్లటి గుడ్డలు గాలి విసురికి కదల్తున్నాయి. వాటిమీద అమర్చిన ఫ్లవర్‌వాజు పడిపోకుండా పట్టుకుంటూ అడిగింది వినోద "ఈయన గారింకా వస్తారని ఆశ వుందా నీకు?" అంటూ.

"డెఫినిట్‌గా వస్తారు!" అంది అలేఖ్య ఎంతో నమ్మకంగా వీధివైపు చూస్తూ.

"ఇంకా ఎప్పుడు? అర్ధరాత్రా?" అంది మరో అమ్మాయి చిరాగ్గా.

"పగటి వెలుగులో అమ్మాయిల మొహాలు చూడాలంటే భయమేమో!" మరో అమ్మాయి కొంటెగా నవ్వుతూ.

"పొద్దుటే మన మజాకా కాస్త రుచి చూసేడుగా! ఇంకేం వస్తాడు! నాకు నమ్మకం లేదు!" అంది ఇంకో అమ్మాయి.

"ఇంతకీ మనకి భయపడే హేండిచ్చేడంటావా?" సందేహంగా అడిగింది వినోద.


"ఆయనలాంటి వాళ్ళని చూడటం మనకి అరుదైన విషయం కావొచ్చు కాని- మనలాంటి వాళ్ళని ఆయన రోజుకి డజను మందిని స్టడీ చేస్తుంటారు. ఆయన రచయిత! మైండిట్!" అంది అలేఖ్య కోపంగా.

స్నేహితురాళ్ళంతా అలేఖ్య వైపు చిత్రంగా చూసేరు.

"అది అతని మీద ఈగని కూడ వాలనివ్వడం లేదు!" అందొకమ్మాయి నవ్వుతూ.

"అది మనందరి కంటె చాల వెనుక అతని రచనలు చదవడం ప్రారంభించింది. అందుకే అంత యిది! ఎక్కడో విన్నాను, కొత్తమతం తీసుకుంటే గుర్తు లెక్కువట!" అంటూ వెక్కిరించింది వినోద.

అలేఖ్య వినోదవైపు చురుగ్గా చూసింది



శివప్రసాద్ అన్నమాట తప్పించి- తప్పించుకున్నాడని ఆమెకి లోలోపల చాల బాధగానే వుంది. అసలీ కోతి మూకనంతా చేర్చకుండా ఒంటరిగా ఏ బీచ్ కో రమ్మంటే అతను తప్పక వచ్చేవాడేమో ! తనే పొరబాటు చేసింది. వీళ్ళంతా తన అభిమాన రచయితతో కాస్సేపు ఇష్టాగోష్ఠి ఏర్పాటు చెయ్యమంటే వాళ్ళమాట తీసేయ లేతపోయింది. పొద్దుట సింహాచలంలో వీళ్ళు చేసిన అగడానికే అతను అంబాజీపేట ఆముదం తాగినట్లుగా ముఖం పెట్టేడు. అందుకే తెలిసి....తెలిసి వీళ్ళ చేతికి చిక్కడం యిష్టం లేక తప్పించుకున్నాడా ?" అర్థం కావడం లేదు అలేఖ్యకి.

చూస్తుండగానే చీకటి దట్టంగా నాల్గుదిక్కుల్ని ఆక్రమించింది.

వీధుల్లో రద్దీ తగ్గడం మూలానేమో సముద్రపు ఘోష స్పష్టంగా వినిపిస్తోంది.

సెర్చిలైటు భ్రమణాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఆకాశంలో నక్షత్రాలు ఒక్కొటొక్కకటిగా పొడుస్తున్నాయి.

ఇక అతను రాడని మనసు స్పష్టం చేస్తున్నా ఏ క్షణమన్నా రాక పోతాడా అనే ఆశమాత్రం ఆమెలో పూర్తిగా అడుగంటి పోలేదు.

గుండెల్లోంచి ఉబికి వస్తోన్న నిరాశని, నిస్పృహని తట్టుకో లేనట్లుగా ఆమె కళ్ళు తడి అయ్యేయి.

అలేఖ్య స్నేహితురాళ్ళకేమీ పట్టలేదు.

"ఇక ఆ మహాను భావుడు తప్పించుకున్నట్లే! మనమెంత సేపు కడుపులు మాడ్చుకుంటాం!" అంటూ ఒక తిండిపోతు అమ్మాయి అనడమే తడవు మిగతా వాళ్ళు దాని కోసమే ఎదురు చూస్తున్నట్లుగా ట్రేల్లో అమర్చిన పేకట్లుమీద విరుచుకు పడ్డారు.

"నువ్వేన్నయినా చెప్పు! అతనికి తనే మహారచయితనని చాల గర్వం. అందుకే ఇలా వస్తానని చెప్పి మరీ దగా చేసేడు" అంది ఒకమ్మాయి అలేఖ్యవైపు ఓరగా చూస్తూ.

"ఉండే తప్పేం కాదులే! నీకు లేదూ గర్వం! ఫలానా రచయిత కధ బాగుందన్న వుత్తరం పడినందుకే పత్రిక పట్టుకుని వారం రోజులు కాలేజీ చుట్టూ తిరిగేవు! మరి ఏలెవెల్లో వూహించుకుంటే అతనికెంత గర్వం వుండాలి!" అంది అలేఖ్య వెక్కిరింపుగా.

"చెప్పేనుగా అలేఖ్య అతన్నంటే వూరుకోదని!" అంది ఆ అమ్మాయి వెటకారంగా.

"ఏది ఏమైనా ఆర్టిస్టులకి గర్వం వుండకూడదు!" అంది వినోద.

"నిజమే! వుండకూడదు! అతనే అనివార్య పరిస్థితులవల్ల రాలేకపోయేడో ఏ మాత్రం ఆలోచించకుండా ఎందుకలా ఎవరికి తోచిన వ్యాఖ్యానాలు వాళ్ళు చేసెయ్యడం!" అంది అలేఖ్య కోపంగా.

ఇంత చిన్న విషయానికే ఆ అమ్మాయి కళ్ళు ఎర్రబడి పోవడం అలేఖ్య స్నేహితురాళ్ళకి ఆశ్చర్యాన్ని కల్గించింది.

అసలు అలేఖ్య బాధ అక్కడెవరికీ తెలియదు. తనతో ఇంత దగ్గర అనుబంధం వుండికూడ అతను పట్టనట్లు నిర్లక్ష్యంగా ప్రవర్తించేడన్న విషయం ఆమె మనసుని గాయం చేస్తోంది.

తనపట్ల నిర్లక్ష్యమా? నిరాసక్తతా?

—ఎంతో మందిలో తనూ ఒకర్తి కాదుకదా!

అలా అనుకోగానే ఆమె సున్నితమైన శరీరం చిగురాకులా కంపించి పోయింది.

రాబోతున్న కన్నీళ్ళని బలవంతంగా నొక్కిపట్టిందామె.

సరిగ్గా అప్పుడే ఇంటిముందొక ఆటో ఆగినశబ్దం!

అందరి దృష్టి అటు మళ్ళింది!

శివప్రసాద్ కాని వచ్చేడేమోనని అందరూ బిలబిల లాడుతూ పిట్టగోడ దగ్గరికి పరిగెత్తుకొచ్చేరు.

అలేఖ్య క్షణం అదోలా అయ్యింది.

అతను కాని వచ్చేడేమోన్న ఆశ యింకా మనసులో మిణుకు మిణుకు మంటూనే వుంది! అయినా వెళ్ళి చూడాలంటే అదోలాంటి టెన్షన్!

మెల్లిగా తనూ పేరాపెట్ వాల్ దగ్గరికి నడిచింది.

ఆటో దిగి ఆయాసంగా మీటర్ రీడింగ్ పే చేస్తున్న తండ్రిని చూడగానే ఆమెని నిరాశ మళ్ళీ నిలువునా కప్పేసింది.

జారి పడబోతున్న కన్నీటి చుక్కని స్నేహితులకి కనిపించకుండా తుడుచుకుంది.

గేటు తీసి రాబోతున్న అర్జునరావు పైకి చూసేడు.

డాబా మీద దీపపు కాంతిలో కలువపూల స్వచ్ఛంగా కళకళ లాడుతోన్న అమ్మాయిల ముఖాల్ని చూడగానే ఆయన ముఖం వికసించింది.

"ఏంట్రా, పైన సమావేశమయ్యేరు?" అన్నాడాయన నవ్వుతూ

"ఒక చిన్న పార్టీ చేసుకుంటున్నాం బాబాయ్ గారూ!" అంది వినోద.

"ఏంటి విశేషం?" అంటూ ఆయన మెల్లిగా మెట్లెక్కి వాళ్ళలో కలిసి పోయేడు హుషారుగా.

వినోద ఆయనకి స్వీటందించబోతే ఆయన అలేఖ్య వైపు చూస్తూ "వద్దులే! నేను తినకూడదుగా!" అన్నాడు జాలిగా. తండ్రి ముహం చూస్తే నిజంగానే జాలి పుట్టుకొచ్చింది అలేఖ్యకు.

'ఈ రోజుకి తీసుకోండి!' అంది నవ్వుతూ.

ఆయన ఆనందంగా స్వీటందుకుని తింటూ 'ఇక చెప్పండి, ఈ తతంగ మంతా దేనికో!' అన్నాడు అక్కడే వున్న ఓ కుర్చీలో కూలబడుతూ.

"ఏం లేదంకుల్! ఈ రోజు ఒక ప్రఖ్యాత, సంచలన, యువరచయిత పొద్దుట పెళ్ళిలో కలిసేరు. సరేకదా సరదాగా పార్టీ యిద్దామని మర్యాదాగా పిలిస్తే....తప్పించుకున్నాడు. ఇంతకీ మా రసగుల్లాలు, జీడిపప్పు పకోడి అతనికి ప్రాప్తంలేదు." అందొకమ్మాయి శివప్రసాద్ మీద జాలిపడిపోతూ.

"ఎవరమ్మా అతను?"

"శివప్రసాదని నీకు తెలియదులే అంకుల్!" అంది వినోద. అర్జునరావు


LAKSHMI PUBS
మహేశ్వరీ మూవీస్
బంగారుచిలక
యస్.పి.వెంకన్నబాబు • అనిల్‌కుమార్

ఆలోచనగా చూస్తూ 'శివప్రసాద్ ?' అన్నాడు.

"నువ్వు చదివేవా అంకుల్ అతని నవల్సు ?" అంటూ ఆశ్చర్యంగా అడిగిందొక అమ్మాయి.

అర్జునరావు జవాబు చెప్పకుండా జేబులో కాగితం తీసి చూసి.... "అతను ప్రొద్దుట సింహాచలం పెళ్ళికి గాని వచ్చేడా ?" అన్నాడు.

ఆలేఖ్య తండ్రివైపు విస్మయంగా చూసి 'నీకు....నీకాయన తెలుసా డేడీ !' అంది.

"నా కతను డైరక్టుగా తెలియదు కాని....వాళ్ళమ్మ తెలుసు. అతను వాళ్ళ పిన్ని కొడుకు రాజా పెళ్ళికి వచ్చేడట !"

'అవునా !' అంది ఆలేఖ్య పట్టలేని సంతోషంతో.

"అవునర్రా ! మీరంతా మీ స్నేహితురాలి పెళ్ళంచే ఎవరిదో అనుకున్నాను ఇంతాచేసి పెళ్ళికొడుకు మా సీత కొడుకే !" అన్నాడు అర్జునరావు గర్వంగా.

వాళ్ళంతా అర్జునరావు కేసి అర్థం కానట్లుగా చూసేరు.

"ఇంకా అర్థం కాలేదా మీకు ! మీ రచయిత శివప్రసాద్ మీ స్నేహితురాలి భర్తకి అన్నగారవుతాడు! ఇప్పటి కయినా తెలిసిందా ?" అన్నాడాయన నవ్వుతూ.

వాళ్ళందరి ముహాల్లో చెప్పలేనంత ఆనందం తాండవించింది. శివప్రసాద్ తమకి చాల దగ్గర వాడయిపోయినట్లుగా ఫీలయి పోసాగేరు.

"సీత యిప్పుడే చెప్పింది. అతనేవో కథలవీ రాస్తాడని !" అన్నాడు అర్జునరావు వాళ్ళకి కావాల్సిన ఇన్ఫర్మేషన్ తను యివ్వగల్గుతున్నందుకు ఒక విధంగా సంతోష పడుతూ.

"మై గుడ్‌నెస్! ఆవిడ చెప్పేవరకూ మీకు తెలీదన్నమాట !" అంది వినోద నెత్తిమీద చెయ్యిపెట్టుకొని.

"ఈ వయసులో ఈ కుర్రకారు కథలు చదవడానికెక్కడ కుదురుతుందమ్మాయ్ !" అన్నాడు అర్జునరావు.

ఆలేఖ్య మెల్లిగా తండ్రి పక్కకొచ్చింది.

ఆ అమ్మాయి మనసులో కోటి సందేహాలు సముద్ర తరంగాల్లా లేచి ఒకదానితో మరొకటి పోటీ పడ్తున్నాయి.

"డేడీ !" అంటూ పిలిచింది మెల్లిగా.

అర్జునరావు కూతురి వైపు తిరిగి 'ఏంటి బేబీ !' అన్నారు.

"ఇంతకీ....నువ్వాయనతో మాట్లాడేవా డేడీ ! ఇప్పుడాయన మన యింటి కొస్తున్నట్లుగా చెప్పలేదా ?" అంటూ అడిగింది ఆలేఖ్య మెల్లిగా.

"మాట్లాడే వాడే ! నేను వెళ్ళేసరికే అతను వెళ్ళిపోయేడు !" అన్నాడు అర్జునరావు.

"ఎక్కడికి !" కంగారుగా అడిగింది వినోద.

చర్చిల్ ఓసారి దారిన పోతుంటే ఓ పాప ఎదురొచ్చింది.

"గుడ్‌మార్నింగ్ అంకుల్! ఎక్కడికెళ్తున్నావ్" అనడిగింది పాప.

"ఇంటికి 'టీ' తాగటానికెళ్తున్నాను! నువ్వెక్కడికెళ్తున్నావ్ పాపా?"

"నేనూ ఇంటికే! 'టీ' ఉందో లేదో చూడ్డానికి"

చర్చిల్ తన ఆత్మకథలో ఈ విషయం ప్రస్తావిస్తూ ఆ చిన్న జవాబు తనపై ఎంత ప్రభావం చూపింటో నాలుగయిదు పేజీలు రాశాడు. ●

"కాకినాడ! ఒక్క-క్షణం ముందొస్తే మా వాణ్ణి చూసేవాడివి కదా అంటూ ఎంతో ఇదయింది అనసూయమ్మ, రేపు...గోదావరి ఎక్స్‌ప్రెస్‌కి వాళ్ళమ్మని తీసుకొని హైద్రాబాదు వెళ్తాడట!" అంటూ మిగతా వివరాలు తాపీగా చెప్పేడు అర్జునరావు.

అవమానంతోనూ, ఆశాభంగంతోనూ అక్కడ వాళ్ళందరి ముఖాలు అదోలా అయిపోవడం ఆయన గమనించలేదు.

అలేఖ్య కళ్ళలో చెప్పలేని నిరాశ, నిస్పృహ చోటు చేసుకొన్నాయి. ఆమె వెంటనే సర్రున మెట్లు దిగి క్రిందకి వెళ్ళిపోయింది.

వినోద నిటారుగా నిలబడి "మమ్మల్ని ఫూల్స్‌ని చేసేదన్నమాట!" అంది.

ఆ అమ్మాయి గొంతులో తీవ్రభంగపాటు తాలూకు అవమానం కదలాడింది స్పష్టంగా.

వెంటనే 'అయిడియా' అంటూ చరచరా మెట్లు ఉరుకుతున్నట్లుగా క్రిందకి దిగింది వినోద.

మిగతా వాళ్ళు వినోద ఏం చేయబోతుందో తెలియక ఆశ్చర్యంగా అనుసరించేరు.

వినోద వెంటనే టెలిఫోన్ దగ్గరకెళ్ళి ఒక నెంబర్ డయల్ చేయసాగింది.

వినోద ఎవరికి ఫోన్ చేస్తుందో అర్థంకాక అలేఖ్య ఆ గదిలో కొచ్చింది.

'ఎవరికి? ఎక్కడికి' అన్న అలేఖ్య ప్రశ్నలు ఆమె వినిపించుకోలేదు.

మరో నిముషంలో కనెక్షన్ దొరికింది.

"హలో! కావ్యా! నేను వినోదని! అవును వైజాగ్ నుండే! రేపు సాయంత్రం....గోదావరికి శివప్రసాద్ అవును సంచలన రచయిత శివప్రసాదే...., ఆ...కాకినాడ కంపార్టుమెంటులో ఖచ్చితంగా వుంటాడు....రాజమండ్రి కోటా కూడ అందులోనేగా! ఆయన గారికి అభిమానులంటే పిచ్చిక్రేజ్! ఇక్కడా మేమంతా వేసిన పిచ్చిప్రశ్నలకి ఎంతో....ఓపిగ్గా జవాబులిచ్చేడు! ఆటోగ్రాఫ్‌లు కూడ తీసుకున్నాం. మీరు కూడ....అంతా వెళ్ళండి!....టైము....చాల తక్కువంటావా? ఫర్వాలేదు! ఆయన చేతివేళ్ళలో కంప్యూటర్ సిస్టమ్ వుంది...

నిముషానికి అరవై సంతకాలు చెయ్యగలడు!....మీ క్లాస్‌మేట్స్‌ని అందర్నీ తీసు కెళ్ళు...మరచి పోవద్దు. బెస్టాఫ్ లక్ !" అంటూ కసిగా రిసీవర్ని హుక్ మీద పెట్టేసింది వినోద.

అలేఖ్యతో పాటు ఆమె స్నేహితురాండ్రంతా మతి చెడిన వాళ్ళలా ఆశ్చర్యంగా చూసేరు వినోదవైపు.

మొదటగా అలేఖ్యే తేరుకొని అడిగింది "ఎవరికి నువ్వు ఫోన్ చేసింది ?" అంటూ.

"నా కజిన్ కాత్యాయినికి, అది విమెన్స్ కాలేజి యూనియన్ లీడర్. ప్రాక్టికల్ జోక్స్ అంటే దానికి ప్రాణం. వందమందిని తక్కువ తీసుకెళ్ళదు!" అంది వినోద వేళ్ళు విరుచుకుంటూ

"ఛ! ఛ! చాల తప్పుపని చేసేవే!" అంది అలేఖ్య కంగారుగా.

"అతని కంటేనా! తప్పు ఒప్పులేం లేవు! చిన్నఫన్! ఈ దెబ్బకి మహా రచయితగారి చెయ్యి మూడు రోజులు పనిచెయ్యదు. తెలుసుకుంటాడులే అమ్మాయిల సంగతి!" అంది వినోద తల నిర్లక్ష్యంగా ఎగరేస్తూ.

వినోద చేసిన పనికి అలేఖ్య తప్ప మిగతా మిత్రబృందం అంతా ఎంతగానో సరదా పడిపోయింది.

ఆ మర్నాడు రాజమండ్రి స్టేషన్లో జరగబోయే సంఘటన్ని ఇప్పటి నుండే వూహించుకుంటూ నవ్వులతో ఇళ్ళదారి పట్టేరు.

O O O

అందరూ వెళ్ళిపోగానే అలేఖ్యని విపరీతమైన ఒంటరితనం ఆవరించేసింది.

శివప్రసాద్ ఎందుకు తననింత అలక్ష్యం చేసి వెళ్ళిపోయేడో ఆమెకు అంతుపట్టలేదు.

తనని చూడగానే అతని కళ్ళలో మెరిసే మెరపులో కుటిలత్వం కనిపించ లేదామెకు !

అనుకోకుండా తిరిగి గమ్మత్తుగా కలిసి, గుండెలో ఒదిగి నిక్షిప్తంగా వున్న ఆశల్ని, కోరికల్ని తన ఉనికితో ఉవ్వెత్తున కెరటాల్లా లేవగొట్టి తనకేం సంబంధం లేనట్టు వెళ్ళిపోయేడంటే...?

అలేఖ్య ఆ నిజాన్ని భరించ లేకపోయింది.

ప్రేమలోని వ్యధ గుండెని కుదిపి కన్నీటి రూపంలో బయటపడింది. అప్పుడుగాని మనశ్శాంతి లభించలేదామెకు.

ఆ రాత్రి ఆమెకు సుదీర్ఘమై మొదటిసారిగా జీవితంలో భరించలేని ఆవేదనకి గురిచేసింది.

—————— ఇంకావుంది ——

సందర్భప్రే(రణ)లాపనలు

తెలిపే శిల్పి

గుడ్డొచ్చి పిల్లని
వెక్కిరించిందట
అవ్వను......మరే
నేను గుడ్డొచ్చి
కన్నెపిల్లని
వెక్కిరించిందట
ఎంతటి ఉలిపిస్టైనా
కన్నుకలిపి
గుండెమలిపి
మనసుమలిపి
పెళ్ళికి దింపే వయసులిపి
నిజంగా భలే చలిపి

వ్యవస్థ-అవస్థ

క్షణికమైనా
లాక్షణికమైనా
డబ్బు తీసుకోని
చేసే సంసారం
ఆడదైతే వ్యభిచారం
మగాడైతే ఆచారం
అందుకే
వైవాహిక వ్యవస్థలో
ఏ వేలకో పడిపోయేవారు
కోవెలగా నిలబడి పోతేరు.

— రాజీ.

వెలుగూ-వేడీ



నాకు తెలిసిన శకుంతలని పరిచయం చేస్తాను.

సిరిపురం జగన్నాథం పండితులంటే మా సీమలోని నాలుగు జిల్లాల్లోనూ మంచి పేరు. ఆయుర్వేదంలో దిట్ట, అర్చకత్వంలో గురుత్వం వుంది. ఆయన ఏడుగురు సంతానంలో ఆరోపిల్ల శకుంతల. ఎప్పుడూ పూజలూ, పునస్కారాలూ, స్నానాలూ, జపాలూ, మందులూ-మాకులూ సాగిపోయే వాతావరణం అయినా...పిల్లల్ని ప్రయోజకుల్ని చేయాల్సిన అవసరాన్ని గుర్తించిన లౌకికుడు....శకుంతల తండ్రి. ఫలితంగా ఆమె అన్నలు మంచి ఉద్యోగాల్లో స్థిరపడితే ఆమె బియ్యేదాకా చదువుకొచ్చింది.

ఏడాది క్రితం రామ్మూర్తితో ఆమెపెళ్ళిని ఉన్నంతలో ఘనంగానే వెళ్ళబుచ్చారు. జగన్నాధంగారు.

కాపరాని కొచ్చిన రెండోనెలలోనే భర్త పద్ధతులు, మెట్టినింటి పరిస్థితులూ అవగతమైనై శకుంతలకి. మూడుబెడ్ రూములున్న ఆధునిక భవంతిలో నివసిస్తున్నా ఆమెకు ఆ ఇల్లు ఇరుగ్గానే తయారైంది. ఎప్పుడూ జ్వరం తగిలినట్లే అనిపించసాగింది.

అవ్యక్తమైన అశాంతీ, కోపమూ, ఆవేదనా, ఆందోళనా మొలకెత్తి రోజులు గడుస్తున్నకొద్దీ ఆమెలో అవన్నీ మొక్కలుగా, చెట్లుగా, పెరగసాగినై.

"నాన్న ఎప్పుడూ ఇంతే. ఇప్పుడే పెళ్ళికి తొందరేమిటని అంటే విన్లేదు..." అని తనలో తాను చాలాసార్లు అనుకునేది శకుంతల. వాస్తవం తన పాత కలల్ని పక్కకి నెట్టాలని చూస్తున్నప్పుడల్లా సంఘర్షణకిలోనయ్యేదిశకుంతల మనసు.

శకుంతల కథలో ఇప్పుడు జరుగుతున్నది చెప్తాను.

"ఇవతల ముఖ్యమైన విషయాలు మాట్లాడుతుంటే. అలా బెల్లంకొట్టినరాయిలా కూచోడం వాళ్ళపొగరుకి నిదర్శనం."

పెళ్ళాం ఉదాసీనతకి ఉగ్రుడై పోయాడు రామ్మూర్తి.

తక్కున మొహం పక్కకితిప్పి సూటిగా భర్త కళ్ళల్లోకి చూసింది శకుంతల. ఆ చూపుల్లో వేడ రామ్మూర్తికి చురుక్కున తగిలింది.

"నేను మాట్లాడాల్సిందేమీలేదు" అంటూ లేచి తన గదిలోకి నడిచింది శకుంతల.

వమ్మిడీ అంత మొహం చేసుకుని నిల బడిపోయాడు రామ్మూర్తి. ఏం చేయాలో పాలుపోలేదు. కాలూ, చెయ్యీ ఆడలేదు. భార్య సమాధానానికి బిక్కచచ్చిపోయి సోఫాలో కూలబడి గోళ్ళు కొరుక్కుంటూ వుండిపోయాడు. మళ్ళీ అలాగే వుండిపోలేక "తల బిరుసుదనం" అని పళ్ళు కొరికేడు. కాళ్ళు నేలకితాటించేడు.

"వర్తి పెంకి ఘటం...." అని మెటికెలు విరిచింది శాంతమ్మ. ఆమె రామ్మూర్తి తల్లి.

తన మీద తనకే జాలి కలిగింది రామ్మూర్తికి. జాలిలో నుంచీ విసుగు జనించింది. "అలు కాదు...నా తలవ్రాలు" తనలో తను గొణుక్కుని నుదుట అరచేత్తో కొట్టుకున్నాడు.

ఆ తర్వాత కొంతసేపు తల్లీకొడుకులు మంతనా లాడుకున్నారు. పక్కగదిలోనే పడుకున్న శకుంతలకి వాళ్ళిద్దరి మంతనా ల్లోని నిర్ణయం అర్థమౌతూనే వుంది.

తన చెల్లెలు వాసంతి పేరున విజయ వాడలో పదిసెంట్ల ఇళ్ళస్థలం కొంటున్నాడు రామ్మూర్తి. అదీ ఆ నిర్ణయం!

శకుంతలకి రోషం. ఉక్రోషం ఉక్కిరి బిక్కిరి చేసినై గుండెల్లో పిడుగులుపడి, మనసులోని అసహాయత కళ్ళల్లో వర్షం కురిపించింది.

ఒకగంట తర్వాత...

నేరి మొహం కడుక్కుని వచ్చి అద్దం ముందు నిలబడింది శకుంతల. కళ్ళల్లో కాంతీ, మొహంలో కారుణ్యమూ శరీరంలో లావణ్యమూ వెలిసిపోతున్నట్లు అనిపించింది.

"గోరంతల్ని కొండంతలు చేసుకొని బాధపడుతున్నావా" అని తనను తాను ప్రశ్నించుకుంది. "లేదు లేదు లేదు" అని మనస్సాక్షి సమాధానం చెప్పింది.

మొహాన తిలకం దిద్దుకుని, బుక్ షెల్ఫ్ కేసి నడిచింది. అప్రయత్నంగా ఆమె చేతులు "తనలోతాను" మీదికి వెళ్ళినై. మనస్సుని ప్రశాంత పరచడానికి ఆమె పదేపదే చదివే పుస్తకం అది.

సాయంత్రం ఆరుగంటలవుతుండగా పుస్తకం మూసిలేచింది శకుంతల. వంటిం ట్లోకి నడిచింది.

వంటావిడ రుక్మిణమ్మ "టీ ఇవ్వనా అమ్మా" అంటూ ఎదురొచ్చింది. ఆవిడకు శకుంతలంటే అభిమానం.

"నే చేసుకుంటాను" అని తానే టీ కలుపుకుంది. అక్కడే వున్నస్టూలు మీద కూర్చునితాగింది.

వంటగదిని వోసారి కలయ చూసింది శకుంతల. వోపక్కన హాట్ప్లేట్, వోప క్కన గ్యాస్ స్టవ్, వొక అల్మెరాలో పాతిక మంది భోజనాలకి సరిపడేక్రోకరీ, వెనగ్గా గోడకున్న అరల్లో స్టీలుడబ్బాలూ, గిన్నెలూ, పళ్ళేలూ. ఆ పక్క అరలో మిక్సీ, వోఅరలో నాలుగుసైజుల్లో కుక్కర్లు ఆ పక్కనున్న అరలో మిల్కుబాయిలర్, చివరగా కాఫీ ఎస్ప్రెస్సో, గట్టు చివర వాటర్ ఫిల్టర్.

సన్నగా నవ్వుకుంటూ బయటికొచ్చింది.

హాల్లోనుంచి నడుస్తుంటే తివాచీసొగసుగా గా పాదాల్ని ముద్దెట్టుకుంటోంది. ఇవాళ అన్నింటినీ వివరంగా చూస్తోంది శకుంతల.

అటూఇటూ సోఫాలు...మధ్య టీపాయ్

....దాని మీద ఖరీదైన ఫ్లవర్ వాజ్, కార్నర్‌లో రక రకాల లతలు చెక్కివున్న ఓ రోజ్‌వుడ్ స్తంభం...దాని మీద అందమైన పూలతో మరివొక ఫ్లవర్‌వాజ్, గోడల నిండా ప్రకృతి దృశ్యాలతో కూడిన పటాలూ, ఏవేవో కాన్ఫరెన్స్‌ల్లో ఎవరెవరో విఐపీ లతో కలిసి రామ్మూర్తి తీయించుకున్న ఫొటోలూ వున్నై.

దేశంలోని ఫొటోగ్రాఫర్లందరూ కక్ష గట్టి, నిన్నిలాగే జనానికి చూపిస్తాం. అని వొట్టేసుకున్నట్టు, వాటన్నింటిలోనూ రామ్మూర్తి మొహాన్ని సాధ్యమైనంత అసహ్యంగా తీశారు.

హాల్లో మరో మూల ఇంపోర్టెడ్ స్టీరియో అందులోనే రేడియో కూడా వుంది. దాని ముందు సోఫాలో కూర్చునిదానిలో నుంచి వస్తున్న ఏదో సంగీతాన్ని వింటూ తల ఆడిస్తోంది శాంతమ్మ. శకుంతల రాకని గమనించి మొహం పక్కని తిప్పుకుంది ఆవిడ.

ఆమె ముఖ కవళికలని గమనించి ముందుకు సాగింది శకుంతల.

హాలు దాటితే వసారా. వసారాలోంచి క్రిందికి మెట్లు. క్రింది వసారాముందు పోర్టికో, పోర్టికో బయటలాన్, గార్డెన్ క్రిందిభాగంలో ఇంటివాళ్ళున్నారు. బయటికి వచ్చేసింది శకుంతల. లాన్‌లో కూర్చుంది.

పశ్చిమాన సూర్యుడు ఉరిపోసుకుంటున్నాడు. ఆశయ సాధనలో వైఫల్యానికి ప్రాయశ్చిత్తంగానా ? ఏమో ? అలాఎందుకనుకోవాలి ? తన కర్తవ్యం నిర్వహించిన తృప్తితో విశ్రాంతి తీసుకోబోతున్నాడేమో?

శకుంతల ఏకాంతాన్ని భంగం చేస్తూ ఇంటివాళ్ళ అమ్మాయి ఇందిర వచ్చింది. శకుంతల ఎదురుగా కూర్చుంది. పిచ్చాపాటీలో పద్దారిద్దరూ. క్షణాల తర్వాత అడిగింది, ఇందిర. 'అక్కా....నువ్విలా ఏదో పోగొట్టుకున్న దానిలా వుంటావెందుకు?'

శకుంతల ఊహించని ప్రశ్న ఇది అయినా నిభాయించుకుని సమాధానం చెప్పింది, "నాకు పెళ్ళయిందిగా" అని

ఇందిరకు అర్థంకాలేదు. అయోమయంగాగా శకుంతల కేసి చూసింది.

సన్నగా నవ్వింది శకుంతల.

"అయితే నే పెళ్ళి చేసుకోను'' తక్కున అని చీరకొంగు మెలిపెడ్తూ బుంగమూతి పెట్టింది ఇందిర.

శకుంతల గతుక్కుమంది. తికమక పడింది కూడా. మెదడులోఏవో ఆలోచనలు ప్రవహించసాగినై. రైలుపెట్టెలో కిటికీ పక్కగా కూర్చుని బయటికి చూస్తున్నట్లనిపించసాగిం అక్కడ. ఆ తర్వాత నిశ్శబ్దం ముద్దకట్టింది.

ఏడుగంటలు దాటు తుండగా వచ్చాడు రామ్మూర్తి. అలికిడివిని స్పృహలోకొచ్చింది శకుంతల. ఎదురుగా ఇందిరలేదు. తన ఆలోచనల్లో ఆమె ఎప్పుడు లోపలికి వెళ్ళిపోయిందో తాను గమనించనేలేదు. నెమ్మదిగా లేచి లోపలికి వచ్చేసింది.

రామ్మూర్తి వెనకాలే బండివాళ్ళు ఒక పెద్ద కర్రపెట్టెని తెచ్చి హాల్లో వోమూలగా వుంచి ఊడదీయసాగారు. ఫ్రిజ్ అది !

శాంతమ్మ మొహం చాటంత అయింది. కొడుకుని వివరాలు అడుగుతూ సంతృప్తి నిండిన కళ్ళతో అతని కేసి గర్వంగా చూస్తూ కూర్చుంది.

డ్రెస్ ఛేంజ్ చేసుకొచ్చి సోఫాలో కూర్చున్నాడు రామ్మూర్తి.

కాఫీతెచ్చి ఇద్దరికీ ఇచ్చింది శకుంతల.

"ఎక్కడ పెట్టిద్దాం దీన్ని?" భార్యకేసి చూస్తూ అడిగేడు రామ్మూర్తి....కాఫీ సిప్ చేస్తూ.



"రాత్రి చెప్పానుగా" అని ఠక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది శకుంతల.

రామ్మూర్తికి పొలమారింది. కళ్ళు చెమ్మగిల్లినై. తల్లి అరచేత్తో మాడుమీద చరుస్తూ, ఏదో గొణగసాగింది.

భార్య సమాధానం నుంచి చాలాసేపటి దాకా కోలుకో లేకపోయాడు రామ్మూర్తి.

ఫ్రిజ్‌ని పూర్తిగా సర్దుతుండగా భార్యని మళ్ళీ పిలిచేడతను. ఆమెరాలేదు. రుక్మిణమ్మ వచ్చి 'శకుంతల స్నానం చేస్తున్నదని' చెప్పింది.

తల్లీకొడుకులు ఒకరి మొహాలొకరు చూసుకున్నారు. చివరికి వంటగది తలుపు పక్కగా హాల్లో నిలబడింది ఫ్రిజ్.

కాంతమ్మ దాన్ని అక్కడా ఇక్కడా స్పృశించీ, తాకీ, తెరిచీ, మూసీ, కొట్టీ, పట్టుకునీ మురిసిపోయి ముసి ముసినవ్వులు నవ్వుకుని ఆనందించింది. కొడుకుని మెచ్చుకుంటూ "నా కొడుకు ప్రయోజకుడైనాడు" అని తనలో తాను చాలాసార్లు అనుకుంది.

ఫ్రిజ్ తెచ్చిన వాళ్ళని పంపేసి లోపలికొచ్చేడు రామ్మూర్తి. తల్లి ఆనందం చూసిన అతని మనస్సు సంతృప్తితో నిండిపోయింది.

"నే చెప్తినే....వాడి కసలు తృప్తిగా లేదమ్మా. ఇదెందుకుసార్. ఇంకేదైనా ఆలోచించండి.... అని మధ్యాహ్నం దాకా వాకదేరాద, ఈసారి చూడాలి." తల్లి దగ్గరగా వస్తూ అన్నాడు రామ్మూర్తి.

"అవున్లేరా వాడి ఆనందంవాడిది. ఈసారి ఇంకో విలువైన వస్తువేదైనా చూసి అడుగుదాంలే" అవులిస్తూ సోఫాలో వెనక్కు వాలింది కాంతమ్మ.

నెమ్మదిగా కదిలి శకుంతల గదిలోకొచ్చాడు రామ్మూర్తి. "నీ పద్ధతేం బావులేదు" అంటూ మంచంమీద కూర్చున్నాడు.

"అవును" అంటూ చీరకుచ్చెళ్ళు సరిచేసుకుని కుర్చీలో కూర్చుంది శకుంతల.

"అంటే ?...." రెట్టిస్తూ విషయాన్ని సాగదీయటం మొగలెట్టాడు రామ్మూర్తి.

"చెప్పాను గదా....మీ పద్ధతేవీ బావులేదు."

"అది నేననే మాట."

"నా మాటా అదే"

పరాభవాన్ని జీర్ణించుకోలేకపోతున్నాడు రామ్మూర్తి. 'అంటే...నీ సత్యాగ్రహం...'

"అవును....సాగుతుంది. దాన్ని మాన్పిం

చడానికి మీరేం చేస్తున్నారు కనుక. పైగా అగ్నికి ఆజ్యాన్నితోడు చేస్తున్నారు."

రామ్మూర్తికి ఏడుపు ముంచుకొస్తోంది. "సరే.... అయితే...." అని ఠక్కున లేచి గబగబా అడుగులేసుకుంటూ వెళ్ళిపోయాడు. ఆ వెంటనే అతని గది తలుపులు శబ్దం చేస్తూ మూసుకున్నై.

శకుంతలకి బాధా, ఆవేదనా కలిగినై. ఆ తర్వాత కొద్దిసేపటికి మనస్సుని చిక్కపట్టుకుని టేబుల్‌లోని కవరునీ, కవరులోని కాగితాల్నీ చేతిలోకి తీసుకుంది.

ఇది జరిగిన పదిపదిహేనురోజుల్లోనే ఆ వూరికి టి.వి. రిలేస్టేషన్ వచ్చింది. ఆ వేళ కార్యక్రమాల ప్రారంభదినం.

సాయంత్రం నాలుగవు తుండగా టాక్సీలో టి.వి తెచ్చాడు రామ్మూర్తి. మరో అర్థగంటలో యాంటెనా ఫిక్స్ చేయించడం పూర్తయింది.

కార్యక్రమాల ప్రసారం మొదలైంది.

"ఎంత ఇష్టం లేకపోయినా, ప్రోగ్రామ్‌ని చూడొచ్చు" యధాలాపంగా భార్యనుద్దేశించి అన్నాడు రామ్మూర్తి.

ఆమె హాల్లో వోమూల కుర్చీలో కూర్చుని పత్రిక చదువుకుంటోంది.

"సఖుంచని పాయసాన్ని ఆరగించే అవస్థ నాకు అక్కర్లేదు" అని అక్కణ్ణుంచి కదిలింది శకుంతల.

పళ్ళు కొరుక్కున్నాడు రామ్మూర్తి. కాంతమ్మ మూతి పదహారు వంకర్లు తిప్పి 'ఛణపెంకి' అన్నది.

రాత్రి... ఒంటిగంట యింది.

ఉలిక్కిపడి లేచింది శకుంతల.

"పాడు పీడకల" అనుకుని మళ్ళీకళ్ళు మూసుకోబోతూ పక్కమంచం కేసి చూసింది. రామ్మూర్తి లేడు.

మంచందిగి నెమ్మదిగా గది బయటికి వచ్చింది. హాల్లో రుక్మిణమ్మ నిద్రపోతోంది శకుంతల అడుగులు సాగినై. వంటగది పక్కగా వున్న కాంతమ్మ గదిలో సవ్వడి వినపడింది. ఆగి, ఊపిరి బిగపట్టి కిటికీ పక్కగా నిలబడింది. తలుపు కంతలోంచి సన్నగా వెలుగు బయటకు ప్రసరిస్తోంది. జాగ్రత్తగా ఆ ఖాళీలోంచి ఒంటికంటితో లోపలికి చూసింది శకుంతల.

రామ్మూర్తి.... కాంతమ్మ.... వారిముందు నగలు, డబ్బు....!!

శకుంతలకి పెదవులు పొడారిపోయినై. ఇంట్లో అంతడబ్బూ, అన్ని నగలూ వున్న విషయం ఆమెకు తెలియనే తెలియదు. సన్నగా మాటలు వినబడటంతో ఆశ్చర్యంలోంచి తేరుకుని జాగ్రత్తగా వినసాగింది.

"ఇల్లు కట్టుకుందాంరా అబ్బాయ్"

"ఇప్పుడే కాదులేవే. కొన్నాళ్ళుపోనీ. ప్రస్తుతానికి పీ టి ని వాసంతి దగ్గరపెట్టినా" నగలూ డబ్బూ వుంచిన పెట్టెను కాంతమ్మ మంచం దగ్గరగా బోషాణంలో వుంచి, పైన సామాను సర్దేస్తూ అన్నాడు రామ్మూర్తి.

అతను వస్తున్న సవ్వడివిని చప్పుడు కాకుండా కదిలి తనగదిలోకి వచ్చేసింది శకుంతల.

కొద్దిసేపట్లోనే తన మంచం మీదికి వాలాడు రామ్మూర్తి. నిద్రపోతున్న భర్తను చూస్తూ పడుకుంది శకుంతల. ఆపైన ఆలోచనల్లోనే ఆమెకు తెల్లవారింది.

ఉదయం తొమ్మిది గంటలవుతుండగా టెలిగ్రామ్ వచ్చింది. జగన్నాధంగారు పోయారు.

రాత్రి పీడకలకి కారణం తెలిసింది శకుంతలకి. వెంటనే ప్రయాణమై పుట్టింటికి బయల్దేరింది.

బస్టాండులో—


ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SUGANDHI SUPARI
TRADE MARK
25P.
SPECIAL
CRANE
BETEL NUT POWDER
TASTES COOL AND NICE
ENJOYED BY
MILLIONS OF PEOPLE
CRANE
BETEL NUT POWDER
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.

రామ్మూర్తి భార్య కళ్ళల్లోకి ప్రాధేయ పూర్వకంగా చూస్తూ, "నువ్ తిరిగిరావడం నా శకూగా వస్తావని ఆశిస్తున్నాను." అన్నాడు.

శకుంతల ఏం మాట్లాడలేదు.

బస్ బయల్దేరింది.

రామ్మూర్తి అడుగు పక్కకి వేస్తుండే అప్పుడు అన్నది శకుంతల... "మీరూ నా వారు కావచ్చుగా..." అని.

బస్ వెళ్ళిపోయింది. మెడమీద మిడత పడ్డట్టనిపించింది రామ్మూర్తికి.

జగన్నాథంగారి దినవారాలు ... పెద్ద వాళ్ళ చావుపెళ్ళితో సమానం అన్నట్టు... జరిగినై. ముగ్గురు అక్కలూ, బావలూ ఇద్దరు అన్నలూ వదినలూ....ఎటువాళ్ళు అటు బయల్దేరుతున్నారు.

ఆవేళ....శకుంతలతో ఏవోపిచ్చాపాటీ కబుర్లాడుతూ మూడో అక్క అడిగింది, "ఏం వే శకూ. మీ ఆయన దోసిళ్ళతో సంపాయిస్తున్నాట్టుగా. సువ్విట్టా దీపపు సెమ్మెలా వచ్చావేం ?" అని.

"ఏం...మీ ఆయనకి కష్టంగావుందా?" అని ఎదురు ప్రశ్నవేసింది శకుంతల. అతనూ, రామ్మూర్తీ ఒకే ప్రభుత్వశాఖలో పన్జేస్తున్నారు. కాకుంటే రామ్మూర్తి మధ్య తరగతి ఆఫీసరు: శకుంతలబావ కింది తరగతి గుమాస్తా.

"ఏంవిటే ఆ పెడసరపు సమాధానం" అని మొహం చిన్నబుచ్చుకుని, "ఎరక్కపోయి అడిగేను" అని వెళ్ళిపోయింది.

శకుంతల చిన్నన్న ఆమె దగ్గరికొచ్చి, "రామ్మూర్తికి మంచి పలుకుబడి వుందని తెలిసింది. మీమేనల్లుణ్ణి ఏదైనా ఉద్యోగంలో పడేస్తాడేమో చెప్పవే...." అని అడిగేడు.

"వాసుని ఇక్కడే వుంచివెళ్ళు మన సత్యంతో పాటు ఉంటాడు. ఉద్యోగాల సంగతి తరువాత చూద్దాం" అంది

సత్యం శకుంతల తమ్ముడు. డిగ్రీ ఫస్టియర్‌లో వున్నాడు. వాసుది కూడా అదే వయస్సు ఏం వనుకున్నాడో ఏమో ... వెళ్తూ వెళ్తూ కొడుకుని తనతో తీసుకునే వెళ్ళాడు ఆయన.

ఖాళీ స్టేషన్‌లా మిగిలింది ఇల్లు.

నెలరోజులు యాంత్రికంగా గడిచి పోయినై.

ఒకరోజుమధ్యాహ్నం....తను ఆశిస్తున్న ఉత్తరాన్ని అందుకుంది శకుంతల. ఇకతను ఒకరి మీద ఆధారపడవలసిన పనిలేదు.

ఆ రాత్రంతా ఆలోచించి ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చింది.

మర్నాడు రామ్మూర్తికి ఉత్తరం రాసి పోస్ట్ చేసేసింది.

శకుంతల జాబు చూసిన రామ్మూర్తి తల్లక్రిందులయినాడు. గుండెబిగపట్టి, నాలిక పిడచకట్టి, పెదవులు ఎండిపోయినై కింకర్తవ్యతా మూఢత్వం ఆవరించి అమావాస్యలా అయిపోయాడు. ఆలోచనలుపిరికివి కావడంవలన అయోమయాన్ని సృష్టించాయి.

శాంతమ్మ సరేసరి. ఏడేడుతరాలూ శాపనార్థాలు పెడ్తూ, తిట్లదండకాలు వల్లిస్తూ చిందులు తొక్కింది.

వారం తిరిగేసరికి శకుంతల ముందు వాలేడు ..రామ్మూర్తి.

పరామర్శలయినై. భార్య గదిలోకి వచ్చాడు.

అక్కడ శాంతి వాతావరణం చల్లగా కమ్మ తెమ్మెరలా వుంది.———

'కూర్చోండి....' శకుంతల గొంతులో నిబ్బరం; నిశ్చలత్వం ఆమె సముద్రమంత గంభీరంగా వుంది. రేడియోలో ఎవరో గాయని మంద్రస్వరంలో చెరకురసంలా గాన మాధుర్యాన్ని స్రవిస్తోంది.

గొంతు పెగుల్చుకుని సంజాయిషీ ఇచ్చు కుంటున్నట్టు మొదలెట్టేడు రామ్మూర్తి. 'నా పరిస్థితి అర్థం చేసుకో శకూ. నేనుగా కావాలని ఎవర్నీ ఏమీ అడగను. మాడిపార్టు మెంటు అలవాట్లూ ఆచారాలూ అలా వచ్చిపై. నేను మడి కట్టుక్కూర్చున్నా బతకనివ్వరు.' అని 'ఓహ్....పిచ్చి పుడు తోంది. నిజానికి చెప్పాలంటే నెల తిరిగే సరికి వచ్చే ఆ ఆదాయాన్ని ఏం చేయాలో తెలీడం లేదు. మతిపోతోంది నాకు' ఆగేడు.

శకుంతల భర్త కళ్ళల్లోకి తీక్షణంగా చూసింది.

రామ్మూర్తి తలవంచుకున్నాడు. క్షణాల తర్వాత సన్నగా అన్నాడు. "చిలికి చిలికి గాలివానలా చెయ్యకుప్లీజ్..."

"నాకెలాంటి దురాలోచనలూ లేవు. పైగానాకాపరం నాకూ తియ్యనైనదే. నా సంసారాన్ని నేనూ స్వర్గంగా చేసుకోవాలనే నా కోరిక కూడా. మీకు రాశాను కదా. నేనిప్పుడు బాధ్యత కలిగిన ఉద్యోగినిని కూడా. ఇక ఏం చేయాలో నిర్ణయించు కోవలసింది మీరే. నా దృక్పథం సరియైన దేనని నేను వాదించటంలేదు. కానీ, అది మన మనసులకి నీడనూ, చల్లదనాన్నీ ఇస్తుందనే నమ్మకం నాకున్నది. ఇక మీ ఇష్టం." ఏమంటారన్నట్టుగా అతని వంక చూసింది శకుంతల.

శకుంతల ప్రతిమాటనూ శ్రద్ధగా విన్నాడు రామ్మూర్తి. అతని మనసు ద్వైదీ భావంతో ఊగుతోంది. తలఎత్తి ఆమె వంక సాలోచనగా చూసేడు.

పై మెట్టు మీద వుంది శకుంతల. తాను కింది మెట్టు మీద ఉన్నాడు. బలమూ, బల హీనతా మధ్య ఊగులాటలో పడ్డాడు. అతని మనసంతా అలజడికిలోనైంది.

శకుంతల మాత్రం స్వామి ముందువేసిన సాంబ్రాణి ధూపంలా వుంది.

○ ○

ఇదీ జరిగింది.

రామ్మూర్తి ఆ తర్వాత ఏం చేశాడనేది నిఖరంగా చెప్పాలను కోవడం లేదునేను.

శకుంతల ఆదర్శానికి జోహారుగానే, నేను ఆమె కథ చెప్పాను. ఆదర్శాన్ని కలిగివుండటం వేరు; ఆ ఆదర్శాన్ని ఆచరించాలంటే కావలసిన మానసికమైన సత్తువని సంపాదించుకోవడం వేరు.

శకుంతలలోని ఈ గుణం ఆమెని ఈ కథకే కాదు....రాచపుండుతో బాధపడు తున్న ఈ వ్యవస్థకే నాయకురాల్ని చేసింది.

శక్తివంతమైన దీపపు వెలుగు సముద్ర మధ్యంలో అంధకారంలో కొట్టుమిట్టాడే వ్యక్తికి మార్గదర్శిని కాక ఏమౌతుంది?

శకుంతల ఆ వెలుగు!!

మరి ఆ వ్యక్తి...రామ్మూర్తి!! *

క్రికెట్ ఛాంపియన్ డాక్టర్ W.G. గ్రేస్ ఓసారి ఊళ్ళో ఆడుతున్న స్పెషల్ మాచ్‌లో ఆడడానికి వప్పుకున్నాడు. అతను బాటింగ్ చేయడానికి వచ్చి నిలబడగానే మొదటి బాల్‌కే అవుటయిపోయాడు. అయినా అతను బాటింగ్ ఆపలేదు.

"ఈ జనమంతా నేను బాటింగ్ చేస్తూంటే చూడ్డాని కొచ్చారు. నువ్వు బౌలింగ్ చేయడం చూడ్డానికి కాదు–" అన్నాడతను బౌలర్‌తో. ●

తమ్ముడు



ఉదయం పదిగంటలు కావస్తోంది.

అతనినే చూస్తున్నాను. అరగంట నించీ అతను అక్కడే నిలబడివున్నాడు. అతని దగ్గర ఇంకా చాలాసుంది మను షులు నిల్చుని ఆసహనంగా అటూ ఇటూ దిక్కులు చూస్తున్నారు.

అతను చాలా [illegible] వున్నాడు. ఖరీదైన వాచీ వుంది. [illegible] వైపు దువ్వుకున్నాడు. కళ్ళకు నల్లని అద్దాలు పెట్టుకున్నాడు. ఎడమచేతి మధ్యవేలికి ఎరుపురాయి వుంగరం కూడా వుంది. ఎండ దానిమీద పడుతున్నప్పుడు తళుక్కున మెరుస్తోంది.

సాధారణంగా నా ఎన్నికలో పొరపాటు ఉండదు. అతను తప్పకుండా డబ్బున్నవాడే అయి వుంటాడు. అతని దగ్గర పర్సు - ఆ పర్సులో కనీసం ఓ వందరూపాయలు వుండే వుంటాయి.

నా అంచనా తప్పు అయ్యే అవకాశం లేదు.

[illegible]

[illegible]

[illegible]

[illegible]

అక్కడనుంచి హెయిర్ డ్రెస్సింగ్ షాపు వైపు నడిచాను.

[illegible]

[illegible]

[illegible]

నించి డబ్బు తీస్తున్నప్పుడు చూశాను. అందులో పదిరూపాయల కాగితాలు కనీసం ఓ ఇరవై వుండే వుంటాయి.

నా సంతోషానికి అంతులేదు.

ఆ పర్సును కొట్టెయ్యగలిగితే రెండు రోజులవరకు హాయిగా గడిపెయ్యవచ్చు.

ఇంతకీ నా అదృష్టం ఎలా వున్నదో ఈ రోజు. ప్రతిరోజూ అదృష్టంగురించి ఆలోచించటం నాకో అలవాటయిపో యింది. ఎందుకంటే నేను చిన్నతనం నించే చాల దురదృష్టవంతుణ్ణి. అందుకే నాకెపుడూ [illegible]. [illegible] వాడిగా నేను మిగిలిపోయాను.

[illegible] తర్వాత [illegible] సిగరెట్టు ముట్టించాను. [illegible] పీలుస్తూ [illegible] [illegible] [illegible] రాను.

[illegible]

ప్రతాప రవిశంకర్



రాలేదు.

బస్సులు ఆలస్యంగా రావటం, రద్దీ పెరగటం నాలాంటిచేతిపనివాళ్ళకు బాగా ఉపయోగంగా, లాభదాయకంగా వుంటుంది. అందుకే నేనెప్పుడూ బస్సులన్నీ ఆలస్యంగా రావాలనే కోరుకుంటాను.

సిగరెట్టును దూరంగా విసిరాను.

ఒకసారి కళ్ళజోడు తీసి కర్చీఫ్‌తో తుడుచుకుని మళ్ళీ తగిలించుకున్నాడు.

ఉన్నట్టుండి చప్పుడు చేసుకుంటూ బస్సువచ్చి అక్కడ ఆగింది.... ఒక్కసారిగా జనం దానిమీదకు విరుచుకు పడ్డారు.

ఉలిక్కిపడి ముందుకు దూకాను. అ

డాబుగా వున్నతను. అతడివెనుకే నేనూ- ఒకర్నొకరు తోసుకుంటున్నారు. ఎవరో ఒకాయన సూట్‌కేసు అడ్డం పెట్టాడు. అంతా ఆయన్ని తిడుతున్నారు.

ఎవ్వరికీ జేబుల గురించి, పర్సుల గురించీ, జేబుదొంగల గురించీ, దొంగతనం గురించీ ఆలోచనే లేదు. అలాంటి సమయంలోనే ఓ ప్రయాణీకుడిగా వాళ్ళలో ప్రవేశించి నేను అనుకున్న కార్యాన్ని సాధించి వాళ్ళనించి తప్పుకుని దూరంగా వచ్చేశాను.

వాళ్ళింకా నెట్టుకుంటూనే వున్నారు.

క్షణంకూడా ఆలస్యం చెయ్యలేదు నేను.

బయటకు వచ్చి రిక్షాలో ఎక్కాను. ఆ వూళ్లోవున్న ఓ ముఖ్యమైన సెంటర్‌కు బయలుదేరాను. ఇప్పుడు నా జేబులో ఆ పర్సువుంది. అందులో ఇరవైకిపైగా పది రూపాయల నోట్లు వున్నాయి. ఎన్ని వున్నాయో లెక్కించాలని అనిపించింది. ఐనా బయటకు తియ్యలేదు. ఇప్పుడు కాదు తర్వాత ఆ పనిచెయ్యాలి

ఇప్పుడు నేనుకూడా కూల్‌డ్రింక్ తాగొచ్చు. ఎన్ని సిగరెట్లయినా కాల్చెయ్యవచ్చు. రెండురోజులు ఈ వృత్తికి సెలవు పెట్టవచ్చు-

రిక్షా ఆగింది- రెండురూపాయలిచ్చాను. రిక్షావాడు చిల్లర ఇవ్వబోయాడు కానీ నేను తీసుకోలేదు.

ఖరీదైన హోటల్లోకి వెళ్ళాను.

రెండురకాల టిఫిన్లకు ఆర్డరు ఇచ్చి కుర్చీలో వెనక్కువాలాను.

నా ఆలోచన్లు ఎక్కడోవున్నాయి.

ఈరోజు నా అదృష్టం బాగానేవుంది. ఎందుకంటే ఇన్నేళ్ళుగా జేబు దొంగతనాలు చేస్తున్నా ఒక్కసారికూడా పట్టుపడలేదు. పోలీసు రికార్డులలోకి ఎక్కలేదు. ఇందుక్కారణం. నేను ఒకే ప్రదేశంలో లేక ఒకేఊళ్ళో స్థిరంగా వుండకపోవటమే-

టిఫిన్ తిన్నతరువాత రెండు కూల్‌డ్రింకులు తాగాను.

బాగుంది.

ఒక్కసారి అటూఇటూ చూసి పర్సు బయటకు తీశాను. తెరిచాను. పదిరూపాయలనోట్లను లెక్కించాను.

ఇరవైరెండు వున్నాయి.

ఇంకొంచెం చిల్లర వుంది.

మరో అరలో ఏదో ఉంది. వేళ్ళుపోనిచ్చి దాన్ని బయటకు లాగాను. అది ఒక ఫోటో-

దాన్ని చూడటంతోనే నా గుండె ఆగిపోయినట్లు అనిపించింది. సంతోషం కలిగింది- వెంటనే దుఃఖం కూడా కలిగింది.

అది నా చిన్నతనంలో ఫోటో- ఆ ఫోటోలో నా పక్కనే నా తమ్ముడు కూడా ఉన్నాడు.

నేను ఇంత కష్టపడి ఎవరి పర్సును కొట్టేశానో నాకు అర్థమయ్యింది .... నా తమ్ముడు పర్సును నేను కాజేశాను.

అతను- ఆ డాబుగా ఉన్నవాడు నా తమ్ముడే! చిన్నతనంలో ఎప్పుడో విడిపోవటంవల్ల దాదాపుగా ఇరవైయేళ్ళ తర్వాత వాడిని గుర్తించలేకపోయాను. అందువల్లనే ఇలా జరిగింది...

ఒక్క నిముషం కూడా ఆలస్యం చెయ్యలేదు.

బిల్లు చెల్లించి రివ్వున బయటకువచ్చి ఆ సెంటర్లో ఖాళీగా వున్న ఆటోరిక్షా ఎక్కి బస్టాండుకు వెళ్ళాను. ఆ స్టాపులో బస్సు లేదు. జనంకూడా ఎక్కువగాలేరు

కొంచెంసేపు అక్కడవుండి వెనక్కి తిరిగాను.

ఇరవైయేళ్ళ తర్వాత నా తమ్ముడు నా ఎదురుగానే కనపడినా గుర్తించలేక పోయాను.

నిజంగా దురదృష్టం... ఇప్పుడైనా పర్సులో ఆ ఫోటోఉన్నందున తెలుసుకో గలిగాను.

మళ్ళీ నేను వాడిని కలుసుకోగలనా?

ఇంతకీ వాడు ఆ బస్సులో ఏ ఊరు వెళ్ళాడు? ఏ ఊళ్ళో వుంటున్నాడు? ఇలాంటి ప్రశ్నలెన్నో నాలో తలెత్తాయి.

ఆ డబ్బు నా తమ్ముడిదని తెల్సిన తరువాత దాన్ని నేను అనుకున్నట్టుగా ఖర్చు పెట్టలేకపోయాను.

ఆ సాయంత్రం కూడ చాలసేపు బస్టాండులో గడిపాను. ప్రతిమనిషినీ జాగ్రత్తగా పరిశీలించాను. అతనిమొహం నాకు బాగానే జ్ఞాపకం.... ఆ రూపం చెరిగిపోకుండా ప్రతినిముషం నా మనసులో గుర్తుచేసుకుంటూనే వున్నాను.

ఊరంతా తిరిగాను. ఎక్కడా వాడు కనిపించలేదు. గొప్ప నిరుత్సాహం నన్ను ఆవరించింది. ఆ తర్వాత నాలుగురోజులు వరుసగా నాతమ్ముడికోసం వెతుకుతూనే వున్నాను. ఐనా వాడు దొరకలేదు.

చివరికి నేనుకూడా నా తమ్ముడు ఎక్కిన బస్సునే ఎక్కి ఆ బస్సులో చివరి స్టేజీవరకూ వెళ్ళాను. ఆ వూళ్లో కూడా రెండురోజులు తిరిగాను. ఐనా ప్రయోజనం లేదు.

వాడా మధ్యలో ఏదైనా వూళ్లో దిగాడేమో! ఎలా తెలుస్తుంది? ఎక్కడని వెదకటం...

తిరిగి వచ్చాను.

రోజూ బాలాసేపు వాడికోసం

చూస్తూనే వున్నాను.

నాకు బాగానే గుర్తు. విడిపోయే ముందు ఆ ఫొటో వాడి దగ్గరే వుంది. విడిపోయిన తర్వాతకూడా చాలారోజులు నేను వాడికోసం ప్రయత్నం చేశాను.

ఎక్కడా దొరకలేదు.

మా అమ్మకూడా చనిపోయిన తర్వాత రోడ్డునపడి ఊరువదిలిన మేము ఎక్కడో ఒకవూళ్లో జరుగుతున్న సంబరంలో- జన ప్రవాహంలో విడిపోయాము. అంతే. మళ్ళీ కలుసుకోలేదు.

నాకు చిన్నతనం రోజులు ఒకటొకటిగా గుర్తుకువచ్చాయి. నాపట్ల తమ్ముడి ప్రేమ గుర్తుకురాగానే కన్నీళ్ళువచ్చాయి అలాంటి తమ్ముడి పర్సునే కొట్టేశాను. చివరికి.

ఆఖరికి నా వృత్తే నా తమ్ముడిని నాకు తెలియజేసింది. నేనుమరోవృత్తిలో వున్నట్టయితే నా తమ్ముడిని ఈ జన్మకు చూసే అవకాశం వుండేది కాదేమో!—

నెలరోజులు గడిచాయి.

ఆ రోజుకూడా ఉదయం పదిగంటలు అవుతున్నప్పుడు బస్టాండుకు వచ్చాను.

దూరంనించే నాకు అతను— అవును- వాడే— నా తమ్ముడు డాబుగా కనిపించాడు.

రివ్వున పరిగెత్తాలనిపించింది. నడక వేగం పెంచాను. మరోరకం దుస్తులు వేసుకున్నాడు! ఐనా గుర్తించగలిగాను.

కళ్ళకు అవే నల్లని అద్దాలు, విలాసంగా సిగరెట్టు కాలుస్తున్నాడు. ఐతే అక్కడ జనం రద్దీలేదు. ఒక్కడే నిలబడి వున్నాడు.

"తమ్ముడూ" అని కేక వెయ్యాలనిపించింది. కానీ వాడు నన్ను గుర్తిస్తాడో లేదో తెలుసుకోవాలి.... నేనెవరో, వాడెవరోతెలియజెప్పాలిముందు అనుకున్నాను.

దగ్గరగా వెళ్ళాను నవ్వుమొహంతో-

వెళ్ళి జేబులోనుంచి పర్సు బయటకు తీసి "ఈ పర్సు మీదేనా?" అనడిగాను.

అతను ఆశ్చర్యంగా "అవును. ఇది మీ దగ్గరకు ఎలా వచ్చింది?" అన్నాడు చేయి ముందుకు పెట్టి-

అందులోనించి ఫొటో బయటకు తీస్తూ "చెప్పుకోవాలంటే సిగ్గుగావుంది. ఐనా ఫర్వాలేదు. దీన్ని నేను కొట్టేశాను. ఈ ఫొటోనిచూడు. ఇందులో నీపక్కనే వున్న ఈ మనిషి ఎవరనుకున్నావ్? నేనే నీ అన్నయ్యను... నువ్వు నా తమ్ముడివి" అన్నాను సంతోషంతో కూడిన తడబాటులో-

ఫొటో నా చేతిలోనే వుంది.

అతను పర్సును అందుకుని డబ్బు చూసుకుని దాన్ని జేబులో పెట్టుకుంటూ ఇలా అన్నాడు:—

"సారీ- ఈ పర్సును ఎప్పుడు ఎవరిదగ్గర కొట్టేశానో గుర్తురావటం లేదు"

నేనొక గొప్ప అగాధంలోకి జారిపోతున్నట్లనిపించింది. O

Edited & Published by V. Leelavathy Raghaviah, at 1-8-519/11, Chikkdadpally, Hyd 20.-& Printed by P. Ramakrishna at Raghava Printers, 1-8-4/1/1, Chikkdadpalli, Hyderabad 20